
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-8-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 185, పేజీలు : 12 వెల : 6.50

కేబినెట్‌ను భారీగా విస్తరించిన మమత 9లో

కేరళలో వరదలు.. 12 మంది మృతి

# చిరు వ్యాపారులకు పెద్ద ఊతం



జగనన్నతోడు పథకం లబ్దిదారులకు చెల్లిస్తున్న నగదుకు సంబంధించిన భారీ చెక్కును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి

## జగనన్నతోడు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బు జమ

## 3.95 లక్షల మందికి రూ. 395 కోట్లు పంపిణీ

### సకాలంలో రుణాలు చెల్లించిన వారికి వడ్డీ జమ: సిఎం జగన్

**విజయవాడ,ఆగసు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కుల,మత రహితంగా ప్రతి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. చిరు వ్యాపారులపై వడ్డీ భారం పడకుండా వాళ్ల కాళ్లపై వారు నిలబడేందుకే జగనన్న తోడు కార్యక్రమం తీసుకొచ్చామని జగన్ అన్నారు. చిరు వ్యాపారులు ప్రజలకు అత్యంత దగ్గరగా ఉంటూ సామాజిక సేవలను అందిస్తున్నారన్నారు. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో జగనన్న తోడుపై వర్చువల్ విధానంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జిల్లా మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టర్లు, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు, లబ్దిదారులతో సమీక్షను నిర్వహించారు.పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10వేలచొప్పున 3.95లక్షలమంది చిరు వ్యాపారులు,సాంప్రదాయ చేతివృత్తుల వారికి బ్యాంకుల ద్వారా కొత్తగా రూ.395 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తోంది. రూ.15.96 కోట్ల వడ్డీ రీఎంబర్స్ మెంట్‌ను ఇస్తోంది. ఈ మొత్తాలను సీఎం జగన్ తన కార్యాలయంలోని కంప్యూటర్ బటన్‌ను నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు.జగనన్నతోడు లబ్దిదారులకు అందించేందుకు నిర్దేశించిన భారీ మొతా_నికి సంబంధించిన నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన చిరు వ్యాపారులు,తోపుడు బండ్ల వ్యాపారులు, కళాకారులు,సాంప్రదాయక చేతి వృత్తుల వారికి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తున్నామన్నారు. రుణం తీర్చిన తరువాత లబ్దిదారులు,వారి అభ్యర్దన మేరకు బ్యాంకులనుంచి తిరిగి రూ.10వేలు వడ్డీలేని రుణం అందిస్తారన్నారు. ఈ పథకం ద్వారా నేడు అందిస్తున్న రుణంతో కలిపి ఇప్పటి వరకు 15,03,558 లబ్దిదారులకు అందించిన వడ్డీలేని రుణాలు రూ.2,011 కోట్లు అన్నారు.
సకాలంలో రుణాలు చెల్లించిన 12.50లక్షల మంది లబ్దిదారులకు చెల్లించిన వడ్డీ రూ.48.43కోట్లు అని తెలిపారు. గడువు మీరిన జగనన్నతోడు రుణాలకు ప్రభుత్వం ద్వారా వడ్డీ జమ సాధ్యం కాదన్నారు.అందువలన లబ్దిదారులు తీసుకున్న రుణాలు చెల్లించాలన్నారు.ఈ విషయంపై లబ్దిదారులకు అధికారులు,గ్రామసచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు అవగాహన కలిగించాలన్నారు. తీసుకున్నరుణానికి ప్రతినెలవాయిదామొత్తం (ఈఎంఐ)ని చెల్లించాలన్నారు. ఇప్పటి వరకు జరిగిపోయింది, జరిగిపోయిందని, ఇక రుణాల గడువు మీరకూడదన్నారు, పార్టీకతీతంగా పారదర్శకంగా పథకాలను అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.చిరు వ్యాపారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్న మహానుభావులని ముఖ్యమంత్రి ≫2

## గ్యాస్ లీకేజీపై ఉన్నత స్థాయి విచారణ

### పరిశ్రమ సీజ్‌కు సిఎం జగన్ ఆదేశం

**విజయవాడ,ఆగస్టు 3,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ సీడ్స్ కంపెనీలో గ్యాస్ లీక్ ఘటనపై సీఎం జగన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఘటన జరిగిన పరిశ్రమను వెంటనే సీజ్ చేయాలన్నారు.ఈ విషయంలో అధికారులు తక్షణచర్యలు తీసుకోవాలన్నారు. ఘటనకు కంపెనీనే బాధ్యత వహించాల్సి వుందన్నారు. సంఘటనకు కారణాలను అన్వేషించి,ప్రభుత్వం కచ్చితం ప్రభుత్వం కచ్చితమైన నిర్ణయం తీసుకునే వరకు కంపెనీని తెరవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ని పర్యాయాలు హెచ్చరించినా పరిశ్రమల్లో తగిన సెఫ్టీచర్యలు తీసుకోకుండా వ్యవహరించడాన్ని ఆయన తీవ్ర స్థాయి విషయంగా పరిగణించాలన్నారు.గతంలో జరిగిన విషవాయువు లీకేజీపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడంబాధ్యతారాహిత్యంగా ఉందన్నారు. కార్మికులకు కనీస భద్రతాసౌకర్యాలు కల్పించకుండా మరో పర్యాయం గ్యాస్ లీకేజీకి కారణం కావడం ఎంత మాత్రం క్షమించరాని ≫2



## సివిసిగా ఎస్ఎన్ పటేల్

### రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణం

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా ఎస్ఎన్ పటేల్ నియామకం అయ్యారు. ఏడాదిగా ఈపోస్టు ఖాళీగానే కొనసాగుతుండటంతో కేంద్రం సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ఉన్నతపదవిని భర్తీచేసింది. ఇప్పటికే పటేల్ సివిసిగా అదనపు బాధ్యతలునిర్వహిస్తున్నారు. గత జూన్‌నెలనుంచి ఆయన సివిసిగానే కొనసాగుతున్నారు. బుధవారం రాష్ట్రపతిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము పటేల్ చేత సివిసిగా ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఉన్న కేబినెట్ ఎంపిక కమిటీ గతనెలలోనే సివిసిగా పటేల్‌పేరును ఆమోదించింది. ఆంధ్రా బ్యాంకు మాజీ సిఇఒ, ఎండిగా పనిచేసిన పటేల్ 2020 ఏప్రిల్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. ≫2

## 'యంగ్ ఇండియా' ఆఫీస్ సీజ్

### నేషనల్ హెరాల్డ్ ఢిల్లీ, కోల్‌కతా కార్యాలయాల్లో సోదాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నడిచిన అత్యంత పురాతనమైన పత్రిక నేషనల్ హెరాల్డ్ నిర్వహించిన యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మూసివేసారు. ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్ ఆఫీసులతోపాటు కోల్‌కత్తాలోని ఆపత్రిక కార్యాలయంలో రెండురోజులుగా సోదాలుచేసిన ఇడి బుధవారం సోదాలను ముగించింది. అదేసమయంలో ఢిల్లీలోని నేషనల్ హెరాల్డ్‌ప్రధాన కార్యాలయంలోనే నడుస్తున్న యంగ్ ఇండియా కార్యాలయాన్ని ఇడి అధికారులు సీజ్‌చేసారు. ఇడి చర్యలతో ఉద్రిక్తతలకు తావులేకుండా ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యాలయం పరిసరాల్లో భారీగాపోలీసులు మొహరించారు. ఫలితంగా ఎఐసిసి కార్యాలయానికి వెళ్లే దారులన్నీ మూసుకుపోయాయి. అదేసమయంలో యంగ్ ఇండియా ప్రమోటర్లుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధినేత్రిసోనియా గాంధీ, రాహుల్‌గాంధీల నివాసం వద్దకూడా పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలు మొహరించాయి. దీనితో ఇపుడు దేశరాజధానిలో హైటెన్షన్ వాతావరణంఅలుముకుంది. అలాగే ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ నివాసం వద్దకూడా భారీ ఎత్తున పోలీసులు మొహరించి గట్టి బందోబస్తు ఏర్పాట్లుచేసారు. ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో సోదాలునిర్వహించిన ఇడి మరో 11 ప్రాంతాల్లోకూడా దాడులుచేసింది. ఎఐసిసి అధినేత్రి సోనియా, ఆమె తనయుడు రాహుల్ గాంధీని ఇడి ఇటీవలే కొన్ని రోజులపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణముగించిన వారం రోజుల వ్యవధిలోనే సోదాలు చేపట్టింది. మనీలాండరింగ్ ఆరోపణలపై మరిన్ని ఆధారాలు సేకరించేందుకు ఈ సోదాలు జరిపామని ఇడి చెపుతోంది. ఇడిసోదాలపై కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా స్పందించింది. బిజెపి విద్వేషపూరిత రాజకీయాలే ఈ దాడులకు నిదర్శన ≫2



టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల చేస్తున్న విద్యామంత్రి బొత్స సత్యనారాయణ

## టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో 64.23% ఉత్తీర్ణత

### ఫలితాలను విడుదల చేసిన విద్యామంత్రి బొత్స

### బాలురు 60.83శాతం, బాలికలు 68.76శాతం

### రెగ్యులర్, సప్లిమెంటరీలతో కలుపుకుని 88.68 శాతం ఉత్తీర్ణత

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టెన్త్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి,విజయవాడలో నేటి ఉదయం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఈ ఫలితాలను విడుదల చేసారు.ఈ పరీక్షల్లో 64.23శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.వారిలో బాలురు 60.83శాతం, బాలికలు 68.76శాతం ఉత్తీర్ణులయ్యారు.
టెన్త్ ఫలితాలు విడుదల సందర్భంగా విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టెన్త్ సప్లిమెంటరీకి 2,02,648 మంది విద్యార్థులు దరఖాస్తు చేస్తున్నట్లు తెలిపారు.191800 మంది పరీక్షలకు రాసారు. వారిలో మొత్తంగా 1,23,231 మంది ఉత్తీర్ణులయ్యారు. ≫2

## 'ఉచితా'లతో ఆర్థిక విపత్తు



- వాటి నియంత్రణకు చర్యలు అవసరం
- ఎంత అవసరమో పరిశీలనకు ప్రత్యేక వ్యవస్థ ఉండాలి
- ప్రభుత్వం, నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్,రిజర్వ్ బ్యాంక్, ప్రతిపక్షాలు తగిన సూచనలు చేయాలి
- సిజెఐ ఎన్వీ రమణ 'సుప్రీం' బెంచి ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఇచ్చే ఉచితాలపై పార్లమెంటులో సమర్థవంతంగా చర్చించలేకపోవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వాస్తవానికి ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయాలని భావించదని, సమస్యను నిష్కర్షగా పరిశీలించగల వ్యక్తులతోకూడిన ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయాలని సుప్రీం బెంచ్ సూచించింది. ఈ ఉచితాలు ఆర్థిక విపత్తుకు దారితీస్తున్నాయని, ఓటర్ల సమాచారంతో కూడిన నిర్ణయాన్ని వక్రీకరించడం అని కేంద్రం ఉన్నప్పటికీ భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీరమణ నేతృత్వంలోని ధర్మాసనంనుంచి పరిశీలనలు వచ్చాయని అన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున మాట్లాడుతూ ఓటర్లకు ఉచితాలను వాగ్దానంచేసే పద్ధతిని తొలగించడాన్ని సూత్రప్రాయంగానే సమర్థిస్తున్నట్లు స్పష్టంచేసారు. ఉచితాలపై చర్చకు ఎన్నికల సంఘాన్ని దూరంగా ఉంచాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ పేర్కొన్నారు. ఇసిఐ అనేది అధికారపార్టీకి అత్యంత అనుకూలమైన సంస్థ అని ఈ అంశం రాజకీయంగాను, ఆర్థికంగాను ఉందని, ఎన్నికలకు సంబంధించిన అంశం కానేకాదని అన్నారు. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందేనని సిబాల్ పేర్కొన్నారు. దీనిపై చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకుని పార్లమెంటులో ఈ ఉచితాలపై చర్చలుజరుగుతుందని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ ఉచితాలను కోరుకుంటున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీకూడా ఉచితాలను తీసివేయడానికి అనుమతించదని, న్యాయస్థానాలపరంగా సామాన్యప్రజలు, అణగారిన ప్రజల పక్షం తీసుకుంటామని, వారి సంక్షేమంకోసం ఎన్నికల సమయంలో మరోసమస్యగా చూడలేమని జాతీయ ఆర్థికశ్రేయస్సును మాత్రమే పరిశీలిస్తామని జస్టిస్ రమణ అన్నారు. ప్రభుత్వంతోపాటు నీతి ఆయోగ్, ఫైనాన్స్ కమిషన్, లాకమిషన్, రిజర్వు బ్యాంకు, ప్రతిపక్షాలు వంటివి ఉచితాల ≫2



## 'కల్యాణమస్తు' మళ్లీ వాయిదా!

### మలివిడత శుభ ముహూర్తం ఎప్పుడో?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** హిందువుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పెళ్ళీడుకొచ్చిన యువతీయువకులను నూతన దంపతులు చేయడానికి ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 7వతేదీ నిర్వహించదలచిన "కల్యాణమస్తు"కార్యక్రమం మళ్ళీ వాయిదాపడినట్లు తెలుస్తోంది. ఆ శుభముహూర్తానికి ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో అర్హులైన జంటలను ఒక్కటిచేయడానికి ఏప్రిల్‌లో టిటిడి పాలకమండలి నిర్ణయించింది. టిటిడిలో సుమారు పదిసంవత్సరాల తరువాత పునరుద్ధరణ చేసిన "కల్యాణమస్తు"కార్యక్రమాన్ని అట్టహాసంగా దేవుని ఆశీస్సులతో జరిపించేందుకు ఈనెల 7వతేదీ ఆదివారం దశమి ఉదయం 8.07గంటల నుంచి 8.17గంటల మధ్య శుభముహూర్తాన్ని ఐదునెలల క్రిందటే టిటిడి ఆలయ పండితులు తేదీ ఖరారుచేశారు. ఆ రోజు దివ్యంగా ఉందని, దేవదేవుని ఆశీస్సులతో అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ కల్యాణమస్తు నిర్వహించి, పేద,మధ్యతరగతి వర్గాలతో బాటు ఉన్నతవర్గాల కుటుంబాల పిల్లల వివాహాలు జరిపించుకునే చక్కటి అవకాశం టిటిడి కల్పించింది. దీనికి సంబంధించి ఆయా జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలు, తాశీల్దార్ కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకునేలా రిజిస్ట్రేషన్ ఫారాలను అందుబాటులో ఉంచారు. యువతీయువకుల నుంచి స్పందన వచ్చింది. ఒక్కోజిల్లా కేంద్రంలో వంద నుంచి 200వరకు జంటలకు పెళ్లిళ్లు జరపాలనే ఉన్నతలక్ష్యంతో టిటిడి సిద్ధమైంది. అయితే 7వతేదీ శుభముహూర్తానికి సంబంధించి కల్యాణమస్తు జరిపించే అవకాశం టిటిడి వర్గాల్లో కనిపించలేదు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఊసేలేదు. దీంతో ఏకంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న జంటలు ఈ కార్యక్రమం ఎప్పుడా అని టిటిడి కాల్‌సెంటర్‌లకు ఫోన్‌చేసి సమాచారం తెలుసుకుంటున్నారు. అయితే టిటిడి వర్గాలు కూడా ఆగస్టు 7న కల్యాణమస్తు జరగడంలేదని ఒక్కమాటలో సమాధానం చెబుతున్నారు. ఆ తరువాత ఎప్పుడనేది తేదీలను చెప్పడంలో స్పష్టత లేకపోతోంది.
పేదకుటుంబాల్లో యువతీ యువకులకు పెళ్లి జరిపించాలంటే ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం. పైగా హిందుకుటుంబాల్లో పెళ్లిళ్లు ఉన్నంతలోగాక అధికంగా వ్యయం చేసి తమ ఆర్భాటంగా జరిపిస్తారు. ఇప్పుడు పేద,మధ్యతరగతి వర్గాల కుటుంబాల్లో పెళ్లి చేయడం తలకుమించిన భారంగా ఖర్చుతో కూడుకుంది. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిరాష్ట్రంలోని పెళ్లీడుకు వచ్చిన యువతీయువకులకు సామూహిక వివాహాలు జరిపించేందుకు సుముఖత చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 7న కల్యాణమస్తు మళ్లీ వాయిదా పడినట్లేనని సమాచారం. ఇప్పటికే 2020లో మూడు తేదీలను ఖరారుచేసిన టిటిడి పాలకమండలి, అర్చకవర్గాలు అప్పట్లో కరోనా ≫2



### ఏలూరు కార్పొరేషన్‌లో

## ఆయిల్ కుంభకోణం

### గత 14 యేళ్లుగా రికార్డులు గల్లంతు

### రాజకీయ అండదండలతో అధికారుల ఆగడాలు

### కొన్నేళ్లుగా కోట్లలో కార్పొరేషన్ ఆదాయానికి గండి

### హడావుడిగా గత ఎఇలకు నోటీసులు జారీ

### పూర్తి విచారణ చేపట్టిన కలెక్టర్ వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు:** ఏలూరు నగరపాలక సంస్థలో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగమవుతుంది. రాజకీయ నేతల అండదండలతో కొందరు అధికారులు ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న ధనాన్ని పక్కదారిపట్టించేశారు. కార్పొరేషన్ ఆదాయానికి కోట్లు రూపాయలు గండి పడుతున్నప్పటికీ గత పాలకవర్గాలు పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఈ రాజకీయ అండతో అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగింది. కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య నిర్వహణకు, మంచినీటి సరఫరాకు వినియోగించే వాహనాలకు సంబంధించి వినియోగించే ఆయిల్‌కు ఎటువంటి లెక్కా పత్రం లేకుండా సొమ్ములు సాధారణ నిధులనుండి డ్రా చేసేశారు. అసలు గత దశాబ్దన్నర కాలంగా ఇదే తంతు కొనసాగుతున్నప్పటికీ అప్పటి పాలకవర్గాలుగాని, ఉన్నతాధికారులుగాని ఈ కుంభకోణ తంతుపై నోరు మెదపకపోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2006వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకు ఆయిల్స్ వినియోగానికి సంబంధించి కార్పొరేషన్‌లో సరైనరికార్డు లేకపోవడంపట్ల తీవ్రఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. అప్పటి నుండి వినియోగం ≫2

## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 58.44కోట్లు |
| మరణాలు | 64.24లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 17,135 |
| మరణాలు | 47 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 992 |
| మృతులు | 0 |

## ఆర్టీసి బస్సు, కారు ఢీ

### 15 మందికి గాయాలు



**నెల్లూరు (కావలి), ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు, కారు ఢీకొన్న సంఘటనలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. బుధవారం జరిగిన ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులు గాయాలపాలయ్యారు. కావలి ఏరియా వైద్యశాలకు ప్రథమ చికిత్స కోసం తరలించారు. సంఘటన ప్రదేశాన్ని కావలి రూరల్ సర్కిల్ ≫2



బుధవారం కొత్త సివిసిగా ప్రమాణం చేసిన అనంతరం రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ప్రధాని మోడీతో ఎస్ ఎన్ పటేల్

# ఆర్థిక విపత్తు

≫ సమస్యలపై మేధోమథనంచేసేప్రక్రియలో పాల్గొని నిర్మాణాత్మకంగా ముందుకురావాలని కోర్టు వెల్లడించింది. ఉచితాలసమస్యను పరిష్కరించేందుకు మార్గాలు అన్వేషించవచ్చని కేంద్రం లేదా ఇసిఐ ముందు నివేదికను దాఖలుచేయవచ్చని బెంచ్‌సూచించింది. పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్‌సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నవారు పెద్ద మొత్తంలో చెల్లించడానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ముందు బయటకు తీయాలని సూచించారు. ఈఉచితాలు ఎవరిజేబుల నుంచి చెల్లిస్తున్నారో కూడా వెల్లడికావాలని సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రప్రయోజనాలు కేవలం ధనికులకు మాత్రమే చేరకూడదని, పేదలు కూడా ప్రయోజనాలకు అర్హులని చీఫ్‌జస్టిస్ అన్నారు. ఉచితాలను నియంత్రించేందుకు ఇసిఐ మోడల్ మేనిఫెస్టోని సిద్ధంచేయాలని సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఉచితాలపై కేంద్ర ఎన్నికల సంఘం జోక్యంచేసుకుని ఉంటే ఇపుడు కోర్టు జోక్యం అవసరం ఉండేది కాదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఎన్నికల సమయంలో హింసకు వ్యతిరేకంగా కోర్టు ఇచ్చిన తీర్పులను ఇప్పటికీ నిర్లక్ష్యంచేస్తూనే ఉన్నారన్నారు. మోడల్ మేనిఫెస్టోలవంటి ఖాళీ ప్రహసనాలవల్ల ప్రయోజనం ఉండదని, ఉచితాలపై మార్గదర్శకాలు రూపొందించేందుకు న్యాయస్థానంలో సుదీర్ఘ చర్చలు జరపడం కూడా ప్రయోజనం లేదని, ప్రతి పక్ష పార్టీలు, ముఖ్యమంత్రులతోసహా మొత్తం ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్టసభల్లో నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాలు ఇప్పటికే రూ.70 లక్షలకోట్లుకుపైగా అప్పులతో ఉన్నాయని, ఈ ఉచితాలతో మరింతగా అప్పులభారం పెరుగుతుందని పిటిషనర్ ఉపాధ్యాయ్ వాదనలు వినిపించారు. ఈకేసును వచ్చే గురువారానికి కోర్టు వాయిదావేసింది.



బుధవారం న్యూఢిల్లీలో తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

# చిరు వ్యాపారులకు పెద్ద ఊతం

≫వైఎస్ జగన్మోహన్‌రెడ్డిఅన్నారు.వారి అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందన్నారు.రాష్ట్రంలోని చిన్నపాటి వ్యాపారులకు ఆర్థికంగా చేదోడుగా ఉండేందుకు అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందన్నారు.వారు బలపడటం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమన్నారు. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించామన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందన్నారు.రాష్ట్రంలోఏ వర్గం ఎటువంటి ఇబ్బందులు పడుతున్నారో తాను ప్రత్యక్షంగా చూసానన్నారు.పేదల ఇబ్బందులు తనకు తెలుసునన్నారు.పాదయాత్ర సందర్భంలో తాను వారి బాధలను స్వయంగా చూసి చలించానన్నారు.ప్రత్యేకించి తోపుడుబండ్లపైన,కంపల్లోను వస్తువులు ఉంచుకుని వ్యాపారం చేసుకునే వారి పరిస్థితి ఆర్థికంగా ఎన్నో చిక్కులను చవిచూస్తోందన్నారు,వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని తాము ఆ సందర్భంగా వారికి వాగ్దానం చేసామన్నారు.వారికి వెన్నుదన్నుగా ఉంటామని భుజం తట్టి చెపా ్పమన్నారు,ఆ వాగ్దానానికి అనుసరణగానే చిరు వ్యాపారులకు అండగా నిలిచేందు కోసమే జగనన్నతోడు పథకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఈ రోజు గొప్ప కార్యక్రమానికి ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చిరువ్యాపారులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవన్నారు. వారు ఆత్మగౌరవంతో నిర్భయంగా మనకు సేవలు అందిస్తున్నారన్నారు. చిరువ్యాపారులకు రుణాలను అందించడంతో పాటుగా వారికి గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు. చిరువ్యాపారులను పారదర్శక వ్యవస్థగా గుర్తించి బ్యాంకర్లుతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా ఒప్పించామన్నారు.ఈ రుణాలకు వడ్డీ బారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సీఎం జగన్ స్పష్టం చేసారు.పల్లెల్లో, పట్టణాల్లో, వీధివీధికి చిన్న చిన్న విక్రయ సేవలు అందిస్తున్న వారి కోసమే జగనన్న తోడు పథకం ప్రారంభించినట్లు పేర్కొన్నారు." పాథయాత్రలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ అవస్థలు పడుతున్నవారిని దగ్గరగా గమనించామన్నారు. టిఫిన్ అమ్ముకునేవారు, కూరగాయలు అమ్ముకునేవారు తెల్లవారుజామున 4 గంటలకే సేవలు అందిస్తారు. ఎండకు, వానకు, చలికి తట్టుకుని కూరగాయలు, పూలు అమ్మేవాళ్ల ఆత్మగౌరవంతో అమూల్యమైన సేవలు అందిస్తున్న వారికి ఈ స్కీం. మోపెడ్లపై దుస్తులు, సామాన్లు అమ్ముకునేవారు గాని, బండ్లలపై టిఫిన్లు అమ్ముకునే వారి సేవలు లేకపోతే అనేకమందికి గ్రామాల్లో, పట్టణాల్లో కడుపునిండని పరిస్థితి ఉంటుందన్నారు, ఇంటి ముందుకే వస్తువులు, సరుకులు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. వారి బతుకు బండే కాదు, మన ఆర్థిక వ్యవస్థ కూడా నడవదన్నారు. అందుకే వీరిని మహనీయులుగా చూడాలన్నారు.

ఈ పథకంలో ఇంకా ఎవరైనా మిగిలిపోయి వుంటే ఎవ్వరూ కంగారుపడాల్సిన అవసరం లేదన్నారు.. గ్రామ, వార్డు సచివాలయాల్లో మీ పేరు ఉందో, లేదో చూసుకోండి. లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు.అర్జీలను పరిశీలన చేసి నెలా 2 నెలల్లోపే వీరందరికి కూడా న్యాయం జరుగుతుందన్నారు. నెల రోజుల వరకు ఈ స్కీం పొడిగించబడుతుంది. ఎవ్వరికి కూడా ఎగరగొట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలన్నదే ఆలోచన" అని సిఎం జగన్ స్పష్టంచేశారు. చిరువ్యాపారం చేసుకుంటున్న వారు ఎంతమంది ఉన్నా,వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు మంచి జరగాలని తాను భావిస్తున్నానన్నారు.వారి జీవితాల్లోమంత్రులు వెలుగులు విరజిమ్మాలని భావిస్తున్నానన్నారు.మీ చల్లని దీవెనలు మీ సోదరడిపై ఉండాలని విజ్ఞప్తి చేసారు.మీ చల్లని దీవెనలు మీ సోదరుడిపై ఉండాలనా ్నరు.దేవుడి దయతో మీకు ఇంకా మంచి చేయాలని కోరుకుంటున్నానన్నారు. జగనన్న తోడుకు సంబంధించి సమస్యలు ఉంటే 1902టోల్‌ఫ్రీ నెంబరు కాల్ చేయాలన్నారు. .జగనన్నతోడు కార్యక్రమంలో అంతర్భాగంగా తోపుడు బండ్ల పైన, రోడ్లపక్కన స్థలాలపై వ్యాపారాలు చేసుకునేవారు సీఎం జగన్‌ను ఆయన కార్యాలయ ప్రాంగణంలోనే కలుసుకునా ్నరు, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ, గ్రామ,వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - SINGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 937648
2nd Prize Rs.7000/- 29987
3rd Prize Rs.3500/-
01399 47832 58242 59447 65341
78761 79931 82077 93961 97239
4th Prize Rs.200/-
0806 3247 3530 3683 5593 6784 7758
8129 9760 9818
5th Prize Rs.100/-
0661 0902 1119 2351 2844 4110 4357
5670 9018 9378
6th Prize Rs.50/-
0056 1287 2847 4290 6455 7953 8940
0265 1428 2917 4378 6616 7981 8985
0269 1487 2958 4389 6725 8024 9038
0290 1528 2987 4435 6786 8252 9052
0320 1540 2989 4643 6883 8389 9405
0361 1608 3209 4782 6975 8503 9423
0491 1851 3328 4954 7010 8533 9631
0564 1929 3382 5352 7035 8581 9633
0566 1969 3535 5401 7146 8589 9777
0632 2156 3653 5919 7416 8594 9997
0649 2159 3733 5950 7451 8701
0877 2473 3871 6202 7489 8748
0976 2612 3960 6255 7782 8805
1032 2803 4034 6285 7858 8854
1168 2838 4184 6310 7879 8935

DAY - KUIL SERIES Dr No:146
1st Prize Rs.100000/- 249631
2nd Prize Rs.7000/- 56146
3rd Prize Rs.3500/-
19851 24973 37561 57532 68180
78772 81839 84967 90271 98631
4th Prize Rs.200/-
0151 1990 2368 2964 7563 8126 8718
9151 9545 9884
5th Prize Rs.100/-
0597 1104 1301 1333 2346 6127 7642
8608 8819 9717
6th Prize Rs.50/-
0098 1149 2383 3861 5449 7360 9258
0236 1223 2624 4084 5508 7549 9261
0329 1438 2679 4185 5700 7673 9463
0437 1483 2689 4265 5880 7936 9509
0444 1486 2690 4638 5906 8028 9537
0488 1513 2780 4648 5992 8198 9662
0547 1665 2828 4708 5994 8306 9678
0664 1711 2852 4859 6213 8343 9689
0775 1950 2998 4985 6405 8661 9782
0795 1966 3038 5219 6491 8780 9980
0828 2048 3197 5233 7068 8847
0831 2105 3393 5246 7172 8962
0928 2176 3580 5276 7186 9056
0960 2195 3760 5335 7189 9064
0976 2322 3783 5442 7232 9161

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - ROSA SERIES Dr No:146
1st Prize Rs.100000/- 136582
2nd Prize Rs.7000/- 54326
3rd Prize Rs.3500/-
02457 04230 07844 13364 15631
46020 48502 80233 89981 91364
4th Prize Rs.200/-
0256 0833 2278 2504 4090 6248 8316
8540 9581 9871
5th Prize Rs.100/-
0047 1642 2010 4067 4080 5950 6688
8204 8500 9187
6th Prize Rs.50/-
0025 1270 3079 4310 6102 6958 9060
0055 1310 3108 4407 6266 7133 9069
0474 1326 3139 4429 6309 7179 9131
0488 1369 3277 4617 6360 7213 9347
0642 1475 3413 4945 6376 7326 9475
0662 1609 3546 5258 6400 7329 9605
0663 1825 3705 5312 6421 7493 9825
0858 2179 3759 5413 6468 7658 9862
0862 2537 3993 5466 6537 7902 9912
0906 2627 4003 5715 6540 8059 9924
0926 2713 4068 5885 6567 8128
0928 2729 4077 5886 6607 8129
0955 2795 4155 5906 6618 8283
1131 2956 4167 5976 6896 8309
1227 3074 4184 5994 6908 8792

DAY - DEER SERIES Dr No:146
1st Prize Rs.100000/- 145327
2nd Prize Rs.7000/- 15587
3rd Prize Rs.3500/-
05531 09993 19370 24982 28765
63765 79685 96207 97756 97879
4th Prize Rs.200/-
1200 1289 3878 3974 5540 6099 6289
6559 8672 8981
5th Prize Rs.100/-
0698 0917 1281 1416 1503 2432 3995
4898 5610 8568
6th Prize Rs.50/-
0047 0988 3130 5175 6216 7437 9211
0058 1265 3151 5270 6455 7505 9268
0156 1334 3408 5297 6525 7541 9313
0246 1377 3474 5331 6657 7582 9315
0260 1805 3497 5415 6762 7980 9325
0280 1922 3602 5496 6809 8168 9390
0350 2008 3631 5527 6814 8313 9444
0472 2171 3674 5606 6845 8326 9566
0473 2199 4098 5621 6980 8381 9695
0634 2255 4121 5859 6989 8454 9704
0683 2309 4205 5998 7133 8467
0685 2335 4570 6165 7206 8896
0815 2509 4726 6194 7218 8950
0861 2598 4756 6210 7237 8971
0883 2894 5063 6213 7273 9006

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - THANGAM SERIES Dr No:146
1st Prize Rs.100000/- 763596
2nd Prize Rs.7000/- 50618
3rd Prize Rs.3500/-
06427 09602 09732 28828 57255
68739 69120 78909 82520 90812
4th Prize Rs.200/-
2084 2146 2471 2911 3294 3841 5563
6300 6598 9061
5th Prize Rs.100/-
0138 1368 1771 2765 3058 4538 5237
6415 8279 9949
6th Prize Rs.50/-
0105 1927 2875 4674 6164 7606 8738
0153 1972 2915 4691 6185 7645 8765
0338 1976 3163 5013 6347 7801 8865
0453 2024 3333 5300 6355 7829 8923
0491 2101 3570 5379 6505 7842 9495
0723 2144 3747 5491 6524 7869 9526
0903 2168 3863 5585 6675 7957 9560
0930 2179 3888 5621 6838 7982 9586
0942 2279 4076 5862 6848 8001 9686
0959 2325 4338 5879 7119 8041 9787
1412 2382 4419 5908 7140 8099
1577 2394 4426 5979 7153 8142
1704 2531 4430 6053 7182 8155
1734 2592 4585 6065 7375 8472
1775 2871 4667 6127 7469 8711

DAY - VAIRAM SERIES Dr No:5
1st Prize Rs.50000/- 975843
2nd Prize Rs.7000/- 05084
3rd Prize Rs.3500/-
20367 21778 21836 55655 58653
72687 78167 91973 93165 93875
4th Prize Rs.200/-
0248 2292 3961 4174 4304 5397 5822
8470 9545 9774
5th Prize Rs.100/-
0164 0581 1606 1667 3442 6009 7374
7957 9026 9404
6th Prize Rs.50/-
0094 1020 2620 3752 5200 7209 9137
0223 1038 2631 3757 5338 7322 9231
0294 1072 2713 3796 5445 7473 9277
0405 1087 2806 3949 5637 7956 9395
0482 1102 2808 4092 5873 7966 9431
0496 1243 2842 4104 6027 8000 9602
0610 1503 2954 4605 6512 8035 9711
0718 1538 3015 4674 6519 8052 9967
0759 1808 3143 4900 6552 8245 9985
0762 1935 3220 4927 6640 8383 9993
0794 1997 3275 4933 6798 8640
0845 2129 3298 4977 6966 8675
0882 2227 3307 5005 7016 8801
0893 2242 3522 5067 7156 9023
0941 2483 3645 5136 7185 9079

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - NALLANERAM SERIES Dr No:146
1st Prize Rs.50000/- 562906
2nd Prize Rs.7000/- 77986
3rd Prize Rs.3500/-
08444 20153 24157 33181 69071
69571 72454 74826 77482 90469
4th Prize Rs.200/-
0618 2776 5413 6636 7454 7592 7910
8174 8968 9161
5th Prize Rs.100/-
0282 3937 4672 5046 6083 6612 7405
7967 8059 8285
6th Prize Rs.50/-
0217 1522 2904 4777 6466 7520 9172
0274 1639 2938 4812 6486 7549 9240
0278 1689 2958 4880 6663 7586 9279
0309 1696 3005 5303 6935 7685 9421
0458 1978 3032 5374 6996 7941 9460
0482 2066 3064 5429 7012 8055 9556
0523 2095 3071 5534 7045 8071 9624
0749 2297 3692 5535 7144 8140 9629
0832 2458 3777 5607 7217 8164 9762
0888 2587 4012 5624 7248 8187 9810
0899 2592 4112 5856 7292 8243
0947 2697 4304 5858 7298 8259
1115 2777 4344 6053 7321 8624
1168 2848 4441 6247 7368 8879
1193 2896 4458 6359 7407 9011

DAY - MANI SERIES Dr No:5
1st Prize Rs.50000/- 922885
2nd Prize Rs.7000/- 72768
3rd Prize Rs.3500/-
00112 14991 24126 27875 45293
45695 47663 65459 68396 77613
4th Prize Rs.200/-
0043 1753 3307 4376 5843 7255 7611
8386 8559 9642
5th Prize Rs.100/-
0029 0801 1141 3421 3970 4434 5842
6727 8690 9177
6th Prize Rs.50/-
0005 1527 3067 4443 5990 7597 9281
0099 1608 3167 4458 6009 7692 9421
0247 1705 3299 4713 6018 7851 9460
0308 1879 3371 4813 6117 7899 9512
0394 1928 3376 4875 6139 8033 9676
0446 2078 3571 4920 6321 8040 9698
0495 2121 3819 5253 6410 8220 9788
0601 2464 3932 5320 6507 8259 9849
0693 2501 3965 5328 6588 8538 9968
0877 2618 4028 5409 6713 8824 9985
0879 2638 4051 5434 6779 8881
0893 2864 4243 5588 7053 8929
1089 2865 4366 5895 7108 8930
1260 2902 4413 5913 7412 8956
1283 3010 4423 5944 7596 9263

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/08/22

DAY - KUMARAN SERIES Dr No:146
1st Prize Rs.50000/- 352952
2nd Prize Rs.7000/- 42717
3rd Prize Rs.3500/-
02502 04135 06608 29681 35147
36014 40698 47970 78631 88570
4th Prize Rs.200/-
0806 1626 1951 4056 4567 4785 5453
5969 7088 9093
5th Prize Rs.100/-
1007 1628 2955 3489 3791 4675 4694
7753 7947 9191
6th Prize Rs.50/-
0123 1920 3224 4732 6018 8462 9536
0138 2108 3250 4760 6033 8647 9546
0151 2205 3356 4823 6109 8794 9614
0641 2373 3463 4887 6331 8823 9620
0732 2457 3476 4918 6345 8897 9667
0800 2599 3517 5131 6455 8924 9669
1037 2613 3605 5200 6477 8948 9735
1204 2682 3894 5233 6498 8979 9750
1265 2732 3937 5428 6512 9129 9836
1541 2918 3954 5440 6710 9260 9862
1549 2939 4087 5589 6795 9310
1748 3005 4397 5714 7613 9358
1765 3103 4600 5793 7651 9406
1781 3116 4605 5800 8364 9426
1904 3146 4647 5889 8426 9486

DAY - VISHNU SERIES Dr No:146
1st Prize Rs.50000/- 635160
2nd Prize Rs.7000/- 72573
3rd Prize Rs.3500/-
29547 50346 50552 58269 63955
66815 78838 85469 86781 98684
4th Prize Rs.200/-
1995 2135 5767 5799 6563 6820 8531
9309 9510 9717
5th Prize Rs.100/-
0181 1302 1964 2689 4635 6616 7742
7971 8357 9102
6th Prize Rs.50/-
0049 1358 3101 4056 5684 6897 8932
0313 1534 3214 4182 5809 6898 8953
0385 1551 3298 4521 5885 7111 9101
0392 1643 3339 4651 5886 7137 9165
0518 1906 3349 4670 5942 7216 9458
0535 1951 3437 4691 6067 7327 9494
0587 1954 3604 4796 6146 7599 9516
0681 1966 3660 4877 6251 7623 9650
0684 2025 3671 5023 6394 7810 9752
0798 2039 3771 5121 6395 8063 9986
0803 2195 3772 5141 6582 8083
0960 2342 3795 5384 6655 8137
1129 2586 3804 5646 6735 8215
1294 2786 3987 5652 6752 8773
1343 3043 4020 5682 6874 8926

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/08/22

SWARNALAXMI SERIES Dr No:146
1st Prize Rs.50000/- 276931
2nd Prize Rs.7000/- 98655
3rd Prize Rs.3500/-
19527 21641 32424 43139 43886
54258 65442 76346 87544 87704
4th Prize Rs.200/-
0833 2373 3775 4557 5416 5453 6236
6552 7901 9663
5th Prize Rs.100/-
2025 2225 2744 2993 3501 5592 5820
6273 7543 8973
6th Prize Rs.50/-
0005 0873 3387 4848 6089 7153 8787
0006 0985 3409 4897 6162 7343 8791
0032 1010 3429 4947 6164 7516 8810
0193 1047 3496 4994 6270 7529 8895
0270 1174 3542 5013 6381 7535 9277
0288 1264 3812 5128 6532 7652 9524
0331 1267 3830 5138 6535 7731 9630
0368 1272 3860 5226 6582 7742 9643
0418 1589 4002 5523 6593 7899 9838
0461 1719 4201 5550 6706 7915 9856
0554 1787 4245 5593 6784 8003
0629 1897 4286 5618 6788 8021
0755 2014 4377 5728 7011 8027
0785 2405 4513 5872 7091 8207
0859 2534 4660 5983 7094 8540

DAY - LION SERIES Dr No:5
1st Prize Rs.50000/- 475466
2nd Prize Rs.7000/- 97280
3rd Prize Rs.3500/-
18812 29436 31287 31614 42517
42744 53612 53917 75311 86136
4th Prize Rs.200/-
0486 0492 1368 2221 4159 5835 6971
9131 9381 9659
5th Prize Rs.100/-
0120 1384 1388 2664 4614 5294 5612
6875 7197 9372
6th Prize Rs.50/-
0000 1707 2511 3594 5489 6891 8959
0134 1791 2536 4025 5704 7120 9081
0255 1855 2624 4102 5826 7224 9213
0304 1999 2745 4129 6343 7279 9286
0543 2007 2758 4144 6394 7482 9313
0642 2086 2803 4181 6465 7645 9360
0752 2122 2863 4281 6534 7670 9435
0847 2147 2927 4452 6540 7785 9622
0948 2159 2996 4461 6550 7919 9742
1064 2177 3090 4694 6610 8004 9892
1219 2222 3223 4722 6619 8184
1250 2369 3274 4959 6628 8210
1344 2409 3282 5199 6674 8545
1637 2445 3369 5217 6745 8611
1664 2452 3447 5425 6861 8763

# ఆఫీస్ సీజ్

≫ మని పార్టీ కేంద్ర కమిటీ ఆరోపించింది. మరిన్ని ఆధారాలుసేకరించేందుకే యంగ్ ఇండియా కార్యాలయాలను తాత్కాలికంగా సీల్‌చేసినట్లు ఇడి చెపుతోంది. రెండురోజులపాటు దేశవ్యాప్తంగా దాడులు సోదాలునిర్వహించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ కేంద్రకార్యాలయానికి వెళ్లేరోడ్డు, 10జన్‌పథ్ సోనియా గాంధీ నివాసాలవద్ద కూడా భారీ ఎత్తున పోలీసులు మొహరించారు. జరిగిన సంఘటనలపై కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించింది. సీనియర్ నాయకులు సల్మాన్‌కుర్షీద్, మల్లిఖార్జున ఖర్గే, పవన్ బన్సాల్, పి.చిదంబరం వంటివారు సమావేశం అయ్యారు. జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్‌ల ఆధ్వర్యంలో నేషనల్ హెరాల్డ్‌ను ప్రారంభించారు. స్వాతంత్ర్యపోరాటంలో ప్రజలను భాగస్వాములను చేసేవిధంగా ఈపత్రికను ప్రారంభించారు. ఇపుడు ఇడి విచారణతో కాంగ్రెస్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని, మామీదనే కాకుండా ఇడిని ప్రతి విపక్ష పార్టీపైనా, ఆ పార్టీ నాయకులపైనా వినియోగించి అక్కడిప్రభుత్వాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నాయన్నారు. అయినా కాంగ్రెస్ మడమ తిప్పని పోరాటంచేస్తుందని లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష నాయకుడు అధిర్‌రంజన్‌చౌదరి అన్నారు. యంగ్ ఇండియా లిమిటెడ్ అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలోనే నేషనల్ హెరాల్డ్ నడిచింది. సుమారు 800 ఎకరాలను అసోసియేటెడ్‌జర్నల్ ఆస్తులను యంగ్ ఇండియా టేకోవర్‌చేసిందని, యంగ్ ఇండియా వాటాదారులు సోనియా, రాహుల్ గాంధీలకు చెందినవిగా పరిగణించాల్సి ఉంటుందని, అందుకు వారు పన్నులు చెల్లించాలిసందేనని ఐటిశాఖ నోటీసులు జారీచేసింది. అయితే కాంగ్రెస్ పార్టీ యంగ్ ఇండియా అనేది ఒక లాభాపేక్షలేని సంస్థగా నడుస్తోందని, ఆస్తులనుంచి వాటాదారులెవ్వరూ సొమ్ములు తీసుకోవడంలేదని వాదనలు వినిపించారు. అయితే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన నివేదికల్లో యంగ్ ఇండియా ఎక్కడా ధాతృత్వ కార్యక్రమాలు నిర్వహించలేదని, అయితే ప్రయోజనాలు పొందిందని వాదించింది. ఇది కేవలం ఒక లావాదేవీ మాత్రమేనని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ రుణం కిందచూపించారని వాదిస్తే కాంగ్రెస్ నేషనల్ హెరాల్డ్ దినపత్రికను ధాతృత్వసంస్థగానే నిర్వహించినట్లు వివరించారు.

# విచారణ

≫ విషయంగా ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. బుధవారం ఉదయం ఆయన అధికారులతో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్,జిల్లా కలెక్టరు ఉన్నతాధికారులను గ్యాస్‌లీక్ ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. ఘటనలో దాదాపు 121వరకు బాధితులున్న అంశాన్ని తీవ్రంగా తీసుకుని వారి అత్యావసర వైద్యసేవలను అందించాలన్నారు.బాధితులకు నష్ట పరిహారం అందించాలన్నారు.ఘటనపై ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ ఘటనకు కారణాలను వెలికి తీయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తుల్లో ఇటువంటివి జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా దృష్టి పెట్టాలని ఆదేశించారు.దీంతో పాటుగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో కుడా సేఫ్టీ ఆడిట్ జరగాలన్నారు.భద్రతా చర్యలు పాటించని పరిశ్రమలను నిర్మోహటంగా సీజ్ చేయాలన్నారు. అస్వస్థతకు గురైన అయిదు ఆసుపత్రుల్లో జాయిన్ చేసినట్లు వివరించారు.

# మళ్లీ వాయిదా!

≫కారణంగా ఏకంగా రద్దుచేశారు. ఆ తరువాత ఐదునెలల క్రిందటే తాజా పాలకమండలి ,టిటిడి అధికారులు దివ్యముహూర్తాన్ని నిర్ణయించి ఆ తేదీలో పెళ్లిళ్ల జరిపించేందుకు సిద్ధమయ్యారు. కానీ ఏకంగా ఉన్నఫళంగా ఈ కార్యక్రమం ఏర్పాట్లు హడావిడి కనిపించకపోవడంతో దరఖాస్తుదారులు విస్మయం చెందుతున్నారు. ఆగస్టు 7వతేదీ కల్యాణమస్తు మళ్లీ వాయిదాపడినట్లే అయినా మరోసారి తేదీని కూడా ఖరారుచేయాల్సి ఉంది. టిటిడి నిర్వహించే కల్యాణమస్తులో పెళ్ళితో ఒక్కటైన జంటలకు టిటిడి తరపున 2 గ్రాముల బంగారు తాళిబొట్టు, జత నూతనవస్త్రాలు, అక్షింతలు, వివాహసామాగ్రి, వారిబంధువులకు 50మందికి ఉచిత భోజనం సౌకర్యం సదుపాయం కల్పించేలాగా ఏర్పాట్లు ఉన్నాయి. అయితే తాజాగా జరగాల్సిన ఈ కార్యక్రమం వాయిదాపడింది. తొలుత టిటిడిలో 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కల్యాణమస్తును స్వామివారి ఆశీస్సులతో నాలుగుసంవత్సరాలు విజయవంతంగా కొనసాగించారు. ఆ తరువాత కొన్నికారణాలతో నిలిపివేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి హయాంలో మళ్లీ తాజా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో సామూహిక వివాహాలు జరిపించేందుకు కల్యాణమస్తును పునరుద్ధరణచేసే దిశగా అడుగులు వేసినా ఒక్కటీ ముందుకు సాగడంలేదు.

# ఆయిల్ కుంభకోణం

≫ చిన ఆయిల్స్‌కి సంబంధించి ప్రతి నెలా నిర్వహించాల్సిన లాగ్‌బుక్స్‌కూడా లేవని కార్పొరేషన్ వర్గాల్లో తీవ్రచర్చనడుస్తుంది. ఈ కనిపించని కుంభకోణానికి సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరపాలక సంస్థకు సంబంధించి మొత్తం 37వాహనాలు పారిశుద్య నిర్వహణ, మంచినీటి సరఫరా, ఇతరత్రా వాటికోసం వినియోగిస్తున్నారు. వీటిలో 17 చెత్త సేకరణ ట్రాక్టర్లు, 7 మంచినీటి ట్యాంకర్లు, 1 ఆటో, 2 జెసిబిలు, 7 కాంపాక్టర్లు వినియోగిస్తున్నారు. ఇవన్ని కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాలే కావడంతో వీటి పూర్తి నిర్వహణ బాధ్యత కూడా కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. ఈ వాహనాలకు సంబంధించి మరమ్మత్తులు, చెత్త సేకరణ కోసం డీజిల్ కొనుగోలు వ్యవహారం అంతా ఇంజనీరింగ్ విభాగమే చూసుకుంటుంది. గతంనుండి వీటి నిర్వహణ బాధ్యతలు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే ఏఇలకు అప్పగించేవారు. వాస్తవానికి మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్‌లో సాధారణ నిధుల నుండి వినియోగించే ప్రతి రూపాయికి ఆధారాలు చూపించాలి. ఆయాఆధారాలు ఏడాది చివర్లో జరిగే ఆడిట్‌లో ఎగ్జామినర్ పరిశీలించి ఆమోదముద్ర వేస్తేనే ఆడిట్‌లో బిల్లు పెండింగ్‌లో వుండవు. అలా సరైన ఆధారాలు చూపించని వాటికి ఎగ్జామినర్ అభ్యంతరం వ్యక్తం చేస్తే ఆడిట్‌లో ఆ బిల్లు ఎప్పటికీ పెండింగ్‌లోనే వుంటాయి. అయితే ఈ ఆయిల్ కుంభకోణానికి సంబంధించి గతంలో ఏలూరు నగరంలోని వసంతమహాల్ సెంటర్‌కు సమీపంలోని ఒక పెట్రోల్ బంక్ నుండి తమకు ఇష్టం వచ్చినట్లు బిల్లు పొందేవారని సమాచారం. అందువల్ల ఆడిట్‌లో కూడా కార్పొరేషన్ ఆయిల్స్‌కు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయించుకోవడానికి ఈ బంక్ నుండి తీసుకువచ్చే బిల్లులనే వినియోగించిమమ అనిపించేవారని తెలుస్తుంది. వాస్తవానికి ఆ సమయంలో అన్ని వాహనాలు లేకపోవడమే కాకుండా డీజిల్ ధరలు తక్కువగా వుండేవి. దీనిని బట్టి చూస్తే ఆయిల్స్ ముసుగులో ప్రతీ నెలా లక్షలాది రూపాయలు స్వాహా చేసేవారని తెలుస్తుంది. ఈవిధంగా చూసుకుంటేఅప్పట్లోనే ఏడాదికి ఆయిల్స్‌కు సుమారు రూ.1 కోటి పైనే ఖర్చులు చేసేవారు. అంటే గత 14 సంవత్సరాల్లో ఆయిల్స్ కోసం సుమారు రూ.14 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఇందుకు సంబంధించి సరైన రికార్డుగాని, లాగ్ బుక్‌లుగాని లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. 2020వ సంవత్సరం నుండి మాత్రమే అప్పటి ఏఇ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయిల్స్‌కు రికార్డు మెయింటింగ్ చేయడంతో ప్రస్తుతం వరకు ఆయిల్స్ ఖర్చులకు రికార్డులు అందుబాటులో వున్నాయని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. 2006-2008 సంవత్సరం మధ్య అప్పటి అసిస్టెంట్ ఇంజనీర్ పి.సోమేశ్వరరావు (ప్రస్తుతం మృతి), తర్వాత ఏఇలు రజాక్, కరీముల్లా, రామకృష్ణ, మురళీ రాజు (మృతి), తాతయ్య, అప్పలరాజు, రఫీక్‌లు 2019వ సంవత్సరం వరకు ఏఇలుగా కొనసాగారు. అయితే వీరు పనిచేస్తున్న హయాంలో మాత్రం సరైన రికార్డులుగాని, లాగ్‌బుక్స్‌గాని లేవనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. 2020లో కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఏఇ నాగేశ్వరరావు హయాం నుండే ఆయిల్స్‌కు రికార్డు మెయింటింగ్ చేయడం ప్రారంభించారని చెప్పవచ్చు. సాధారణంగా ప్రతిపక్ష కార్పొరేటర్లు కార్పొరేషన్‌లో జరిగే కుంభకోణాలపై ఫిర్యాదులు చేస్తుంటారు. అయితే ఏలూరు కార్పొ రేషన్‌లో ప్రస్తుత అధికారపార్టీకి చెందిన కార్పొ రేటరే ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ ఆయిల్స్ కుంభకోణంపై గతంలో కార్పొరేషన్‌లో పనిచేసిన అసిస్టెంట్ ఇంజనీర్లకు ప్రస్తుత కమీషనర్ షేక్ షాహిద్ నోటీసులు జారీ చేశారు.

# బస్సు, కారు ఢీ

≫ ఇన్స్‌పెక్టర్ ఖాజావలి పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. వివరాలు ఇలావున్నాయ. కావలి ఆర్టీసి డిపో నుంచి 35 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసి బస్సును వేగంగా వస్తున్న కారు కావలి సమీపంలోని గౌరవరం టోల్‌గేటు సమీపంలో ఢీకొట్టింది. ఒక్కసారిగా బస్సు డ్రైవర్ క్రింద పడిపోవడం, బస్సు వెళ్లడం కండక్టర్ చాకచక్యంగా బస్సు ఆపివేయడం క్షణాల్లో జరిగింది. దీంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనలో 15 మందికి గాయాలయ్యాయి. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది.

# 64.23% ఉత్తీర్ణత

≫వారిలో 66458 మంది బాలురు వున్నారు. ఉత్తీర్ణులైన బాలికలు 56678 ఉన్నారు.ఫలితాలను బట్టి ఉత్తీర్ణుల్లో అత్యధికంగా 87.52 శాతం మంది ప్రకాశం జిల్లాలో ఉన్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో అత్యల్పంగా 46.66 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది రెగ్యులర్, అడ్వాన్స్ సప్లిమెంటరీతో కలుపు కుని మొత్తంగా 10వ తరగతిలో పరీక్షలకు 6,06,070 మంది హాజరయ్యారన్నారు,వారిలో 5,37,491 మంది ఉత్తీర్ణతను సాధించారన్నారు. మొత్తంగా టెన్త్ ఉత్తీర్ణత 88.68శాతంగా ఉందన్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారిని ఈ ఏడాదికి రెగ్యులర్ పాస్‌గా పరిగణిస్తామన్నారు. కోవిడ్ కారణంగా రెండేళ్ల విద్యార్థుల చదువుపై ప్రభావం అధికంగానే ఉందన్నారు. ఐనప్పటికి టెన్త్‌లో రాష్ట్ర విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారు.ఈ ఏడాదికి మాత్రమే సప్లిమెంటరీ విద్యార్థులను రెగ్యూలర్ పాస్ పరిధిలో ఉత్తీర్ణులుగా గుర్తిస్తామన్నారు.

# ఎస్ఎన్ పటేల్

≫మాజీ ఐఎఎస్ సంజయ్ కొఠారి సివిసిగా తన పదవీకాలాన్ని గత ఏడాది జూన్ 24వ తేదీతోనే పూర్తికావడంతో ఆయన వైదొలిగారు. సివిసితోపాటు మరో ఇద్దరు విజిలెన్స్ కమిషనర్లు కూడా ఉంటారు. ప్రస్తుతం కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా ఎవ్వరూ లేరు. ప్రధాని మోడీ అధ్యక్షతన ఉన్న ముగ్గురుసభ్యుల ప్యానెల్ జులైలో సమావేశం అయి సివిసి, విజిలెన్స్ కమిషనర్ల పోస్టులు భర్తీచేయాలనినిర్ణయించింది. ప్యానెల్‌లో కేంద్ర హోంమంత్రి ఒకరుకాగా లోక్‌సభలో విపక్ష నేత మరొకరు సభ్యులుగా ఉంటారు. మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ అరవింద్‌కుమార్, మాజీ అధికారి ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవలపేర్లను విజిలెన్స్ కమిషనర్లుగా పరిశీలించింది. సివిసి ఆధ్వర్యంలోనే వీరుకూడా కమిషనర్లుగా ప్రమాణంచేసారు.

## వారం - వర్జ్యం

**4-8-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆశ్లేష

సప్తమి రా.12-38; చిత్త మ.3-45

వర్జ్యం రా.9-13 ల 10-46

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మరక్షణకై పాటుపడతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది.స్త్రీలకు శుభ యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. సంయమనం పాటించండి.

**కన్య:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. చిరు వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**తుల:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ఆలోచనలు ఫలిస్తాయి. అన్ని రంగాల్లోని వారికి బాగుంటుంది.

**ధనుస్సు:** అనాథాశ్రమాలకు చేయూతనిస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు అధికం. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** చిన్ననాటి మిత్రుల సహాయ సహకారాలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దుర్గమ్మ ఆలయంలో బాలాలయ స్థాపన



## రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

## లిఫ్ట్ ఏర్పాటుకు ప్రతిపాదన

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో బాలాలయ స్థాపన కార్యక్రమాలు స్థానిక ఆచారం మేరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆలయంను రూ. 3కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల అమలుకు సంబంధించి యుద్ధ ప్రాతిపదికపై పనులు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 5న కుంభాభిషేకం నిర్వహించటానికి సుమూహూర్తంగా నిర్ణయించారు. దాంతో బాలాలయ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం సంప్రదాయం మేరకు ఆలయాన్ని చక్కగా ముస్తాబు చేసారు. పూల ముస్తాబులతో అలంకరించారు. మామిడి తోరణాలు అరటి చెట్లతో పండగ వాతావరణం కల్పించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఎసి మల్లికార్జున ప్రసాద్ హాజరు కాగా పూజా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. అమ్మవారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసారు. అవాహన గావించటానికి హోమాలు నిర్వహించారు. బాలాలయ స్థాపనకు ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేసారు. కలశాలను ఏర్పాటు చేసారు. హోమ గుండాలను ఏర్పాటు చేసారు. ఆలయ పొరోహితులు అర్ధగిరి స్వామి, కరుణాకర్ గురుకుల్, రాజవైదీశ్వరన్, గోవింద స్వామి, తులసీరామ్, తేజ,నీరంజన్ గురుకుల్స్ సంకల్పం గావించగా సంప్రదాయ బద్దంగా హోమాలు నిర్వహించారు. ఆలయ అదికారులు మల్లికార్జున్ ప్రసాద్, లక్ష్మయ్య, హరి, దుర్గా ప్రసాద్, సుబ్బారెడ్డి,తేజ,రాఖీ, బలాగౌడ్, లేజ, రాజ తదితరులు పాల్గొన్నారు.

**రూ.3కోట్లతో అభివృద్ధి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయం జీర్ణోద్ధారణకు సంబందించి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఆలయం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అనుబంధ ఆలయాలకు సంబంధించి జీర్ణోద్ధారణలు జరిపి కుంభాభిషేకాలు నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామన్నారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అభివృద్ధిపరచి కుంభాభిషేకాలు నిర్వహించుటకు నిర్ణయించామని వివరించారు. ఈ నేపధ్యంలో సుమారు రూ. 3కోట్లతో దుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరచుటకు పనులు చేపట్టనున్నట్లు వివరించారు. దుర్గమ్మ ఆలయ రూపురేఖలు మారిపోతాయని ఛైర్మన్ వివరించారఉ. ఆలయ ముందు భాగాన 20 అడుగులు, వెనుక భాగాన 60 అడుగులు, ఉత్తరదక్షణాలుగా 40 అడుగుల చొప్పున వెడల్పు చేయనున్నట్లు ఛైర్మన్ తెలిపారు. ప్రస్తుతం ఆలయం ముందు వచ్చే మహిళా భక్తులకు రేఖులు షెడ్డులు వున్నాయని, వాటిస్థానంలో మండపాలు నిర్మించుటకు ప్రణాళికలు రూపొందించినట్లు ఛైర్మన్శ్రీనివాసులు తెలిపారు.



# అలిపిరిలో మళ్లీ నిఘా వైఫల్యం!

## అన్యమత స్టిక్కర్‌తో తిరుమలకు కారు

**తిరుమల, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రహిందూ ధార్మికసంస్థ తిరుమలకు ఉన్న ప్రధాన ప్రవేశమార్గం అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద మరోసారి నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు వెల్లడైంది. సామాన్యభక్తులను అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేసిపంపే విజిలెన్స్ సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ సిబ్బంది తాజాగా బుధవారం ఉదయం తమిళనాడుకు చెందిన భక్తుల కారును తనిఖీ చేసినా కారువెనుక వైపు అన్యమతస్టిక్కర్‌ను గమనించలేదేమో? యధేచ్ఛగా తిరుమలకు అనుమతించేశారు. ఆ కారు కొండపైకి రావడంతో ఎస్ఎన్‌సి ప్రాంతంలో ఆపిన కారు వెనుకవైపు బాగంలో అన్యమత స్టిక్కర్ వుండటాన్ని స్థానికులు గమనించి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని కారుపై ఉన్న అన్యమతస్టిక్కర్‌ను తొలగించగా లోపల ఉన్న మరో స్టిక్కర్‌ను తొలగించేందుకు కారు యజమాని కోసం వేచి చూశారు.
చివరకు మధ్యాహ్నం డ్రైవర్‌రావడంతో ఆ స్టిక్కర్‌ను తొలగించారు. అయితే అలిపిరిలో తనిఖీ చేసిన భద్రత సిబ్బంది సరిగా గమనించకపోవడంతో ఈ కారు తిరుమలకు చేరుకోవడం విశేషం. టిటిడి అధికారులు ఇకనైనా మరి ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటారనేది చూడాల్సిందే.



# నారాయణగిరిలో 9న ఛత్రస్థాపనం

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లో తిరుమలగిరులైప అత్యంత ఎత్తయిన నారాయణగిరి శిఖరంపై శ్రీవారి పాదాలచెంత ఈనెల 9వతేదీ ఛత్రస్థాపనం జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో ఆవిర్భవించిన తొలిరోజుల్లో మొదటగా ఇక్కడ కాలుమోపినట్లు పురాణాల కథనం. ప్రతి ఏటా శ్రావణ శుద్ధ ద్వాదశిరోజు ఛత్రస్థాపనోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 9వతేదీ శ్రీవారిపాదాలకు స్నపనతిరుమంజనం అభిషేకాదులు నిర్వహించి, అర్చక బృందం ప్రత్యేకంగా అలంకరించిన గొడుగును ప్రతిష్టిస్తారు.

# గవర్నర్‌కు రాష్ట్రపతి, సిఎం జన్మదిన శుభాకాంక్షలు

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు జన్మదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది మూర్ము ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు సిఎం జగన్మోహనరెడ్డి జన్నదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గవర్నర్ హరిచందన్ పుట్టిన రోజు. తన జన్మదిన కార్యక్రమాలను సాదా సీదాగా జరుపుకోవాలని గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. శ్రీకనకదుర్గాలయానికి చెందిన వేదపండితులు గవర్నర్‌కు వేదాశీస్సులు అందించారు. ఈ నేపథ్యంలో ఫోన్లో గవర్నర్ బిశ్వభూషణ్‌కు ముఖ్యమంత్రి జగన్ జన్మదిన శుభాభివందనాలు తెలిపారు. దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని. ఆయన జీవితంలో సంతోషం నింపాలని జగన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రాభ్యున్నతికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ట్వీటరు వేదికగాను, సీఎంవో విడుదల చేసిన ప్రకటనల్లో జగన్ గవర్నర్ హరిచందన్‌ను ప్రశంసించారు. ఒక విశిష్ట వ్యక్తిత్వం, సమాజం పట్ల అత్యంత చైతన్యవంతంగా వ్యవహరించే గవర్నర్ బిశ్వభూషణ్ గొప్ప సాహిత్యవేత్తగా, మానవతావాది స్ఫూర్తిదాయకులన్నారు. కేంద్రమంత్రి అమిత్‌షా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ అధినేతలు చంద్రబాబు, నారా లోకేష్‌లు, ఎంఎల్‌సీలు తలశిల రఘురామ్, లేళ్ళ అప్పిరెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీసీ సిసోడియా తదితరులు గవర్నర్ హరిచందన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



గవర్నర్ హరిచందన్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఎంఎల్‌సీలు తలశిల రఘురామ్,లేళ్ళ అప్పిరెడ్డి



# కెఎ పాల్‌పై తిరుపతిలో పోలీసుకేసు

**తిరుపతి, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాశాంతిపార్టీ అధ్యక్షుడు కెఎ పాల్‌పై తిరుపతి పోలీసు జిల్లా పశ్చిమ సబ్ డివిజన్ పరిధిలోని ఎంఆర్‌పల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎలాంటి అనుమతిలేకుండా తిరుపతిలోని పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలోనికి వెళ్లడం, ఐదు కార్లతో ఏడుమంది బౌన్సర్లతో విశ్వవిద్యాలయంలోనికి ప్రజాశాంతిపార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ మంగళవారం రాత్రి వెళ్లి ఇష్టానుసారం వ్యాఖ్యానించడం సంచలనంగా మారింది. అంతేగాక అక్కడ విద్యార్థినులు కొందరు కాబోయే సిఎం పాల్ అంటూ వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు మరింత చర్చకు దారితీస్తోంది. ఈ నేపద్యంలో అనుమతి లేకుండా పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలోనికి వెళ్లడంపై విశ్వవిద్యాలయం అధికారుల ఫిర్యాదుతో ఎంఆర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నంబర్ 316/22గా, ఐపిసి 353, 448,506 సెక్షన్‌ల క్రింద కేసును నమోదుచేసి 41 సిఆర్‌పిసి క్రింద నోటీసు ఇచ్చి పాల్‌ను పంపినట్లు పశ్చిమ విభాగం డిఎస్‌పి నరసప్ప తెలిపారు. విశ్వవిద్యాలయంలో హల్‌చల్ చేయడం, అనుమతి లేకుండా మహిళ విశ్వవిద్యాలయంలోనికి ప్రవేశించి, ప్రశ్నించినవారిపై వాగ్వాదానికి దిగడం మరింత వివాదాలకు దారితీసింది. ప్రశ్నించిన పోలీసులపై కూడా పాల్ దురుసుగా వ్యవహరించారనేది ఆరోపణ.

# పోలవరం సందర్శించిన సిపిఐ రామకృష్ణ

**పోలవరం ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని ఏకతాటిగా ముందుకు వచ్చి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కేంద్రంపై వత్తిడి తీసుకుని రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బుధవారం పోలవరం ప్రాజెక్టులోని కాపర్ డ్యాం స్పిల్‌వే స్పిల్ చానెల్,ఎగువ,దిగువ కాపర్ డ్యాం దయాఫ్రం వాల్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల త్యాగాల ఫలితంగా ఇక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్వాసితుల ఇళ్లు, పొలాలు, ఊళ్లు కోల్పోతున్నారని, అంతటి త్యాగం చేసిన నిర్వాసితులను వరదలలో ముంచేశారని చెప్పారు. 21 రోజుల పాటు కరెంటు లేక నిర్వాసితులు నానా ఇబ్బందులు పడ్డారని, నిర్వాసిత భాదితుల పిల్లలకు సరిగా పాల ప్యాకెట్ కూడా సరఫరా చేయలేకపోయారని, ప్రక్కనే ఉన్న తెలంగాణా ప్రభుత్వం వరద బాదితులకు కుటుంబానికి పదివేల రూపాయలు ఇచ్చిందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు.
పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధికి వర ప్రసాదమని లక్షలాది ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు త్రాగునీరు, 960 మెగావాట్ల జల విద్యుత్ ఈ ప్రాజెక్టు ద్వారా ఆందుబాటులోకి వస్తాయని అన్నారు. రాయలసీమ, కృష్ణా డెల్టాలకు సమృద్దిగా నీరు అందించగల సత్తా పోలవరం ప్రాజెక్టుకు ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2021 జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్ళు ఇస్తామని వాగ్దానం చేశారని, కానీ ఇప్పటి వరకు ప్రాజెక్టులో మెయిన్ డ్యాం (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణం ప్రారంభం కాలేదని రామకృష్ణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును జతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది కాబట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని వేగతంగా నిధులు ఇవ్వాలని రామకృష్ణ అన్నారు. రాష్ట్రం ఖర్చు పెట్టిన 2700 కోట్లు రూపాయలు ఇప్పటి వరుకూ కేంద్రం ఇవ్వలేదు, ఇంకా 30 వేల కోట్ల రూపాయలు ఇస్తే కానీ పోలవరం సమస్య పరిష్కారం కాదన్నారు. గిరిజన సంఘూలు కలుపుకుని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి పెద్ద ఎత్తున పనిచేస్తామని చెప్పారు. సిపిఐ ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, తాటిపాక మధు, ముప్పాళ్ల సుబ్బారావు, బండి వెంకటేశ్వరరావు ఉన్నారు.





# మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణికి పితృవియోగం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి తండ్రి నారాయణ మూర్తి బుధవారం సాయంత్రం గుండె పోటుతో స్వగ్రామం దొరమామిడిగ్రామంలో మృతి చెందారు. తొలుత గుండె నొప్పి రావడంతో జంగారెడ్డిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద వైఎస్సార్సీ నాయకులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, నాయకులు కంచర్ల విష్ణు, దిర్శిపాము రాజేష్ తదితరులు పూల మాలవేసి నివాళులర్పించారు. గురువారం స్వగ్రామం దొరమామిడిలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు తెలిపారు. కాగా, గతంలో ఈయన ఇదే మండలంలో ఉపాధ్యాయునిగా పని చేసి పదవీ విరమణ పొందారు. నారాయణమూర్తి మృతికి పలువురు సంతాపం ప్రకటించారు.

# వైఎస్సార్సీ నాయకులు మానసిక రోగులుగా మారుతున్నారు: ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 3 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ నాయకులు మానసిక రోగులుగా మారి ఒక్కొక్క రోజు ఒక్కొక్క విధంగా మాట్లాడుతున్నారని రాష్ట్ర తెలుగునాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసివెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం. ఉమేష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి వారి సొంతూరు పులివెందుల కాదని విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, నటరత్న, పద్మశ్రీ తదితర పలు బిరుదులును అలంకరించుకుని ప్రజలకు మంచిచేయాలన్న తలంపుతో యుగపురుషుడుస్వర్గీయ యన్టీఆర్ పూర్వీకులైన నందమూరి వారి సొంతూరు పులివెందుల కాదనే విషయాన్ని వైఎస్సార్సీకు చెందిన కొందరు మానసిక రోగులు తెలుసుకుంటే మంచిదన్నారు. సొంతమనుషులను మోసం చేయడం, ఎదురు తిరిగితే అంతమొందించి పైశాచిక ఆనందం పొందడానికి నందమూరి కుటుంబం పులివెందులలో పుట్టిపెరగలేదనే విషయం వైఎస్సార్సీ నాయకులు ముందు తెలుసుకుని మాట్లాడాలన్నారు. అనైతిక దాడులతో ప్రత్యర్థులపై అసత్య ప్రచారం చేయడంలో వైఎస్సార్సీ నాయకులైన విజయసాయిరెడ్డికి, గుర్రంపాటిదేవేందర్‌రెడ్డికి ప్రపంచంలో మరొకరు సాటిరారని ఉమేష్‌రావు ఎద్దేవాచేశారు. సొంతబాబాయ్ మృతిపైనే వివిధ రకాల నాటకాలు ఆడించిన ఘనాపాటి జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో గల కార్యకర్తల నుంచి మంచి ప్రవర్తన ఆశించడం మన అత్యాశ అవుతుందన్నారు. జగన్‌వ్యక్తిత్వం నందమూరి మరియు నారా వారి కుటుంబంలో ఎవ్వరికీ లేదని ఉమేష్ తెలిపారు. కార్యక్రమంలో భీమాల భాస్కర్, వాణిజ్యవిభాగం తిరుపతి పార్లమెంటు కమిటీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం, యస్సీ విభాగంగ నాయకుడు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూశాఖలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

## సంఘ నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి

**సచివాలయం. ఆగస్టు 3, ప్రభాతవార్త:** రెవిన్యూశాఖలో విఆర్‌ఏ నుండి డిప్యూటీ కలెక్టర్లు వరకు ఉన్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మంగళగిరిలో ఉన్న సీసీఎల్‌ఏ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీని రెవిన్యూ సంఘాల నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తిలతో పాటు రెవిన్యూ శాఖలో ఉన్న ప్రధాన సంఘాలైన ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ కలెక్టర్ల సంఘం, ఏపీ గ్రామ రెవిన్యూ (విఆర్‌ఓ) అధికారుల మూడు సంఘాలు, ఏపీ గ్రామ రెవిన్యూ (విఆర్‌ఏ) సహాయకులు సంఘాల పక్షాన రెవిన్యూ సంఘ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు అనాదిగా మంజూరగుచున్న డీఏ ను 2018 వ సంవత్సరంలో ఆర్థిక శాఖ రద్దు పరిచినందున, సదరు డీఏను తిరిగి జూలై 2018 నుండి పునరుద్దరించాలని కోరారు. గ్రామ రెవిన్యూ సహాయకులకు కరోనా సమయంలో నిలుపుదల చేసిన 10 శాతం జీతభత్యములు తిరిగిచెల్లించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయములలో విధులు నిర్వహిస్తున్న 3474 మంది గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారుల యొక్క ప్రొబేషన్ డిక్లరేషన్ కొరకు సర్వే శిక్షణ పూర్తి చేయవలెనన్న నిబంధనను సడలింపు చేసి తక్షణమే వారందరి ప్రొబేషన్ డిక్లేర్ చేసి వారికి కూడా గ్రేడ్-1 స్కేల్ వర్తింపజేయాలని కోరారు. గ్రామ రెవిన్యూ అధికారులకు కూడా డీడీఓగా (డ్రాయింగ్ అధికారిగా) తహసీల్దార్‌ను నియమించాలని కోరారు. సర్వే శిక్షణకు సంబంధించి రెవిన్యూ సబార్డినేట్లకు నిర్వహిస్తున్న పరీక్షలలో 60 శాతం ఉతీర్ణతను తక్షణమే రద్దు చేసి గతంలో మాదిరిగా మరియు ఏపీపీఎస్‌సీ వారి నిబంధనలప్రకారం ఉత్తీర్ణతను 40 శాతంగా కొనసాగించాలన్నారు. వార్డు సచివాలయములలో (అర్బన్ ప్రాంతాలలో) విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు రీ సర్వే నిమిత్తము డిప్యూటేషన్ వేసిన యెడల వారికి సదరు గ్రామం నుండే బయోమెట్రిక్ అటెండన్స్ ఇచ్చే వెసులుబాటు కల్పించాలని కోరారు. డైరెక్టు రిక్రూట్మెంట్ ద్వారా నియామకమైన గ్రేడ్-1 గ్రామ రెవిన్యూ అధికారికి సినియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిలో సెపరేట్ కోట కల్పించాలన్నారు. రెవిన్యూ సంఘాలు ఇచ్చిన అన్ని డిమాండ్‌లపై సీసీఎల్‌ఏ చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మరియు స్పెషల్ చీఫ్‌సెక్రటరీ సానుకూలంగా స్పందిస్తూ, రెవిన్యూ శాఖ పట్ల ప్రజల్లో గౌరవ భావం పెరిగేటట్లు అందరు కృషి చేయటంతో పాటు భూ సంబంధసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సలహాదారు చంద్ర శేఖర్‌రెడ్డి, ఉద్యోగ సంఘ నాయకులు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి, ఈర్ల శ్రీరామమూర్తి సంఘ కోశాధికారి గిరి కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజేష్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వర నాయుడు, ఉపాధ్యక్షులు సుబ్బారావు, గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు కోనా ఆంజనేయ కుమాం తదితరలు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీలో భారీగా కాపీలు

## 15మంది డిబార్

**గుంటూరు విద్య, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లాలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ ప్రథమ ఇంటర్ విద్యార్థులకు, మధ్యాహ్నం వేళ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలు ప్రారంభమైన తెలుగు, సంస్కృతం పరీక్షల్లోనే విద్యార్థులు భారీస్థాయిలోకాపీయింగ్‌కు పాల్పడ్డారు. ఏకంగా 15మంది కాపీయింగ్‌కు పాల్పడుతూ ఇటు ఇన్విజిలేటర్లకు అటు ఆకస్మిక తనిఖీ బృందా లకు చిక్కి డిబార్ అయ్యారు. తొలి పరీక్షకే పరిస్థితి ఇలా ఉంటే మిగతా పరీక్షల్లో కాపీయింగ్ ఎలా ఉంటుందోనని పరీక్ష నిర్వాహకఅధికారుల బృందం తలలు పట్టుకుంటుంది. ధరణికోట ఆర్‌వివిఆర్ జూనియర్ కళాశాల కేంద్రంలో ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏకంగా నలుగురు డిబార్ అయ్యారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో నలుగురు మంగళగిరి సి.కె. జూనియర్ కళాశాల కేంద్రంలో ఆరుగురు, మంగళగిరి నారాయణజూనియర్‌కళాశాల కేంద్రంలో ఒకరుచొప్పున మొత్తం 15మంది డిబార్ అయినట్లు ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ బుధవారం తెలిపారు. మొత్తం12348మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సిఉండగా 973మంది గైర్హాజరయ్యారని, 11375మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

# ఆస్పత్రుల అభివృద్ధికి రూ.100కోట్ల వరకు ఋణాలు

## యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి

**విజయవాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రీజియన్ పరిధిలోని ఆసుపత్రులను అభివృద్ది చేసుకొనుటకు రూ. 100కోట్ల మేర ఋణాలు అందిస్తామని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఛీఫ్ జనరల్ మేనేజర్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో ఒక హోటల్‌లో డాక్టర్స్ మీట్‌లో ఆయన ప్రసంగిస్తూ డాక్టర్లకు వారి వారి అవసరాల మేర ఆసుపత్రులకు అతి తక్కువ వడ్డీతో రూ. 100 కోట్ల వరకు ఋణాలు అందిస్తామని, సద్వినియోగపరచుకొనవలసినదిగా ఆయన కోరారు. విజయవాడ రీజినల్ హెడ్ డిజిఎం ఎస్. శ్రీనివాస రావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రేమకోసం వేధింపులు

## తిరస్కరించిన యువతిపై హత్యాయత్నం

**కళ్యాణదుర్గం, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్రేమించాలని, పెళ్లి చేసుకోవాలని వేధింపులకు గురి చేయడంతో, తనకు అన్న వరుస అవుతాయని పెళ్లి చేసుకోవడం భావ్యం కాదని తిరస్కరిస్తే, ప్రేమోన్మాదంతో కన్ను మిన్నుకానకుండా కారుతో ఢీ కొట్టి హత్య చేసేందుకు యత్నించడంతో తీవ్రంగా గాయపడి చావుబతుకుల మధ్య అసుపత్రిలో చికిత్సలు పొందుతున్న సంఘటన కళ్యాణదుర్గం ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేట గ్రామానికి చెందిన మహిళా ఉద్యోగికి ఇంటర్ చదువుతున్న కూతురుంది. అ అమ్మాయిని భాస్కర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేదిస్తూ పెళ్లి చేసుకోవాలని వత్తిడి తెచ్చేవాడని తెలిపారు. ఇటీవలే ఆమె కళ్యాణదుర్గంకు బదలీ కావడంతో కూతురుతో కలసి పట్టణంలోని గుండ్లప్పదొడ్డి వీధిలో నివాసం ఉంటోంది. బుక్కరాయ సముద్రం అమ్మవారిపేటకు చెందిన భాస్కర్ కళ్యాణదుర్గం వచ్చి కంబదూరు రోడ్డులోని బోయలపల్లి వద్ద ఆ అమ్మాయిని కలుసుకుని, తనను పెళ్లి చేసుకో వాలని లేకపోతే చంపేస్తానని బెదిరించాడన్నారు. అయితే తనకు అన్నవరుస అవుతా వని, పెళ్లి చేసుకోవడం భావ్యం కాదని తిరస్కరించింది. దీంతో కోపోద్రేకుడైన ప్రేమోన్మాది భాస్కర్ స్కూటీపై కళ్యాణదుర్గం బయలు దేరిన ఆ అమ్మాయిని వెనుక నుండి కారుతో ఢీ కొట్టి హత్య చేసేందుకు యత్నించాడు. కారు వేగంగా వెనుకవైపు నుండి ఢీ కొట్టడంతో స్కూటీపై వెళుతున్న యువతి తీవ్ర గాయాలతో కిందపడిపోయింది.
ఈ సంఘటనను గమనించిన బోయలపల్లి గ్రామస్థులు గాయపడిన అమ్మాయిని అంబులెన్సులో కళ్యాణదుర్గం ప్రభుత్వ అసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన చికిత్సల కోసం అనంతపురం అసుపత్రికి పంపారు. సంఘటనా సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితున్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# జిఓ నెంబర్-7తో 572 పరిశ్రమలకు పునరుజ్జీవనం

## ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందా రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ -7 తీసుకురావడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 572 పరిశ్రమలకు పునరుజ్జీవనం నింపిందని ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డిన పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలోని ఎపిఐఐసి జోనల్ మేనేజర్ కార్యాలయం నందు22 మంది ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామిక వేత్తలకు పాట్ల పునరుద్ధరణకు సంబంధించిన పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ, జగనన్న వైఎస్ఆర్ బడుగు వికాసం పరిశ్రమలకు కొత్త ఊపిరి పోసిందన్నారు. 421 మంది పారిశ్రామిక వేత్తలకు పాత ఎస్టేట్‌లోని అదే ప్రాంతంలో ప్లాట్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఫిబ్రవరి 5న ప్రభుత్వం విడుదల చేసిన జీవో అమలుపై బడుగు, బలహీన వర్గాలకు చెందిన పారిశ్రామిక వేత్తల నుండి మంచి స్పందన వచ్చిందని, కోల్పోతామనుకున్న తమ ప్లాట్లలోనే పరిశ్రమలను పనఃప్రారంభించాలని ప్రభుత్వం మరో అవకాశం కల్పించడం జరిగిందని, ఇది పరిశ్రమల ఏర్పాటులో ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పారిశ్రామిక వేత్తలకు నాడు ప్లాట్లు పొందిన పాతధరనే వర్తింపజేయడం, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా నగదు చెల్లించే అవకాశం వల్ల వందలాది పరిశ్రమలు పునఃప్రారంభించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. అన్ని భూ కేటాయింపులకు లీజు నుండి అమ్మకం, (ఓఆర్ఎస్-ఔట్ రేజ్ సేల్) పద్ధతిలోకి మార్చడం, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తిరిగి కేటాయింపులకు సంబంధించిన లెటర్లు ఇవ్వడం, యూనిట్‌ని పూర్తి చేసేందుకు ఏప్రిల్ 1, 2022 నుండి మరో మూడేళ్ల వరకు కాలపరిమితిని పెంచడం వంటి వెసులుబాటుతో వందలాది కుటుంబాలకు కొండంత అండగా మారినట్లు ఆయన పేర్కొన్నారు.

వార్త

తమ నాయకులు తీసుకున్న ప్రతి నిర్ణయాన్నీ పొగిడేవారు మూర్ఖులు.

-ఒవిడ్

# చేజారుతున్న శాంతిభద్రతలు!

రాష్ట్రంకానీ, దేశం కానీ పురోగాభివృద్ధివైపు పయనించాలంటే సంక్షేమం, నిర్మాణాత్మక పథకాలు, ప్రాజెక్టులు ఎంత ముఖ్యమో శాంతిభద్రతలు కూడా అంతకంటే ఎక్కువ ముఖ్యం. ప్రజాసంక్షేమ కార్యక్రమాల కోసం వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా శాంతిభద్రతలను పరిరక్షించకపోతే అవి ఆశించిన ఫలితాలు ఇవ్వవు. శాంతిభద్రతలు క్షీణించిన నాడు అరాచకం ప్రబలి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు, ప్రజావుపయోగ కార్యక్రమాలు నిరుపయోగం అవుతాయి. లక్ష్యాన్ని చేరుకోలేవు. అందుకే గతంలో పాలకులు సంక్షేమ కార్యక్రమాలకు ఎంతటి ప్రాధాన్యత ఇచ్చేవారో శాంతిభద్రతల విషయంలో కూడా ఏమాత్రం తక్కువ చేసేవారు కాదు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కానీ, విడిపోయిన రెండు తెలుగు రాష్ట్రాలకు కానీ హోంమంత్రులుగా ఎవరిని నియమించినా శాంతిభద్రతల పోర్టుపోలియో మాత్రం ఏదోఒక్కసారి తప్ప నేటివరకు ముఖ్యమంత్రి గుప్పెట నుండి బయటకు రాలేదని చెప్పొచ్చు. ఎంతటి సమర్థవంతులైన నేతలు హోంమంత్రులుగా ఉన్నా శాంతిభద్రతలు మాత్రం ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. శాంతిభద్రతలు అనేవి అంత కీలకం. ఇతర ఎంతో ప్రాముఖ్యం ఉన్న శాఖలతో సహా ఉపముఖ్యమంత్రిత్వం కట్టబెట్టిన ముఖ్య మంత్రులు శాంతిభద్రతల విభాగాన్ని మాత్రం ఏ పరిస్థితుల్లోనూ ఇతరులకు కేటాయించడానికి అంగీకరించకపోయేవారు. పాలకులు ఎంతటి జాగ్రత్తలు తీసుకున్నామని చెప్తున్నా అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా నేరగాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని బీరాలు పలుకుతున్నా నేరం చేసినవారు చట్టం నుంచి ఏ పరిస్థితుల్లో తప్పించుకోలేరని హెచ్చరికలు చేస్తున్నా తెలుగు రాష్ట్రాల్లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదేమోననిపిస్తున్నది. ఇది ఇప్పటికిప్పుడు దాపురించిందని చెప్పడం లేదు. రానురాను దిగజారిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు ఒకటేమిటి ఎలాంటి నేరాలు చేయడానికి కూడా కొందరు వెనుకాడడం లేదు. చట్టం, ఆ చట్టాన్ని కాపాడే అధికారులన్నా, ప్రభుత్వాలన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. సోమవారం ఉమ్మడి వరంగల్‌జిల్లాకు చెందిన న్యాయవాది మల్లారెడ్డిని దారి కాచి అత్యంత పాశవికంగా కత్తులతో పొడిచి చంపారు. భూసమస్యపై ములుగు కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చి తిరిగి సాయంత్రం ఆరుగంటల సమయంలో హన్మ కొండకు వెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు ములుగు మండలం పండికుంట బస్టేజ్ వద్ద ఆయన కారును ఢీకొట్టి కారులో నుంచి బయటకు లాగి సమీపంలోని పొదల్లోకి తీసుకువెళ్లి కత్తులతో పొడిచి హత్య చేశారు. ఇక హైదరాబాద్ శివారులో భూమికి సంబంధించిన వివాదంలో రెండు గ్రూపుల మధ్య జరిగిన కాల్పుల్లో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించగా మరోకరికి తీవ్ర గాయాలయ్యాయి. మాదాపూర్ సమీపంలో పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో సోమవారం తెల్లవారు జామున జరిగిన తుపాకి కాల్పులు కలకలంసృష్టించాయి. ఇక మంగళవారం తెల్లవారు జామున ఆర్మూర్ శాసన సభ్యుడు జీవన్‌రెడ్డిని హత్య చేసేందుకు గ్రామసర్పంచ్ భర్త ప్రయత్నం చేస్తూ ఆయన భద్రతాసిబ్బందికి దొరికిపోయాడనేది పోలీసుల కథనం. ఏకంగా రెండు పిస్టళ్లు, కత్తితో ఆయన జీవన్‌రెడ్డి నివసిస్తున్న ఇంట్లోకి ప్రవేశించడమేకాదు మూడోఅంతస్తులోకి వెళ్లి బెడ్‌రూమ్ తలుపులు తెరిచి పిస్టల్ చూపి భయపట్టే ప్రయత్నంలో ఉండగా సిబ్బంది నిందితున్ని పట్టుకున్నట్లు పోలీసు వర్గాలు చెప్తున్నాయి. అంతకు ముందురోజు కారులో వెళుతున్న ఎంపి కుమారుడ్ని అడ్డగించి కారు ఆపి అందులోకి ఎక్కి బెదరించి 75 వేలరూపాయలు ఏకంగా ఆన్‌లైన్‌లో తమ అకౌంట్‌లో వేసుకొన్న సంఘటనకు సంబంధించి పోలీసులు కేసునమోదు చేయడమే కాదు నిందితులను పట్టుకొన్నారు. ఆ ఇక అత్యాచారాలు, కిడ్నాప్‌లకు, అదృశ్యాలకు అంతే లేకుండాపోతున్నది. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా శాంతిభద్రతల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది. యేటా వేలసంఖ్యలో అదృశ్యమైపోతున్నారు. ఇలా అదృశ్యమైన మిస్టరీ కేసుల్లో ఆ కుటుంబాలు పడుతున్న వేదన అంతాఇంతా కాదు. బతికి ఉన్నారో లేదో తెలియదు. ఉంటే వస్తారన్న ఆశతో ఎదురుచూపులు. కనపడ్డ బాబాలకు, దేవుళ్లకు మొక్కుబడులు చెల్లించుకుంటూ డబ్బులు ఖర్చు చేసుకుంటూ కాలికి బలపం కట్టుకొని ఇక్కడా, అక్కడా అని కాదు అనుమానం ఉన్న అన్ని ప్రాంతాల్లో తమ వారికోసం గాలిస్తున్న కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయి. పెద్దల సంగతి దేవుడెరుగు. పసిపిల్లల అదృశ్యమైన కేసుల్లో కూడా అంతగా పురోగతి సాధించలేకపోతున్నారు. భారత్‌లో ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకచిన్నారి తప్పిపోతున్నట్లు అంచనా. 2015-19 మధ్య బాలల అదృశ్యం సంఘటనలు అరవై శాతానికి పెరిగాయి. దేశ వ్యాప్తంగా యేటా సగటున అరవైవేల మందికిపైగా చిన్నారులు తప్పిపోతుంటే యాభై శాతానికి సంబంధించి ఆచూకీ కనుక్కోలేని పరిస్థితి. అదృశ్యమవుతున్న వారిలో డెబ్బైశాతం బాలికలే ఉంటున్నారు. పంజాబ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు అధికశాతం చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నాయి. ఈ వ్యవస్థలో రానురాను పెరిగిపోతున్న అవినీతి, అసమర్థతతోపాటు రాజకీయజోక్యం కూడా ఒక కారణం అవుతున్నది. నేరాలకు పాల్పడితే ఎంతటివారైనా తప్పించుకోలేరనే పరిస్థితులు కల్పించాలి. అటు డబ్బు కానీ, ఇటు పలుకుబడి కానీ తమను రక్షించలేవని భయం కలిగిన నాడు ఈ నేరాలు తగ్గుముఖం పడతాయి.

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందుచూపు ఎంతో అవసరం.




వి.జాన్సన్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.



హెచ్.లాంగ్‌ఫెలో

# ప్రజావాక్కు



## అభివృద్ధి ముఖ్యం!

గడపగడపకు కార్యక్రమంలో అధికార పార్టీనేతలను ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందని వారు నిలదీస్తున్నారు. అయితే ప్రజలు అసలు అడగవలసింది అభివృద్ధి కార్యక్రమాల అమలును. ప్రభుత్వం నెలనెలా వేల కోట్లు అప్పుతెచ్చి, పంచుతుంది. ఆపైన పన్నుల భారం విపరీతంగా పెంచారు. ఇసుక, మద్యం పెట్రోల్ ధరలు పెంచారు. ఈ డబ్బంతా ఎక్కడికి పోతుంది? అటు కాగ్‌కు, కేంద్రానికి కూడా లెక్కలు చెప్పడం లేదు. ఈ అప్పుల భారంపెరిగి, ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలపై మరింత పన్నుల భారం మోపుతారు. అదే అభివృద్ధి జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ప్రజలపై అధిక పన్నులు వేయకుండా పాలన సాగించవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

## ఇంటింటా జ్వరాల విజృంభణ

వరుసగా కురుస్తున్నవర్షాలు, వాతావరణంలో మార్పులు, పారిశుద్ధ్య లేమి కారణంగా ఇంటింటా జ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరపీడితులసంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఏది సాధారణ జ్వరమో, ఏవి విష జ్వరాలో తెలియక ప్రజలు వైద్యులు, రక్తపరీక్ష కేంద్రాల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారు. టైఫాయిడ్, ఫ్లూ, మలేరియా, డెంగీ తదితర జ్వరాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దోమలు కుట్టకుండా చూసుకోవడం, అప్పుడే వండిన ఆహారం తినడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా పలు రకాల జ్వరాలను నివారించుకోవచ్చు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పారిశుధ్య కార్యక్రమాలు, జ్వరాలపైన ప్రజలకు అవగాహన కల్పించాలి. కళాశాలల్లో, పాఠశాలల్లో వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి రక్తపరీక్షలు చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విశాఖలో కృష్ణా రివర్‌బోర్డు!

కృష్ణా రివర్ బోర్డు కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం విచిత్రంగా ఉంది. ఆకార్యాలయం విధులు కృష్ణానది పరిధిలోకి వస్తాయి. అలాగే అది రెండు తెలుగు రాష్ట్రాల కృష్ణా నదిపై నిర్మించిన ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణను పర్యవేక్షణ చేయవలసి ఉంటుంది. మరి ఆ కార్యాలయానికి విశాఖ ఏ విధంగా అనువుగా ఉంటుందో రాష్ట్ర పాలకులు ఆలోచించరా? కేంద్రం ఇటువంటి తలతిక్క, తుగ్లక్ ప్రతిపాదనలను నిర్ద్వందంగా తిరస్కరించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పౌష్టికాహార లోపం

మహిళలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాలు 10, 11 స్థానాలలో నిలబడ్డాయన్న జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే నివేదిక పాలకులకు కనువిప్పు కావాలి. వీరి ఆరోగ్య పరిరక్షణ కోసం రెండు రాష్ట్రాలు పెక్కు పథకాల ద్వారా గణనీయమైన ఖర్చు చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలురావడం లేదని సదరు సర్వే అభిప్రాయపడింది. రెండు సంవత్సరాల లోపు చిన్నారులలో కేవలం తొమ్మిది శాతం మాత్రం పౌష్టికాహారం పొందగలుగుతుండగా 70 శాతం మంది సగటున రక్తహీనతతో బాధపడుతున్నారు. పౌష్టికాహారం లోపం కారణంగా అత్యధిక మరణాలు తెలుగు రాష్ట్రాలలోనే సంభవిస్తున్నాయన్న గణాంకాల పట్ల ప్రభుత్వాలు తక్షణం స్పందించాలి. మహిళల్లో రక్తహీనత సమస్య కూడా ఇక్కడా ఎక్కువగా ఉంది. ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి, అధికారుల పర్యవేక్షణా లోపంకారణంగా ప్రభుత్వ పథకాలు అక్రమార్కుల జేబులు నింపుతూ క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలను అందించడం లేదన్నదిసుస్పష్టం. ప్రభుత్వాలు తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టి పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

## కృతజ్ఞత! ఎక్కడ నీ చిరునామా?

మహాభారతంలో కృష్ణుడు, కుంతి ఎన్ని ఆశలు పెట్టినా మరెన్ని ప్రలోభాలకు గురి చేసినా కర్ణుడు లొంగలేదు. తనని చేరదీసిన మిత్రుడిపట్ల కృతజ్ఞత చూపాడు. కడదాకా విశ్వాస బద్ధుడిగా ఉన్నాడు. అయితే ఈ రోజుల్లో ఇలాంటి వారు చాలా తక్కువగా ఉంటున్నారు. ఉప్పుతిన్న విశ్వాసం లేని వారు తిన్న ఇంటి వాసాలు లెక్కిస్తున్న వారే ఎక్కువగా ఉంటున్నారు. ఒక్క స్నేహితుల విషయంలోనే కాదు తల్లిదండ్రులు, తోడబుట్టిన వారు, పదవులిచ్చి గౌరవించిన సంస్థపట్ల కూడా విశ్వాస ఘాతుకులుగా ఉండేవారు కోకొల్లలు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వి.ఆర్.యేల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఆయాగ్రామాలలో పనిచేస్తోన్నవి.ఆర్.యేలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూఉన్నారు. గత పది రోజులుగా అన్ని మండల కేంద్రంలలో నిరవధిక సమ్మెకు దిగారు. చాలిచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీ స్తున్న వీరి డిమాండ్లు న్యాయ సమ్మతమైనవే. ఉద్యోగ భద్రత కల్పించాలని, అసెంబ్లీలో సియం చెప్పినవిధంగా పే స్కేల్స్ వర్తింపచేయాలని, వేతనాలుపెంచాలనికోరుతూ సమ్మె చేస్తున్నారు. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సంబరాలు సరే.. అన్నదాతల హామీల సంగతేమిటి?

*వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2 శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసు కోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్న దని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి.*



గౌని ఐలయ్య

భారతదేశం 75సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాలు జరుపుకునే నాటికి దేశంలోని ప్రతిరైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ, ఆ తర్వాత వివిధ సందర్భాల్లోనూ రైతుల ఆదాయరెట్టింపు హామీని మరింత గట్టిగా పునరుద్ఘాటించారు. 2015లో కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్యదర్శి నేతృత్వంలో రైతుల ఆదాయ రెట్టింపు కమిటీని ఏర్పాటు చేశారు. అమలు కోసం ఏడు అంచనాల కార్యాచరణ వ్యూహాన్ని కూడా ప్రకటించారు. ఇప్పుడు అమృతోత్సవాల సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్' 75 సంవత్సరాల సంబరాలు కనీవినీ ఎరుగుని రీతిలో జరపడానికి జాతీయస్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. 75వారాల పాటు దేశవ్యాప్తంగా 75కార్యక్రమాలకు ప్రణాళిక సిద్ధంచేశారు. గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమంనుండి ప్రధాని జెండా ఊపి అమృతోత్సవ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ ఉత్సవాలు 2023 ఆగస్టు 15వరకు జరుగుతాయి. ఈ75 సంవత్సరాల స్వాతంత్ర్య మహోత్సవ సంబరాల సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన అన్నదాతల ఆదాయం పెరుగుదల హామీ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రైతుల ఆదాయం రెట్టింపు అమలుపై దేశంలో చర్చజరుగుతున్న సందర్భంగాప్రధాని ఆయన అనుచరబృందం చిత్రగుప్తుడి లెక్కలు చెబుతూ తమ హామీ అమలు జరిగినట్లేనని దబాయిస్తున్నారు. అసలు దేశంలో రైతాంగం పరిస్థితిఎలా ఉంది? గతం కంటే పురోగతి సాధించిందా లేక తిరోగమనంలోకి వెళ్లిందా అనేది పరిశీలించాలి. అశోక్ దళ్వాయి ఆధ్వర్యంలోని డిఎఫ్ఐ కమిటీ ఒక్కోరాష్ట్రంలో రైతుల ఆదాయం 2022-23 నాటికి ఎంత పెరగాలో గణాంకాలతో సహా వివరించింది. 2015-16లో రైతుల నెలవారీ సగటు ఆదాయం 8059 ఉన్నట్లు కేంద్రం తెలిపింది. 2015-19లో కేంద్రం జరిపిన అధ్యయనం ప్రకారం రైతుల నెలవారీ సగటు ఆదాయం 10,218 మాత్రమే ఉంది. ఇప్పటివరకు నమోదవుతున్న వృద్ధి రేటులో లెక్కించినా అమృతోత్సవాలు ముగిసే నాటికి రైతు సగటు ఆదాయం 12,955 దాటదు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న ధరల ప్రకారం 24వేల నెలసరిఆదాయం వస్తేనే రైతుల ఆదాయం రెండింతలైనట్లు లెక్క. తెలంగాణలో 2015-16లో రైతుల సగటు వార్షికాదాయం రూ.86,291గా ఉంది. ఇందులో పంట సాగుపై వచ్చింది 63,492 కాగా మిగతాది ఇతర పనుల వల్ల సంపాదించింది. ప్రస్తుత ధరల ప్రకారం 2022-23 కల్లా 2,01,431 రూపాయలకు పెరిగితే రైతుల ఆదాయం రెట్టింపు అయినట్లు అవుతుందని కమిటీ తెలిపింది. 2016 నుండి ఏడాదికి 14శాతం చొప్పున పెరిగితేనే రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. కానీ ఇదిఏనాడు 3.3శాతానికి మించలేదు. బిజెపి ఎంపి నేతృత్వంలోని స్థాయీసంఘం ఇటీవల బడ్జెట్ సమావేశాలకు ముందు పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో రైతుల ఆదాయ స్థితిగతులను తెలియచేసింది. రెండింతల ఆదాయం హామీ వైఫల్యాన్ని వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ఆ నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టలేదు. రైతుల ఆదాయంపెరగలేదు సరికదా వారు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోయారు. రైతుల ఆత్మహత్యలు ఏడాదికేడాదికి పెరుగుతూనే ఉన్నాయి. 1995 నుంచి ఇప్పటి వరకు మూడు లక్షలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పార్లమెంటులోనే ప్రభుత్వం ప్రకటించింది. గతసంవత్సరంలోనే



12600 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొనేవేళ దేశంలోని రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ద్రవ్యోల్బణం పెరిగిన విధంగా రైతుల ఆదాయం పెరగలేదని డిఎఫ్ఐ కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రధాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదిసార్లు పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా 2016 ఫిబ్రవరిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రైతుల ఆదాయ రెట్టింపు గురించి గట్టిగా హామీఇచ్చిన తర్వాత ఆరు బడ్జెట్లు పూర్తయ్యాయి. ఈ బడ్జెట్లలో రైతుల ఆదాయ రెట్టింపునకు సంబంధించిన ఊసే లేదు. రైతులకు ఎంఎస్పీ అందించడానికి ఉపయోగపడే పిఎం ఆశా, ధరల స్థిరీకరణ లాంటి పథకాలకు బడ్జెట్లో కోతలు విధిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తులలో ప్రపంచంలో చైనా తర్వాత రెండవస్థానం మనదేశానిదే. దేశంలో సగం మందికి పైగా ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం మందికి వ్యవసాయరంగమే జీవనాధారం. అలాంటి వారి జీవన పరిస్థితిని మెరుగుపరచడానికి, వారి ఆదాయాన్ని స్వాతంత్ర్య అమృతోత్సవ సంబరాల నాటికి రెట్టింపు చేయడానికి కంకణం కట్టుకున్నామని ప్రధాని మోడీ ప్రకటించారు. ఆయన తన హామీని అమలులో పెట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల నిర్ణయంలో కేంద్ర ప్రభుత్వం హేతుబద్ధతని పాటించడం లేదు. సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరను ప్రకటించాలని 2007లోనే స్వామినాథన్ కమిషన్ సూచించింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తాము స్వామినాథన్ కమిషన్ సిఫారసులని అమలు చేస్తామని ప్రకటించింది. కానీ ఆ తర్వాత సుప్రీంకోర్టులో తాము దాన్ని అమలు చేయలేమని 2015లో స్వయానా కేంద్ర ప్రభుత్వమే అఫిడవిట్ దాఖలు చేసింది. ప్రభుత్వం అరకొరగా నిర్ణయించిన మద్దతు ధరల ప్రకారం కూడా పంటలను ప్రభుత్వం సేకరించడం లేదు. మద్దతుధరకు మార్కెట్లో కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకంటే అతి తక్కువ ధరలకు వ్యాపారస్తులు రైతుల పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఈ-నామ్ మార్కెట్ పద్ధతి ద్వారా పంటలకు ఎక్కువ ధర లభిస్తుందని ప్రకటించి ఆ విధానాన్ని గత ఐదు సంవత్సరాలుగా అమలు చేస్తున్న మార్కెట్లలో కూడా మద్దతు ధర లభించడంలేదు. పాత పద్ధతిలో మార్కెట్‌లో వ్యాపారులు పంటచుట్టూ నిలబడి కొంతమేరకైనా పోటీపడి వేలం ద్వారా ధర నిర్ణయించేవారు. ఆ మాత్రం ధర కూడా ఈనామ్ విధానంవల్ల లభించడం లేదు. వ్యవసాయంలో విత్తనాల సేకరణ అత్యంత ప్రధానమైనది. కానీ నేడు విత్తనాలు రైతుల చేతుల్లో నుండి బహుళజాతి సంస్థల చేతుల్లోకి వెళ్లాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) ఎంతో కృషి చేసి సాధించిన విత్తనాభివృద్ధి టెక్నాలజీని కూడా ప్రైవేట్ కంపెనీలు కాపీ కొట్టి లాభాలు దండుకొంటున్నాయి. వ్యవసాయంలో పెట్టుబడి అనేది కీలకం. డిఎఫ్ఐ కమిటీ కూడా వ్యవసాయానికి పెట్టుబడి కల్పనపై కేంద్రీకరణ చేయాలని నొక్కి చెప్పింది. కానీ నేటికీ మూడో వంతు రైతులకు కూడా బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. ప్రైవేట్ పెట్టుబడిదారుల చేతుల్లో చిక్కి రైతులు విలవిల్లాడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకు శాఖలను ఏర్పాటు చేసి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి సమకూర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నప్పటికీ ఆపని చేయడం లేదు. నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలోని గ్రామీణ బ్యాంకుశాఖలను మూసివేసే చర్యలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ గణాంక కార్యాలయం 2012-13, 2018-19 మధ్య రైతులు ఆదాయం గురించి నివేదిక వెల్లడించింది. 2012-13 నెలసరి వ్యవసాయ కుటుంబాల ఆదాయం 6426 కాగా 2018-19లో 10,218 రూపాయలుగా నివేదిక పేర్కొన్నారు. పంటలపై వచ్చే నెలసరి ఆదాయంకన్నా కూలికి వచ్చే నెలసరి ఆదాయం ఎక్కువగా ఉందని కూడా నివేదిక చెప్పింది. దేశంలో 52.2శాతం వ్యవసాయ కుటుంబాలు అప్పులో ఉన్నాయని ఒక్కో కుటుంబానికి 74,121 అప్పు ఉందని నివేదిక పేర్కొంది. సర్వే నివేదిక వాస్తవ విషయాలను పరిగణనలోకి తీసుకోనప్పటికీ కొన్ని నిజాలను బహిర్గతపరిచింది. రైతులు పొందుతున్న ఆదాయం కంటే అప్పుల భారమే ఎక్కువగా పెరుగుతున్నదని ప్రభుత్వ గణాంకాలు చెపుతున్నాయి. ●

**(రచయిత: కార్యదర్శి అఖిలభారత రైతుకూలీ సంఘం)**

# గల్ఫ్‌లోని భారతీయ కార్మికులను ఆదుకోవాలి

**రామ కిష్టయ్య సంగనభట్ల**

దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్‌దేశాల్లో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించిపెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలసవెళ్లే వారు 95శాతం ఒంటరిగానే వెళుతున్నారు. కార్మికులు తమ భార్యాబిడ్డలను, తల్లిదండ్రులను, కుటుంబాన్ని, కన్నఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. బతుకుతెరువు కోసం ఎడారి బాటపట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలతో గల్ఫ్‌దేశాల్లోఅసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మందిఎన్నారైలు మృత్యువాతపడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో, రాత్రి ఏసి వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవనశైలి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్‌ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం. గల్ఫ్‌దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, పనిలో ఒత్తిడి, అధమస్థాయిలో జీవన పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భౌతికదోపిడీ, మోసం ద్రవ్యోల్బణం, కుటుంబసభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒకసర్కిల్‌లేకపోవడం, నిరాశ, మద్యానికి బానిస అవడంలాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2014 నుండి 2019 వరకు ఆరుసంవత్సరాల కాలంలో ఆరుఅరబ్ గల్ఫ్‌దేశాలలో 33,930 మంది ప్రవాసభారతీయులు మృతిచెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019న లోక్‌సభకు తెలిపింది. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబరు 2021న ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. విదేశాలలో కొవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతిచెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021న లోక్‌సభకు తెలిపింది. అన్నిదేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్‌లోనే 88 శాతం మంది కొవిడ్‌తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్‌కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020న లోక్‌సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్‌దేశాలలో సంభవించడం గమనార్హం. ఇదిలావుండగా మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.ఒక లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తూ 9మే 2008నాడు జిఓ.నెం. 266ను జారీ చేసింది. తర్వాతికాలంలో గల్ఫ్‌దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థికసహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్‌గ్రేషియాఅందింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15లక్షలమంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఎన్నారైపాలసీ ఏర్పాటు చేయాలని, ఆరోగ్యబీమా, జీవిత బీమా, ప్రమాదబీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ●

# జనం పాటల ఝుజ్జనకరి వంగపండు



రమాప్రసాద్ ఆదిభట్ల

ఝుజ్జనకరి జానపదం వంగపండు. ఝునకుఝునా ఝునారె, జనం పాట ఝునారె వంగపండు. పల్లెపదవు 'బిరుసు' తనం పల్లెపట్లు మెరుపుదనం వంగపండు. జనం పాటల వెలుగు పథం వంగపండు. పదునెక్కిన ప్రజాపాటల జనం ఆశల చైతన్యదండు వంగపండు. ఆటాపాటల జానపద పసందు వంగపండు. జనభాషా, జనయాసల, ఎగరేసిన ఉద్యమ పాటల జానపద ఝుజ్జనకరి జెండా వంగపండు. ఉద్యమ ఎజెండా వంగపండు. మకిలి అంటని మట్టితనం వంగపండు. తడి ఆరని మట్టి సుగంధపు పాటల చెండు వంగపండు. పల్లెపాట వెచ్చదనం, పల్లెపాట 'కచ్చాదనం వంగపండు. జనం గుండె చప్పుడు వంగపండు. జనం మెచ్చిన పాటల పొందు వంగపండు. ఘాటైన భావాల మర ఫిరంగి వంగపండు. పల్లెప్రాంత పలకరింత వంగపండు. పల్లె ప్రజల పులకరింత వంగపండు. జనం పాట ఆనవాలు వంగపండు. జనావాసాల, జనావేశాల చేవ్రాలు వంగపండు. ఉద్యమ ఊపిరి, ఉద్యమ ఒరిపిడి వంగపండు. ఉద్యమ చెలిమీ, ఉద్యమ బలిమీ వంగపండు. ఉద్యమ పాటల వాడీ, ఉద్యమ పాటల వేడీ వంగపండు. ఉద్యమ పాటల శ్వాసా, ఉద్యమ పాటల ధ్యాసా వంగపండు. ఉత్తరాంధ్ర ఒయ్యారం వంగపండు. ఉత్తరాంధ్ర సింగారం వంగపండు. ఉత్తరాంధ్రా ఉద్యమ పాటల బంగారం వంగపండు. పదాలలో పిడిబాకులు పరుగులిడితే వంగపండు పాటలవుతాయి. పాటలో ఉద్యమం పరుగుపెడితే వంగపండు గీతాలవుతాయి. మనిషిలో ఆలోచన చెరగులిడితే అవి వంగపండు పాటలు. ఉద్యమం ఉరకలెత్తి, పదం తొక్కితే అవి వంగపండు గీతాలు. పదం పదం పోటెత్తిన, పోరుబాట చూపెట్టిన ఆశల దివిటీలు వంగపండుపాటలు. చేతనను చైతన్యాన్ని జనం మెదళ్లలో నింపే సెలయేర్ల పరవళ్లు వంగపండుపాటలు. చిర్రెత్తి చివాలువ జనానికి శివమెత్తితే, ఫలితంగా ఉవ్వెత్తున శిరసు ఎత్తితే, ఉద్యమానికది ఊపిరిలూదితే, ఆ రూపాలకు ప్రతిరూపాలు వంగపండు ఆటాపాటలు. వంగపండు పాట పెత్తందారీ వ్యవస్థ మీద ఎక్కుపెట్టిన తూటా. వంగపండు పాట పెత్తందారుల పక్కలో బల్లెం. వంగపండు గీతం బడాబాబుల ఆగడాలకు ముకుతాడు వేసే కళ్లెం. బుగతలకు, బుగతల దాష్టీకాలకు అడ్డుకట్ట వేసే చైతన్యపు గొళ్లెం వంగపండు గీతం. అణగారిన వర్గాల ఆశల పూతోట వంగపండు పాట. అమాయకుల అన్నార్తుల, ఆకలి ఆక్రందనల పొలికేక వంగపండుపాట. అన్యాయాల అక్రమాలను ఎదిరించే అగ్నికణాల ఆట. అరుణోదయపు మేలుకొలుపుల తేట వంగపండుపాట. వృధార్తదృశ్యాల, యధార్థ చిత్రాల రణగొణధ్వనుల రుణాన్నినాదం వంగపండు గీతం. బీదా సాదలకు, తాడిత పీడితులకు, ఆసరాగా నిలిచే నిలువెత్తు ఊతం వంగపండు గీతం. వంగపండు పాటలలో పల్లె పట్టులలో కనిపించే సాదాసీదా ఉపమానాలు ఊసులాడుతాయి. మామూలు మాటలే మహా ఆయుధాలవుతాయి. మహాశక్తులవుతాయి. వంగపండు పాటలు ప్రజలను ఊగిస్తాయి ఉవ్వెత్తున ఎగసిపడేలా చేస్తాయి. వంగపండు పాటలలో మట్టి సుగంధం అంటుకున్న



నేడు వంగపండు వర్ధంతి

అందం ఉంటుంది. మానవతా చందనం కనిపిస్తుంది. మట్టి పోరల్లో దాగుండే పోరాట పటిమ ఊరుతుంది. ఉరుకుతుంది. వంగపండు గీతాలు జనాలను కలకత్తా కాళికలుగా మారుస్తాయి. మరో ప్రపంచపు మహా ద్వారాలను తెరిపిస్తాయి. అమాయకపు జనుల గుండెల్లో వెలుగు రవ్వల వెలుతురు దివ్వెలు వెలిగిస్తాయి. వంగపండు గీతాలలో సామాన్యుల ఆక్రందనలు వినిపిస్తాయి. అవ్యక్తమైన అనురాగం కనిపిస్తుంది. ఎలుగెత్తిన నెత్తుటి ఎర్రదనపు పోకడ అగుపిస్తుంది. అలుపెరుగని పోరాటం ధ్వనిస్తుంది. వంగపండు పాటలలో విగత జీవులు కూడా విప్లవానికి ప్రతీకలవుతాయి. వంగపండు గీతాలలో నిశానీలు సైతం నిప్పులు చెలగే అగ్ని రవ్వలవుతారు. అగ్ని చిందులవుతారు. వంగపండు గీతాలు ప్రతి వారినీ శివమెత్తే సివంగిలుగా మారుస్తాయి. జాలు దులిపి దుమ్ము దులిపేలా చేస్తాయి. కత్తులు దులపరించే చిలుకలు, శంఖ మూదే చెవుల పిల్లులు, బడితెలు పట్టిన మిడతలు, పులుల్ని వేటాడే మేకలు, పాముని వెంటాడే ఎలకలు, తుపాకి పట్టిన తూరీగలు, గద్దెను తన్నే గేతులు వంగపండు గీతాలలో దర్శనమిస్తాయి. కంపెనీ కూత కారుగేదె అరిచే అరుపులా వంగపండుకి వినిపిస్తుంది. ఎన్నాళ్ల నుంచో తిండిలేని వ్యక్తి వంగపండు కళ్లకు ఎండు తొక్కలా అనిపిస్తాడు. తెగబలిసిన దున్నపోతుల్లా భూస్వాములు అగుపిస్తారు. కూలన్నల నాలన్నల సంఘం పెట్టి, దొరల సంగతేంటో చూద్దాం అనే నిఖార్సైన ధైర్యం వంగపండుది. వీరుని చావుని చూసి ఎర్రని సూర్యుడేమో నల్లగా మారేడని, చంపబడ్డ వీరుని రక్తం తుల్లి, చంద్రుడేమో ఎర్రగా అయ్యేడని అనగలిగే అచ్చమైన కవిత్వం వంగపండుది. మడిలోని బెడ్డలన్నీ మా నెత్తుటి గెడ్డలు, ఆరిన బుడ్డీలాగ గుడ్డోడైపోయేడు. నరం నరం తీగ చేసి కరంటెలుగు తెచ్చినోడ, కిర్సనూనె లైనుకాడ కర్సుకు పడి సత్తన్నవ అని అనగలగటం వంగపండుకే సాధ్యం. ఉత్తరాంధ్ర మాండలీకం పాటకు వంగపండు ఓ ఐకాన్. ప్రతి అంశం మీద స్పందించి పాటలు కట్టేరు వంగపండు. గళం విప్పి కదం తొక్కేరు. కాలికి గజ్జెలు కట్టి, నల్లని గొంగళి భుజం మీద వేసుకుని, కదులుతూ, రివ్వున చెంగున ఎగురుతూ ఎన్నెన్నో ప్రదర్శనలిచ్చేరు. భూస్వాముల గుండెల్లో పాటల గుళ్లు కురిపించేరు. ఎందరికో స్ఫూర్తి వంతమయ్యేరు. మహాకవి శ్రీశ్రీ చేత అసలైన 'ప్రజాకవి' అని పిలిపించుకున్నారు. ఉత్తరాంధ్ర జానపద వాగ్గేయకారుడని అందరి చేతా అనిపించుకున్నారు. ప్రజాకవి గద్దరుతో కలిసి జననాట్యమండలి స్థాపించి ప్రదర్శన లిచ్చేరు. సిక్కోలు యుద్ధం, భూమి భాగోతం, కంపెనీ భాగోతం లాంటి రూపకాలు రాసేరు. 'ఏం పిల్లడో ఎల్దు మొస్తవ' 'ఓడ నువ్వెళ్లి పోకే' యంత్రమెట్టా నడుస్తు ఉందంటే' పాటలు వంగపండుకి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. సినిమాలకు ముప్పైకి పైగా పాటలు రాసేరు. పాడేరు. కొన్ని సినిమాల్లో నటించేరు కూడా. కత్తిమొనకు ఉండే చురుకుదనం వంగపండు పాటలలో ఉంటుంది. విషయ లోతులను స్పృశించే గంభీరత్వమూ ఉంటుంది. ఇతర భాషలలోనికి వంగపండు గీతాలు అనువాదం అయ్యేయి. పురస్కారాలు కూడా అందుకున్నారు. వెరసి ప్రజాపాటకు మారుపేరు మరో పేరు వంగపండు. పూర్తిపేరు వంగపండు ప్రసాదరావు. పార్వతీపురం దగ్గర్లోని పెదబొండపల్లి గ్రామంలో జగన్నాధం, చినతల్లి దంపతులకు 1943లో వంగపండు జన్మించేరు. కలకాలం నిలిచిపోయే జనంపాటై 2020 ఆగస్టు నాలుగున పెదబొండపల్లెలో కళామతల్లి ఒడిలో కలిసిపోయేరు. ●

# నేడు వర్సిటీలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు3, ప్రభాతవార్త: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ పేరుతో గురువారం నాగార్జున యూనివర్సిటీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ డాక్టర్ వై.అశోక్‌కుమార్ తెలిపారు. ఉదయం 9.30గం॥లకు న్యూఢిల్లీలోని అంబేద క్రర్ ఫౌండేషన్ కార్యాలయం నుంచి ఫౌండేషన్ డైరెక్టర్ ప్రత్యక్ష ప్రసారం ద్వారా సందేశం ఇస్తారన్నారు. అనంతరం వర్సిటీ విద్యార్థులకు 'నో సే టు డ్రగ్' అంశంపై క్విజ్, డిబేట్, గ్రూప్ యాక్టివిటీ' నిర్వహిస్తున్నట్లు ఆచార్య అశోక్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్, గౌరవ అతిధులుగా రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణలు పాల్గొంటారని పేర్కొన్నారు.

# సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు,ఆగస్టు 3, ప్రభాతవార్తః సైబర్ నేరగాళ్లపట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అరిఫ్ హఫీజ్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం 'అరచేతిలో సైబర్ ముప్పు... కలగాలి మీకు కనువిప్పు' అనే గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల వలలో చిక్కుకున్న వ్యక్తులు వెంటనే సైబర్ క్రైమ్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ముఖ్యంగా లోన్‌యాప్స్ విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.



ఫేసుబుక్, వాట్సప్, ఇన్‌స్టా గ్రామ్ తదితర యాప్‌లలో ఎవరైనా తెలిసిన వారి అకౌంట్ల పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి డబ్బులు అడుగుతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయన్నారు. ఎవరైనా సైబర్ క్రైం బారినపడితే వెంటనే 8688831520 అనే నెంబరుకు సంప్రదించాలని ఎస్పీ కోరారు. ఈ సైబర్ నేరాలపై జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలకు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ సుప్రజ(అడ్మిన్), ఏఎస్పీ క్రైమ్స్ శ్రీనివాసరావు, డీఏఆర్ ఏఎస్పీ కె.కోటేశ్వరరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ నరసింహారావు పాల్గొన్నారు.

# వృద్ధుడు దారుణ హత్య

గుంటూరు క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్తః గుంటూరు నగర శివారు నగరంపాలెం స్టేషన్ పరిధిలో బుధవారం సయ్యద్ మాసుమ్(72) అనే వృద్ధుడు దారుణ హత్యకు గురైనాడు.ఇతను భార్య తానీషాతో కలసి వెంకటప్పయ్యకాలనీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నాడు. అంగవైకల్యంతో ఉన్న ఇతను ప్రభుత్వ పింఛన్‌తో పాటుగా యాచించుకొంటూ కుటుంబాన్ని పోషిస్తూఉంటాడు. ఉదయం 4 గంటల సమయంలో ఇతను లక్ష్మీనగర్‌లో(జోసఫ్‌నగర్) రోడ్డుపై రక్తపు మడుగులో పడిఉండగా స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అలాగే 108కి ఫోన్ చేయడంతో వాహన సిబ్బంది అక్కడకు వచ్చి అతన్ని పరీక్షించి మృతి చెందినట్లుగా నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే సీఐ హైమారావు సంఘటనాస్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. వృద్ధుని హత్యకు కుటుంబ కలహాలా? లేక ఆస్తి వివాదమా? ఏదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేపట్టారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ

# యార్డుకు 27వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, ఆగష్టు3,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 27,627 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 26,641 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 7,230 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 25,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.18,000నుంచి 19,500 వరకు, 273 నంబర్ రకం రూ.17,000 నుంచి రూ.21,000 వరకు, 341 నంబర్ రకం రూ.11,500 నుంచి 27,500 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.14,500 నుంచి 26,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.11,500 వరకు ధరపలికింది.

# ఉర్దూ పాఠశాలలో ఉర్దూ డిఐ తనిఖీ



గుంటూరు విద్య, ఆగష్టు 3, ప్రభాతవార్త : ఫిరంగిపురం మండలం మెరికపూడి గ్రామంలోని మండల పరిషత్ ఉర్దూ ప్రాధమిక పాఠశాలను ఉర్దూ డిఐ ఎం.డి. ఖాశీం తనిఖీచేశారు.ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల సామర్థాలు పరీక్షించారు."లెర్న్ ఏ వర్డ్ ఏ డే" కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యార్థులకు నేర్పించిన ఆంగ్లపదాలను పరిశీలించారు.ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఉర్దూ మాధ్యమంలోనే బోధించాలని,స్వాతంత్ర్య సిద్ధించి మన దేశానికి 75సంవత్సరాలు అయిన సందర్భంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా దేశభక్తి గీతాలు పాడించాలని,స్వాతంత్ర్య సమరయోధుల జీవితగాధలను పిల్లలకు తెలపాలని,భారతదేశం లౌకిక వాదానికి కట్టుబడి ఉన్న దేశమని విద్యార్థులకు అవగాహన కల్పించాలని తదితర విద్యాశాఖ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ నాగుల్‌మీరా,నందూరి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

గుంటూరు కల్చరల్, ఆగష్టు 3, ప్రభాతవార్త : బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ద్వారా చిరకాలంగా విద్యా,సాంస్కృతిక కళా తదితర రంగాల్లోని ప్రముఖులను గుర్తించి జాతీయస్థాయి పురస్కారాలతో పాటు లక్షలాది రూపాయల నగదు పురస్కారాలతో సత్కరిస్తూ నగరంలో మకుటాయమానంగా సేవలందిస్తున్న బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి "గుంటూరు నగర భోజుడు" అనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని ప్రముఖ సంగీత, సాహిత్య, నృత్య విమర్శకులు,అత్యధిక గ్రామఫోన్ రికార్డులు సేకరించిన ప్రముఖులు విఏకె రంగారావు పేర్కొన్నారు.బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని



శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం పద్మావతి కళావేదికపై బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ వారి "విశిష్ట సేవా పురస్కార ప్రధానోత్సవ సభ" సందర్భంగా విఏకే రంగారావును రెండు లక్షల నగదు,జ్ఞాపిక,సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు.విశిష్ట అతిధులుగా పాల్గొన్న ప్రముఖవైద్యులు,రచయిత డాక్టర్ ఆర్ భార్గవి మాట్లాడుతూ సినీ సాహిత్య రంగాల్లో విఏకే రంగారావు సేవలు గుర్తుంటాయని చెప్పారు.యూనివర్సిటీ ఆఫ్ సిలకానాంధ్ర చైర్ పర్సన్ కూచిపూడి విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ యశోధ ఠాగూర్ మాట్లాడుతూ విఏకే రంగారావు నృత్య విమర్శకుడిగా తమలాంటి వారికి మార్గదర్శకంగా ఉన్నారని సినీ పాటల గ్రామఫోన్ రికార్డులను 55వేలకు పైగా సేకరించడం ఆయనలోని ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి మాట్లాడుతూ వివిధ రంగాల ప్రముఖులను ఫౌండేషన్ ద్వారా గుర్తించి గౌరవించడం ద్వారా రేపతి తరానికి ఆదర్శంగా ఉంటాయని భావిస్తున్నట్లు తెలియజేశారు.ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య జ్యోతిప్రజ్వలన గావించి ప్రారంభించగా సభకు వివా-విబిఐటి బుక్ పబ్లిక్ డిపార్ట్‌మెంట్ నిరా్వహకులు మోదుగుల రవికృష్ణ అధ్యక్షత వహించారు.కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు,కళాభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



గుంటూరు వార్త





బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కాకాని వెంకటరత్నం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, చిత్రంలో జెసి రాజకుమారి, ఎమ్మెల్యేలు మద్దాళిగిరి, కిలారి రోశయ్య, డిఆర్వో చంద్రశేఖర్‌రరావు తదితరులు



'ఆజాదీ కా అమృత్' మహోత్సవంలో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో స్వాతంత్ర్యయోధుడు కాకాని వెంకటరత్నం జయంతి సభలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ సమావేశానికి గుంటూరు కలెక్టరేట్ నుంచి హాజరైన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,ఎమ్మెల్యేలు తదితరులు

# 'జగనన్నతోడు' ద్వారా అర్హులకు రూ.146.49 కోట్ల లబ్ధి

## -కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు, ఆగస్టు 3, ప్రభాతవార్తప్రతినిధి: జగనన్న తోడు 5వ విడత రుణ మంజూరులో భాగంగా జిల్లాలో 21,354 మంది లబ్దిదారులకు రూ.21.3 కోట్లు రుణం అందించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌ఎడ్డి వర్చువల్ విధానంలో 5వ విడత జగనన్న తోడు క్రింద లబ్దిదారుల బ్యాంక ఖాతాలకు నగదును బటన్ నొక్కి జమ చేసే కార్యక్రమం జరిగింది. అనంతరం కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, జగనన్నతోడు 5వ విడతలో భాగంగా జిల్లాలో 21, 345 మంది లబ్దిదారులక ఒక్కొక్కరికి పది వేల రూపాయల వంతున రూ.21.34 కోట్లు బటన్ నొక్కి సిఎం నిధులు విడుదల చేయటం జరిగిందన్నారు.. వీరందర నిరుపేదలైన చిరువ్యాపారులు, హస్త కళాకారులు,సంప్రదాయ చేతివృత్తులు చేసుకుని జీవించేవారన్నారు.. ఉమ్మడి గుంటూరుజిల్లాలో 2019-20 నవంబర్‌లో మొదటి విడత కింద 51,413 మంది లబ్దిదారులకు, రూ.51.41 కోట్లు రుణం మంజూరు చేయటం జరిగిందన్నారు.. రెండో విడత కింద 2020-21 లో 28,463 మంది లబ్దిదారులకు రూ.2 8.46 కోట్లు, మూడవ విడతలో ఒకటి, రెండు విడదల ద్వారా అందించిన రుణాలు సక్రమంగా చెల్లించిన 47,750 మంది లబ్దిదారులకు 113.08 లక్షలు వడ్డీ రాయితీ కింద వారి ఖాతాలకు జమ చేయటం జరిగిందన్నారు. 2021-22 నాల్గవ విడతలో 45,281 మంది లబ్దిదారులకు 45.28 కోట్ల రుణం మంజూరు చేయటం జరిగిందన్నారు. ఈ 5విడతలకు సంబంధించి మొత్తంగా 1,46,502 మంది లబ్దిదారులకు రూ.146.49 కోట్ల లబ్ది అందించటం జరిగిందన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ హెనీ కత్తెర క్రిస్టినా, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.రాంబాబు, డిఆర్డీవో పి.డి హరిహరనాద్, విభిన్న ప్రతిభావంతులు, కృష్ణబలిజ, పూసల సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.భవాని మణికంఠ, సీనియర్ సిటిజన్స్ సహాయ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ చైర్‌పర్సన్ అనురాధ, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పింగళి వెంకయ్య జయంత్యుత్సవం

గుంటూరు విద్య, ఆగస్ట 3, ప్రభాతవార్త : స్థానిక రైలుపేటలోని కన్న ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్వాతం త్ర్య సమర యోధుడు, త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జయంతోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కనా మాస్టారు మాట్లాడుతూ త్రివర్ణ పతకాం యొక్క విశిష్టతను ఆ పతాక రూపకర్త అయిన పింగళి వెంకయ్య గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించాలి

గుంటూరు మెడికల్, ఆగష్టు 3, ప్రభాతవార్త : రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు కృషిచేయాలని ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ చైర్మన్ ఎం.వేణుగోపాలరెడ్డి అన్నారు.ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం బుధవారం జిజిహెచ్‌లోని శుశ్రుత హాల్లో జరిగింది.ఆస్ప త్రి అజెండా



అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఆయన ఆదేశించారు.ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న సేవలు,నిధులు వ్యయంపై శ్రద్ధ తీసుకోవాలి,ఆస్పత్రిలో కొద్ది మొత్తంలో నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించే విధంగా కృషిచేస్తాను.ఆస్పత్రిలోని సమస్యలను తనదృష్టికి తీసుకొని రావాలి,ఆరోగ్య విషయంలో అశ్రద్ధ చూపొద్దు,వివిధ విభాగాల హెచ్‌ఓడి లతో వారానికోకసారి సమావేశాన్ని నిర్వహిస్తే సమస్యలు పెద్దగా ఉండవని ఆయన సూచించారు.న్యూరాలజి విభాగంలో ఈఈజి మిషన్ రిపేర్ కోసం వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆయన ఆదేశించారు.చిన్నచిన్న మరమ్మత్తులు ఉంటే వాటిని అశ్రద్ధ పెట్టవద్దు.ఆస్పత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొండి.ప్రతిరోజు మానిటరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ విషయంపై తాను మానిటరింగ్ చేస్తాను.ఎవరైనా అశ్రద్ధ చూపిస్తే సహించను,బ్లడ్‌క్యాంపులను ఎక్కువగా ఏర్పాటు జరిగే విధంగా చర్యలు తీసుకుంటాము.ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేవిధంగా ప్రతిపాదనను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.క్యాన్సర్ రోగుల కోసం మందులను అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు.రోగులకోసం ఉపయోగించే ట్రాలీల గురించి ఆరా తీశారు.రోగులకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వైద్యులకు అవసరమైన బాత్రూమ్స్ ఏర్పాటుకోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి.లిఫ్ట్,సిటిస్కాన్,ఏసి,నిర్వహన ప్రైవేట్ ఏజెన్సీలకు చెల్లించాలి్సన బకాయిలు లేకుండా చూడాలన్నారు.అవసరమైతే వేరే బడ్జెట్ ద్వారా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈసారి హెచ్‌డిఎస్ సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు.

# ఏపి ఎస్ఆర్‌ఎంలో....ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ జాతీయ సదస్సు

మంగళగిరి, ఆగస్టు 3, ప్రభాతవార్త : ప్రతిష్టాత్మకమైన ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ 88వ వార్షిక జాతీయ సదస్సుల నిర్వహణకు ఏపి ఎస్ఆర్‌ఎం వేదిక కానుంది.దాదాపు 21సంవత్సరాల తర్వాత సదస్సు నిర్వహణ బాధ్యతలు తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు లభించాయి.ఈ అవకాశాన్ని ఏపి ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీ అందిపుచ్చుకుంది.దీంతో నవంబర్ 4నుంచి 3రోజుల పాటు జాతీయ సదస్సుల నిర్వహణకు ఎస్ఆర్‌ఎం యూనివర్సిటీ సమాయత్తమవుతోంది.ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బెంగళూర్ తొలి వార్షిక సమావేశం 1934లో సర్ సి.వి.రామన్ అధ్యక్షతన

## --నవంబర్ 4నుంచి 3రోజులు
## --300మందికి పైగా హాజరుకానున్న సైంటిస్టులు

జరిగింది.దేశవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలను ఒకే వేదికపైకి ఆహ్వానించి వారందరి సలహాలు,సూచనలతో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంతోపాటు ఆయా సూచనలు,వాటి ప్రయోజనాలను వర్ధమాన సైంటిస్టులకు చేరవేయడం సదస్సు ప్రధాన ఉద్దేశ్యం,ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ తరువాత దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదస్సు ఇదే.మంగళవారం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య నారాయణరావు అకాడమీ వార్షిక సమావేశపు వివరాలను వెల్లడించారు.సుమారు 300మందికి పైగా శాస్త్రవేత్తలు,శా స్త్ర సాంకేతిక రంగ నిపుణులు సదస్సుకు హాజరవుతారని పేర్కొన్నారు.శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నూతన ఆవిష్కరణల గురించి నిష్ణాతులైన శాస్త్రవేత్తల ఉపన్యాసాలు,చర్చా కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ సందర్భంగా ప్యానల్ డిష్కషన్స్,ఫెలోస్ లెక్చర్స్ ఉంటాయని,ఇస్రో,డిఆర్‌డిఓ సహకారంతో గ్రామీణ విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా రక్షణ రంగ మిసైల్ ప్రదర్శన నిర్వహించనున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా విద్యార్థులకు జాతీయస్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ను నిర్వహించి విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయనున్నామని వివరించారు.

# బి.యిడి ఫెయిలైన వారికి వన్‌టైం అవకాశం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు3, ప్రభాతవార్త: బి.యిడి కోర్సు చేసి ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు మరొక అవకాశం వర్సిటీ కల్పించింది. కోర్సులో ఏదైనా సబ్జెక్ట్ ఫెయిలైన వారికి మళ్ళీ ఆ సబ్జెక్ట్ పూర్తి చేసుకునేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసింది. వర్సిటీ నిర్ణయించిన ఫీజును చెల్లించి విద్యార్థులు పరీక్షలు రాసుకోవచ్చు. వన్‌టైం ఆపర్చునిటీ ద్వారా కోర్సులో ఉత్తీర్ణత కాని సబ్జెక్టులకు ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులు ఫీజు చెల్లించాలి. ఫీజు వివరాలు, పరీక్షల సమాచారం యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చు.

**బియిడి 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల**

వర్సిటీ పరిధిలో బి.యిడి కోర్సు 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను సిఇ బి.నరసారెడ్డి బుధవారం విడుదల చేశారు. రెగ్యులర్, సప్లమెంటరీ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అర్హులైన విద్యార్థులు ఈనెల 16వ తేదీలోగా ఫీజు చెల్లించాలని, రూ.100 అపరాద ఫీజుతో 18వ తేదీలోగా ఫీజులు చెల్లించి 22వ తేదీలోగా వర్సిటీకి అందేలా పంపాలన్నారు. థియరీ పరీక్షలు సెప్టెంబరు 9వ తేదీ నుంచి నిర్వహిస్తామని సిఇ తెలిపారు.

**వర్సిటీ స్నాతకోత్సవం వాయిదా!**

వర్సిటీ ఈనెల 8వ తేదీన నిర్వహించాల్సిన స్నాతకోత్సవం అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. స్నాతకోత్సవం నిర వ్రహించే తేదీని అధికారులు అధికారికంగా త్వరలో ప్రకటించనున్నారు.

## ఓటర్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి



తెనాలి, ఆగస్టు 3, ప్రభాతవార్త: స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల నేతలతో తహాశీల్దార్ కె రవిబాబు సమావేశమయ్యారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, 17 సంవత్సరాలు నిండిన వారు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈ దిశగా రాజకీయ పార్టీలు ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



కర్లపాలెం, ఆగస్టు3, ప్రభాతవార్త: మండలంలో ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అమలుచేస్తున్న నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయితిరాజ్ డీఈ రామారావు తెలిపారు. కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో రెండవ విడత నాడు నేడు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రామారావు మాట్లాడుతూ రెండో విడత నాడు నేడు లో భాగంగా గణపవరం హైస్కూల్‌కు మొత్తం రూ.63 లక్షలు మంజూరయ్యాయన్నారు. దీనిలో భాగంగా బాలికల టాయిలెట్స్ నిర్మాణం మొదలు పెట్టారని, వాటిని త్వరగా పూర్తిచేసి కిచెన్ ఇతరపనులు త్వరగాపూర్తి చేయాలన్నారు. అనంతరం పనుల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈ ప్రశన్నకుమారి, జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, స్కూల్ కమిటి చైర్మన్ కాగిత మోజెస్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఆర్‌డిఓ, డిఎస్పీ కార్యాలయాల ఏర్పాటు

రేపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటు చేసిన బాపట్ల జిల్లా పరిధిలో రేపల్లె, వేమూరు నియోజకవర్గాలకు కలిపి రేపల్లె



ఆర్‌డిఓ, డిఎస్పీ కార్యాలయాలను పరిశీలిస్తున్న తహాశీల్ధార్, పోలీస్ అధికారులు

రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో ఆర్‌డిఓ, డిఎస్పీ కార్యాలయాల ఏర్పాటుకు భవనాలను పరిశీలన చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఆర్‌డిఓను నియమించింది. త్వరలో రెండు కార్యాలయాలు ప్రారంభమవుతాయని తహాశీల్ధార్ తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు సహాయం

నిజాంపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త: అగ్ని ప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం శాఖ సహాయం చేయటం అభినందనీయమని తహాశీల్ధార్ ఎం శిరీష అన్నారు. బుధవారం స్థానిక తహాశీల్ధార్ కార్యాలయంలో నిజాంపట్నం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమకూర్చిన గ్యాస్ పొయ్యి, బక్కెట్లు, మగ్గు, చీరలు, లుంగీ, టవలు, షర్టు ఒక వారానికి సరిపడా నిత్యావసర వస్తువులను అగ్నిప్రమాద బాధితులైన అం డ్రాజు శ్రీనివాసరావు భార్య అంకలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నంశాఖ చైర్మన్ కె గౌరీశంకర్, కె బాబ్జి పాల్గొన్నారు.



## పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టాలి

తెనాలి, ఆగస్టు 3, ప్రభాతవార్త: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఏర్పాటుచేసి చట్ట బద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్‌నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహాశీల్ధార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలేనిరాహారదీక్షలు బుధవారం 3వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నిర్వహించిన దీక్షా కార్యాక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ డి కిషోర్‌మాదిగ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చిలకా కిరణ్‌మాదిగ, జగదీష్, భానుప్రకాష్, శశి, జాన్‌పాల్, పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

తెనాలి, ఆగస్టు 3, ప్రభాతవార్త: స్థానిక పాండురంగపేటలో చిన్మయ మిషన్‌నందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ



కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చిన్మయ మిషన్ సువీరనంద స్వామిజి పాల్గొని తెనాలి పట్టణ, పరిసర ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నగదు పారితోషకం అందజేశారు. ప్రతి ఏటా చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న నగదు బహుమతిని, సేవా కార్యక్రమాలను వెల్లడించారు. కార్యక్రమంలో సేవానందస్వామిజి, అలపర్తి నాగరత్నమ్మ, కావూరి శివకుమారి, తదితరులున్నారు.

## నియోజక వర్గ బీసీసెల్ అధ్యక్షునిగా బట్టు



భట్టిప్రోలు, ఆగస్టు 3, ప్రభాతవార్త : వేమూరు నియోజక వర్గ బీసీసెల్ అధ్యక్షునిగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన బట్టు మల్లిఖార్జునరావును నియమిస్తూ మాజీ మంత్రి నక్కా ఆనందబాబు నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈసందర్భంగా బుధవారం బట్టు, పలువురు మండల నాయకులు ఆనందబాబును కలసి కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో రాయన ప్రసాదరావు, కనపర్తి సుందరరావు, దీపాల ప్రసాదు, జొన్నాదుల రెడ్డియ్య తదితరులున్నారు.

## జగనన్న తోడు నగదును సద్వినియోగపర్చుకోవాలి

భట్టిప్రోలు, ఆగస్టు 3, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేద మహిళలకు అందిస్తున్న జగనన్న తోడు పథకం నగదును సద్వినియోగపర్చుకోవాలని ఎంపీపీ దావూరి వెంకటలలితమల్లేశ్వరరావు అన్నారు. సిఎం బుధవారం చిరువ్యాపారులకు పదివేలు వడ్డీలేని రుణం విడుదల చేసిన సందర్భంగా స్థానిక రైతు భరోసా కేంద్రంలో లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సుకు ఎపిఎం కె. శోభన్ అధ్యక్షత వహించారు. జడ్‌పిటిసి ఉదయభాస్కరి, సర్పంచ్ ధారా రవికిరణ్మయిలు మాట్లాడుతూ అవసరాన్నిబట్టి బయట వ్యక్తులవద్ద రుణం తీసుకుంటే 3 నుంచి 5 రూపాయిల వరకు వడ్డీ గుంజుతున్నారని, ఆ ఇబ్బందులు లేకుండా జగనన్న మన ఆడపడుచులకు వడ్డీలేని రుణాలు అందించి ఆదుకుంటున్నారన్నారు. ఈ పైకంతో బట్టల వ్యాపారం, చిరువ్యాపారాలు చేసుకుని లబ్ధిపొందాలన్నారు. ఎపిఎం మాట్లాడుతూ మండల పరిధిలో 552 మందికి మంజూరు కాగా భట్టిప్రోలు పంచాయితీలో 116 మంది లబ్ధిపొందారన్నారు. అనంతరం సిఎం ప్రసంగాన్ని లైవ్‌టెలికాస్ట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నాగమల్లేశ్వరరావు, చన్నయ్య, బాలాజీ, సిసి ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాది కా అమృత మహోత్సవ్ ఘనంగా నిర్వహించాలి

### - తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్

పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్రమోడి పిలుపు మేరకు ఆజాది కా అమృత మహోత్సవ్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ మందిరంలో జరుగుతున్న రంగులు వేసే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జాతిపిత మహాత్మాగాంధీ



గాంధీ మందిరాన్ని సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించిన తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్ తదితరులు

స్వాతంత్ర్య పోరాటం చేసే రోజుల్లో పొన్నూరు ప్రాంతాన్ని సందర్శించారు. అందులో భాగంగా ఆయన జ్ఞాపకార్థం తహశీల్దార్ కార్యాలయం ఎదుట గాంధీ మందిరాన్ని నిర్మాణం చేసి, అందులో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. వెదురుపర్తి లక్ష్మణమూర్తి కుమారుడు చినయాచారి 1955వ సంవత్సరంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని అందజేసి దాతృత్వాన్ని, జాతిపిత మహాత్మాగాంధీపై ఉన్న గౌరవాన్ని చాటుకొన్నారు. ఆ తర్వాత 2 అక్టోబరు 1980వ సంవత్సరంలో బులియన్ జూయలరీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబూసాహెబ్ గాంధీ మండపానికి ప్రాకారం, ఇనుపగేట్లు అందజేసి దాతృత్వాన్ని చాటుకొన్నారు. ఆ తర్వాత కొంతమంది దాతలు గాంధీ మందిరానికి రంగులు వేయించడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. పొన్నూరు తహశీల్దార్‌గా నూతనంగా విధులు చేపట్టిన ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్ గాంధీ మందిరాన్ని సందర్శించి ప్రస్తుతం ఆజాది కా అమృత మహోత్సవ్ సందర్భంగా రంగులు వేయించే బాధ్యతను తీసుకొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కేదార్నాధ్ మాట్లాడుతూ తాను జాతిపిత మహాత్మాగాంధీ జీవిత చరిత్ర, ఆత్మకథను చదివానని, గాంధీ మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఆంగ్లేయుల చెర నుంచి భారతీయులకు విముక్తి కలిగించిన మహాత్మాగాంధీ జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ చదవాలని, ఆయన జీవితాన్ని ఆదర్శనీయంగా తీసుకోవాలని కోరారు. మహాత్మాగాంధీ నడిపిన స్వాతంత్ర్య పోరాటం, ఆయన జీవితం, సమాజసేవ తనను ఎంతగానో ఆకర్షించాయన్నారు. అందుకే ఆ మహనీయుని మందిరాన్ని సర్వాగ సుందరంగా తీర్చిదిద్దాలనే ఉత్సాహంతో ఆజాది కా అమృత మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు.

## సచివాలయాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

### - మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రతి సచివాయాలన్ని ఆదర్శవంతమైన సచివాలయాలుగా తీర్చిదిద్దడంలలో సిబ్బంది ప్రత్యే దృష్టి సారించాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో సచివాలయాల ప్లానింగ్, అడ్మిన్ల సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు.





మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ తదితరులు

సచివాలయాల్లో అందించే సేవలకు సంబంధించిన ఫ్లెక్సీలు, బోర్డులు అందుబాటులో ఉంచాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఏ సమయంలో ఏ సచివాయానికి వచ్చినా సచివాలయాల సేవలు పూరి స్థాయిలో అందించాలన్నారు. ఎపి టిడ్కో, గృహనిర్మాణ పథకం కింద పత్రాలు పొందిన లబ్దిదారుల వివరాలను మరొకసారి సక్రమంగా సరిచూడాలని ఆదేశించారు. పట్టాలు పొందిన లబ్దిదారులు ఎవరైనా మరణించి ఉన్నట్లయితే వారికి సంబంధించిన పట్టాదారుకు సంబంధించిన నామిని వివరాలను కూడా సరిచూడాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు 3గంటల నుంచి 5గంటల వరకు స్పందన కార్యక్రమాని ్ని నిర్వహించాలన్నారు. సమయపాలన పాటించాలని, యూనిఫాం విధిగా ధరించాలని సూచించారు. సమావేశంలో మునిసిపల్ మేనేజర్ తిరుమలశెట్టి వెంకట్రావు, పట్టణ ప్రణాళికాధికారి ఎ.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

తెనాలి, ఆగస్టు 3, ప్రభాతవార్త:

వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అర్హులైన అయిదుగురు లబ్దిదారులకు రూ.4,53,000ల చెక్కులను ఎమ్మెల్యే



బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

అన్నాబత్తుని శివకుమార్ అందజేశారు. స్థానిక గంగానమ్మపేటలోని వైసిపి కార్యాలయంలో బుధవారం నియోజకవర్గంలోని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ కాలేదా నశీం, వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరి, కౌన్సిలర్ అన్నాబత్తుని పద్మజ, కాశి దేవసహాయం, మల్లెబోయిన రాము, హరిదాసు గౌరి, తదితరులున్నారు.

# ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తా

## అంబరాన్నంటిన జనహృదయ నేత డిప్యూటీ స్పీకర్ కోనా జన్మదిన వేడుకలు

బాపట్ల, ఆగస్టు3 ప్రభాతవార్త : నూతనంగా ఏర్పడిన బాపట్లజిల్లా ను అభివృద్ధి చేయడమే కాకుండా బాపట్ల నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సంక్షేమం కోసం తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తెలిపారు. శాసన సభ్యుడు, డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి జన్మధిన వేడుకలను బుధవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. జన హృదయ నేత ఎమ్మెల్యే కోనా రఘుపతి జన్మదినోత్సవం సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, వివిద ఆసోసియేషన్ సభ్యులు, అదిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు



డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతిని గజ మాలతో సన్మానిస్తున్న ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారులు బాబుల్‌రెడ్డి, అంజనేయరెడ్డి

తెలిపారు. ఆయన స్వగృహంలో అభిమానుల మద్య బారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయటమే లక్ష్యంగా తాను పనిచేస్తున్నానన్నారు. బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బావితరాలకు కానుకగా అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తన తండ్రి ఆశయాలు, లక్ష్యాలను నేరవేర్చడానికే తాను రాజకీయాలల్లోకి వచ్చానని ఆయన తెలిపారు. తన తండ్రి అనాడే బాపట్ల ను విద్యాకేంద్రానికి పునాదులు వేశారని ఆయన అశయానికి అనుగునంగా నేడు బాపట్లలో అనేక కళాశాలలు ఏర్పడ్డాయన్నారు. అంతేకాక కోనా ప్రభాకరరావు అశయాలకు అనుగునంగా నేడు బాపట ్లలో 500 పడకల వైద్యశాల, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను నిర్మాణం జరుగుతుందన్నారు. అంతే కాకుండా జిల్లా కేంద్రమైన బాపట్ల పట్టణ అభివృద్ధికి అందరి సహాకారంతో రోడ్ల విస్తరణ చేయడం జరిగిందన్నారు. భావపురి ఇలవేల్పు అయిన భావన్నారాయణస్వామి దేవాలయా పున:నిర్మాణానికి, రథశాల ఏరా ్పటుకు పురావస్తుశాఖ అధికారులతో మాట్లాడి నిధలు మంజూరు చేయించి దేవాలయాన్ని అభివృద్ధి చేశామన్నారు..గొప్ప పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోవడానికి సూర్యలంక సముద్రతీరం అభివృద్ధికి కేంద్ర మంత్రులతో చర్చించి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేశానన్నారు. బాపట్లలో త్వరలో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కూడా అనుమతులు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నివేశన స్థలాలు లేని నిరుపేదలకు నివేశన స్థలాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తో స్వయంగా మాట్లాడి సెంటున్నర భూమిని మంజూరు చేయించటం జరిగిందని ఆయన తెలిపారు..ప్రజాధరణ, నియోజకవర్గ ప్రజలు తనపై చూపుతున్న విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, వైసీపీ



పుట్టినరోజు సందర్భంగా కోనా రఘుపతికి కేక్‌ను తినిపిస్తున్న మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్



కోనా జన్మధినోత్సవం సందర్భంగా పూలమాలతో సన్మానిస్తున్న వైసీపి పట్టణ అద్యక్షులు నరాలశెట్టి ప్రకాషరావు, నాయకులు

నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోనా రఘుపతిని గజమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. అభిమానులు ఎమ్మెల్యే కోనాకు జన్మధిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పోటీ పడ్డారు. అభిమానులు, నాయకులతో ఆయన స్వగృహం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. డిప్యూటీ స్పీకర్ కోనాకు జన్మధిన శుభాకాంక్షలు తెల్పిన వారిలో డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, సిఐలు శ్రీనివాసరెడ్డి, పి.కృష్ణయ్య, ఎస్ఐలు ప్రసాద్, రఫీ, మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్, డీఈ శ్రీనివాసరావు, టిపివో లక్ష్మి. ఎంపిడివో రాధాకృష్ణ, సిడిపివో శైలజ, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల వివిధ శాఖల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు, దొంతిరెడ్డి సీతారామరెడ్డి, కోకి రాఘవరెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, దగ్గుమల్లి జోసఫ్ కేనడి, పెరికల జోసఫ్, నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు సమ్మెట బాబుల్‌రెడి ్డ, అంజనేయ రెడ్డి, కోట్రా లక్ష్మీనారాయణ, ఆర్మీ రవి, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గృహనిర్మాణాలలో పోగ్రెస్ ఉండాలి

### - మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ పివి నారాయణ

పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్, గృహనిర్మాణాల మండల ప్రత్యేకాధికారి పివి నారాయణ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం



జగనన్న కాలనీలకు సంబంధించిన విషయాలపై అధికారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి పివి నారాయణ

ఇంటి నిర్మాణాలకు సంబంధించిన విషయాలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. పట్టణంలో నాలుగు వేల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా ప్రస్తుతం 340గృహాలు వివిధ స్థాయిలలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జగనన్న కాలనీల్లో వర్షపునీరు నిలిచి ఉండడంతో నిర్మాణాలు ఆలస్యం అవుతున్నట్లు గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు వివరించారు. గతంలో ఇంటి నిర్మాణాలకు అక్కడి నీరు ఉపయోగపడకపోవడంతో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ ప్రత్యేక చొరవ తీసుకొని ఇంటి నిర్మాణాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు కోటేశ్వరరావు వివరించారు. వర్షాలు తగ్గుముఖం పడితే వారం, పదిరోజుల్లో ఇంటి నిర్మాణాలు కొంత మేరకు చేపట్టే అవకాశం ఉందని చెప్పారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులున్నారు.

## విద్యార్థుల్లో విద్యాప్రమాణాలు పెంచాలి

పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి యొక్క విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. పట్టణ పరిధి డీవీసి కాలనీలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, విద్యార్థులకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాల ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పథకం పనితీరు పరిశీలించారు. జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుమద్దు, అమ్మఒడి పథకాలు వినియోగంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తన సొంత పిల్లలుగా భావించి చదువుపై మక్కువ పెంచే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు వై.శివ సరిత పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు

పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: మత సామరస్యానికి ప్రతీక అయిన హాజరత్ మొహమ్మద్(స) వారి మనుమలు హాజరత్ ఇమమే హసన్ హాజరత్ ఇమమే హుస్సేన్ వారి త్యాగాలను స్మరిస్తూ జరుగుతున్న వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. జీబిసి రోడ్డులోని పీర్లచావిడిలో పీర్లను వివిధ రకాల పువ్వులతో అందంగ అలంకరించారు. పీర్ల చావిడిలో స్వామి వారికి ఫతేహ ఖాని జరిగింది. ప్రసాదం పంపిణీ చేశారు. పీర్లను దర్శించుకొనేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముజావర్ల కమిటి అధ్యక్షులు మొల్లా కరీమ్, మొల్లా సంధాని, మొల్లా హైదర్, మొల్లా జిలాని, మొల్లా బాషా మొల్లా ఖాజా, కాలేష, మస్తాన్, మత గురువు మొహమ్మద్ బిలాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాలంకరణలో పీర్లు

## కోన రఘుపతికి నాయకుల శుభాకాంక్షలు


పొన్నూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోన రఘుపతి జన్మదినోత్సవం సందర్భంగా పొన్నూరుకు చెందిన పలువురు



నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంచి మనసున్న కోన రఘుపతి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలు మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం ప్రసాదరావు, పట్టణ సమన్వయకర్త నన్నపనేని అంకినీడు ప్రసాద్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ నాజర్, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి దక్కుమళ్ళ రవి, అబ్దుల్లా తదితరులున్నారు.

## కౌన్సిలర్ వృత్తికి వన్నె తెచ్చిన చదలవాడ

రేపల్లె, ఆగస్టు 3, ప్రభాతవార్త: అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తికి మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు హైదరాబాద్ వెళ్ళి మంజూరైన పింఛన్‌ను అందించటం కౌన్సిలర్ వృత్తికే వన్నె తెచ్చారని వార్డు సభు ్యలు కొనియాడారు. 3వ వార్డులో నివాసం ఉంటున్న బెల్లపు సుబ్బయ్య అనే వృద్ధునికి రాష్ట్ర ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్‌ను మంజూరు చేసింది. తొలిసారిగా పెన్షన్‌ను ఇచ్చేందుకు ఇంటికి వెళ్లగా సుబ్బయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స చేయించుకుంటున్నాడని తెలియటంతో కౌన్సిలర్, వాలంటీర్‌లు కలిసి హైదరాబాద్ వెళ్ళి అక్కడ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుబ్బయ్యకు పెన్షన్ అందించారు.



# రూ11లక్షల విలువచేసే 5బుల్లెట్లు, 1 పల్సర్ వాహనం స్వాధీనం
## -ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** పట్టణంలో ద్విచక్రవవాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఆరెస్ట్‌చేసి వారి వద్దనుంచి రూ 11లక్షల విలువచేసే 5బుల్లెట్ వాహనాలు, 1 పల్సర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సిఐ జి రాజేశ్వరరావు బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియచేశారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని సుబ్బయ్యతోటకు చెందిన కనమర్లపూడి వెంకట సాంబశివ సుబ్రహ్మణ్యగోపినాద్ పవన్ గత నెల 29వ తేది రాత్రి 10గంటల సమయంలో తన ఇంటిముందు




మాట్లాడుతున్న పట్టణ సిఐ జి రాజేశ్వరరావు, యస్ఐలు మోహన్,ఫిరోజ్, పట్టుకున్న 5 బుల్లెట్లు, ఒక పల్సర్ వాహనాలతో పట్టణ సిఐ జి రాజేశ్వరరావు, యస్ఐలు

పెట్టిన ఎపి39హెచ్ఇ 9600 బుల్లెట్ మోటార్‌సైకిల్, తన ఇంటిపై పోర్షన్‌లో అద్దెకు ఉంటున్న కొమ్మనబోయిన నాగ అనిల్‌కు చెందిన ఎపి 39జెఎక్స్2468 బుల్లెట్ వాహనం ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకెళ్లారని వారిరువురు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకుని సిఐ రాజేశ్వరరావు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బైకు దొంగతనాలకు పాల్పడుతున్న మాచర్లలోని నెహ్రునగర్‌కు చెందిన మాచర్ల నీవీన్‌బాబు, ఎలియాస్ నవీన్, మాచర్లలోని పాతూరుకు చెందిన చల్లా భవానిశంకర్ ఎలియాస్ శంకర్‌ను అరెస్ట్‌చేశారు. మూడవవ్యక్తి కమ్మకాశి ఎలియాస్ కాశి పరారిలో ఉన్నాడని సిఐ తెలిపారు. ఈ ముద్దాయిలు మాచర్లనుండి బస్‌లలో చిలకలూరిపేట వచ్చి రెండవ ఆట సినిమాకు వెళ్లి సినిమా మద్యలో లేచి బయటకువచ్చి పట్టణంలో తిరుగుతూ అనుకూలంగా ఉన్నచోట చూసుకుని బుల్లెట్ మోటార్‌సైకిళ్లను మాత్రమే హండిల్‌లాక్స్‌ను విరగగొట్టి దొంగతనం చేస్తుంటారని తమ దర్యాప్తులో తేలిందన్నారు. వాటిని తీసుకువెళ్లి తెలంగాణాలో అమ్మివేస్తుంటారన్నారు. వీరివద్దనుంచి 5బుల్లెట్‌వాహనాలు, 1పల్సర్ వాహనాన్ని స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తుకు సహకరించిన పట్టణ యస్ఐలు యం మోహన్, యస్‌కె ఫిరోజ్, కానిస్టేబుళ్ల పి గోవిందరాజు, డి శివశంకర్, డి నారాయణరావు, హోంగార్డు నాగరాజులను సిఐ అభినందించారు. ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా తమ వాహనానికి జిపియస్ పెట్టుకోవాలని కోరారు. లక్షలాది రూపాయిలు విలువచేసే వాహనాలకు రూ3వేలు ఖర్చుచేసి జిపియస్ పెట్టుకుంటే దొంగతనం జరిగినా ఆ వాహనాన్ని వెంటనే పట్టుకోవటానికి అవకాశం ఉంటుందన్నారు. పట్టణంలో 12 పాయింట్లవద్ద 100 సిసి కెమేరాలు ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. వీటిని పట్టణ పోలీస్ స్టేషన్‌నుంచి మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. 15 రోజులలో ఈ సిస్టంను పల్నాడు జిల్లా యస్‌పిచే ప్రారంబించనున్నట్లు సిఐ రాజేశ్వరరావు తెలిపారు. నేరాలు నిరోదించటంకోసమే పట్టణంలో సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాత్రి సమయాలలో వాహనదారులు తమ వాహనాలను జాగ్రత్తగా పార్కింగ్ చేసుకోవాలని తెలియచెప్పారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో కెజె ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలు

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను పట్టణంలోని పండరీపురంలో ఉన్న కెజె ఆసుపత్రిలో చిలకలూరిపేట మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల విశిష్టత గురించి వివరిస్తూ తల్లిపాలు అన్నిపాలకంటే ఎంతో శ్రేష్టమైనవని తెలిపారు. తల్లికి బిడ్డకి అనుభందం ఎక్కువగా ఉంటుందని, తల్లిపాలు తాగటంవలన బిడ్డకు ఎటువంటి వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, క్లబ్ డైరక్టర్లు కందిమళ్ల అంజనాదేవి, రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ

# లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కొల్లా అమర్ ప్రమాణస్వీకారం

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న లయన్ 316 మల్టిబుల్ కౌన్సిల్ ఛైర్మన్ అనీల్‌శెట్ నూతన కార్యవర్గంచేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడిగా డాక్టర్ కొల్లా అమర్, కార్యదర్శిగా చిలకల వెంకట్, కోశాధికారిగా కొత్తమాసు జగన్‌మోహన్‌రావు, లయన్స్ మహిళాక్లబ్ అధ్యక్షురాలిగా పాదర్తి సౌజన్య, కార్యదర్శిగా పొన్నూరు నాగవర్ధిని, కోశాధికారిగా కనకం సులోచనల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జియస్‌టి కోఆర్డినేటర్ కె విజయ్‌చంద్, వెలగా శరత్‌బాబు, మాజీ గవర్నర్ సి బాలస్వామి, సిద్దా వెంకటేశ్వరరావు, కొంజేటి వెంకట నరేష్, ఈదర వెంకటేశ్వరరావు, జి ఆంజనేయులు, నక్కా కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.



# అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామం వద్ద ఆటోబోల్తా
## -10మందికి గాయాలు

**నాదెండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామంవద్ద చిలకలూరిపేట నరసరావుపేట రాష్ట్ర రహదారిపై బుధవారం ఉదయం డౌన్‌బ్రిడ్జివద్ద ఆటో తిరగబడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న 10మంది, చిన్నపిల్లలతో సహ అంతా రోడ్డు ప్రక్కన పడిపోయారు. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న అందరికి గాయాలయ్యాయి. వారిలో జి హరనాద్‌బాబుకు తీవ్రగాయాలవ్వడంతో 108 అంబులెన్స్ అతనిని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అతని పరిస్దితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. నాదెండ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యడవల్లి సచివాలయం తనిఖీ

**చిలకలూరిపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలంలోని యడవల్లి గ్రామంలో ఉన్న సచివాలయాన్ని చిలకలూరిపేట తహసిల్దార్ జి సుజాత బుధవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులన్నింటిని పరిశీలించారు. సచివాలయానికి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని వారిని కోరారు. తహసిల్దార్‌తోపాటు విఆర్ఒ జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.



యడవల్లి సచివాలయాన్ని తనిఖీచేస్తున్న తహసిల్దార్ జి సుజాత

# భవనాసి కాశీవిశ్వనాధ్ ఆర్ధిక సహకారంతో అన్నదాన కార్యక్రమం

**రాజుపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గుంటూరు బాలాజీ హాస్పటల్ అధినేత భవనాసి కాశీ విశ్వనాథ్ లక్ష్మి భవాని కుమార్తె శ్రావణి పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, చిన్నారులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వాహకులు మాట్లాడుతూ అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# గ్రామీణ ప్రాంతాలలో సంపూర్ణ వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో సంపూర్ణ వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలుకు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సంరక్షణ అందించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. సిఎం వై.ఎస్.జగన్ ఆదేశాల మేరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బందిని నియమించి ప్రభుత్వం సేవలందిస్తుందన్నారు. పిహెచ్‌సిలలో పని చేసే ఇద్దరు వైద్యులకు ఆ పరిధిలో ఉన్న సచివాలయాలను కేటాయిస్తారని తెలిపారు. ఒక వైద్యుడు పి.హెచ్.సి.లో ఉంటే మరో వైద్యుడు 104 వాహనంలో గ్రామాలకు వెళ్ళి తనకు కేటాయించిన సచివాలయ పరిధిలో కుటుంబాలకు వైద్యపరీక్షలు అందించాల్సి ఉంటుందన్నారు. ఇలా రోజు మార్చి రోజు ఒక వైద్యుడు పిహెచ్‌సిలోనూ, మరో వైద్యుడు గ్రామాలలోనూ వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. వైద్యులతో పాటు విలేజ్ క్లీనిక్‌లోని నీటి లెవల్, హెల్త్ ప్రొవైడర్, సచివాలయ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, 104 సిబ్బంది వైద్యుని వెంట ఉంటారని తెలిపారు. వైద్యులు కూడా తమ వద్దకు వచ్చేవారి పట్ల సున్నితంగా మెలిగి వారిని ఆప్యాయంగా పలకరించి వైద్యసేవలు అందించాలన్నారు. పలకరించే విధానంలోనే సగం వైద్యం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ శోభారాణి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ చంద్రశేఖర్, సురేష్‌బాబు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

# గ్రామాలలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని గ్రామాలలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ జోరువానలో సైతం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గ్రామస్తుల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగుతుందన్నారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, ప్రజల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశంపార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉడతా రాఘవ, పార్వతమ్మ, నల్లపాటి రాము, రోశయ్య, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలలో పర్యటిస్తున్న డాక్టర్ అరవింద్‌బాబు

# కారంపూడి కేంద్రంగా అక్రమ మద్యం తయారీ
## ఏరులై పారుతున్న తెలంగాణా మద్యం, కాపుసారా

**కారంపూడి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఎలాంటి అనుమతులు లేకుండా కారంపూడి కేంద్రంగా చేసుకొని అక్రమ మద్యం తయారీ జరుగుతున్నట్లు తెలుస్తుంది. మద్యం సీసాలో వేరే రకం మద్యం పోసి దాన్ని మగినంతో సీజ్ చేసి రహస్యంగా అమ్మకాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కూల్‌డ్రింక్ షాపులు, టిఫిన్ సెంటర్, మరికొన్ని రెస్టారెంట్లలో తెలంగాణా మద్యం సీసాలు అమ్ముడవుతున్నాయి. మద్యం షాపులలో అమ్మాల్సిన




శాఖాధికారులు సారా బట్టీలను ధ్వంసం చేస్తున్న దృశ్యం (ఫైల్ ఫొటో),పోలీసులు స్వాధీనం చేసుకున్న తెలంగాణా మద్యం(ఫైల్ ఫొటో)

మద్యం రెస్టారెంట్లలో దర్శనమిస్తున్నాయి. రెస్టారెంట్లలో అధిక ధరలు మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని కొందరు మందుబాబులు తెలుపుతున్నారు. గతంలో మండలంలో మద్యం తయారీ కేంద్రం పై అధికారులు దాడులు చేశారు. రహస్యంగా మద్యం తయారు చేసి పల్నాడు ప్రాంతంలోని వివిధ గ్రామాలకు సరఫరా చేస్తుండగా ఎక్సైజ్ శాఖాధికారులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. దుర్గిలోనూ మద్యం తయారు చేస్తున్నారని సమాచారం రావటంతో అధికారులు దాడులు చేసి మద్యం గోడౌన్‌ను సీజ్ చేశారు. మద్యం తయారీ కారంపూడిలో జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. తెలంగాణా మద్యం, కాపుసారా ఏరులై పారుతుంది. ఎక్సైజ్ శాఖాధికారులు దాడులు చేసి పట్టుకున్న దాఖలాలు కనబడలేదు. తెలంగాణా నుంచి కారంపూడికి వచ్చిన మద్యాన్ని గతంలో పట్టుకున్నారు. లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసులు పెట్టారు. దొంగరాముడు తండా, కారంపూడితండా, పేట సన్నిగండ్ల తండ, ఒప్పిచర్ల ఎస్ పేట సమీపంలో కాపుసారా తయారు చేస్తున్న ప్రాంతాల పై పోలీసులు, ఎక్సైజ్ శాఖాధికారులు దాడులు చేశారు. అయినా మద్యం, కాపుసారా నియంత్రించటంలో అధికారులు విఫలమయ్యారని పలువురు అంటున్నారు. ఎక్సైజ్ శాఖాధికారుల సమన్వయంతో రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. కొందరు రెస్టారెంట్ల వ్యాపారులు తెలుపుతున్నారు. మద్యాన్ని అరికట్టాల్సిన అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు విమర్శిస్తున్నట్లు తెలిస్తుంది. ప్రజాప్రతినిధుల అండదండలున్నట్లు తెలుస్తుంది. ఎక్సైజ్ ఉన్నత శాఖాధికారులు దాడులు చేసి అక్రమ మద్యం, సారాను నియంత్రించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

# ప్రతి కుటుంబానికి తోడుగా నేనుంటా : ఎమ్మెల్యే పిన్నెల్లి

విజయపురిసౌత్, ఆగస్టు 3 ప్రభాతవార్త : అర్హత ఉన్న ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైకాపా పార్టీ ప్రధాన లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల మండలం నాగులవరం గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. మహిళలు, అభిమానులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పిన్నెల్లికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్ళి అర్హత కలిగిన ప్రతి కుటుంబాన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లుస్వామి, మాజీ జెడ్పీటీసీ శౌరెడ్డి గోపిరెడ్డి, ఎంపిపి బూడిద మంగమ్మ, సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రావమ్మ వెంకటేశ్వరరెడ్డి, నోముల కృష్ణ, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేశ్వరరావు, మండల నాయకులు బూడిద శ్రీను, జిల్లా గొర్రెల పెంపకం దారుల ఛైర్మన్ సైదులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# హోంగార్డు కుటుంబానికి ఎడ్యుకేషన్ పాలసీ చెక్కు అందజేత

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు రామారావు నాయక్ కుటుంబానికి బుధవారం జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఇన్సూరెన్స్, ఎడ్యుకేషన్ పాలసీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2003లో నాయక్ హోంగార్డుగా చేరినట్లు తెలిపారు. 2021లో రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందడం జరిగిందన్నారు. రామారావునాయక్ కుటుంబానికి రూ.30 లక్షల ఎడ్యుకేషన్ పాలసీ ద్వారా వచ్చిన రూ.8 లక్షల నగదును, అందుకు సంబంధించిన చెక్కులను రామారావు నాయక్ సతీమణి ఉషాబాయికి ఎస్పీ రవిశంకర్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజు, అధికారులు రవికిరణ్, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



హోంగార్డు కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

# కాలనీలలో కుల నిర్మూలన పోరాటసమితి నాయకుల పర్యటన

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని లలితాదేవి, మాగంపుల్లారావు కాలనీలలో కెఎన్‌పిఎస్ నాయకులు పర్యటించారు. నాయకులు విజయభాస్కరరావు, కూరపాటి కృష్ణ, ప్రసాద్, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. విజయభాస్కరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలలో అభివృద్ధి చెందినవారిని పాలకులు దగ్గరగా చేసుకుంటున్నారని తెలిపారు. వారికి రాష్ట్రపతి పదవిని, మంత్రి పదవులను, ఎం.పి, ఎమ్మెల్యే పదవులను ఇస్తున్నారని తెలిపారు. కుల సంఘాల ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకుల చెంచాలుగా వ్యవహరిస్తున్నారన్నారు. దళిత, పీడిత కులాల ఉద్యమాలు పాలక పార్టీల స్పాన్సర్డ్ ఉద్యమాలుగా మారాయన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు కోరారు.

# బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం గోదావరి వరద బాధితులకు పంపిణీ చేసేందుకు నరసరావుపేట నియోజకవర్గం నుండి బియ్యం, కూరగాయల లారీని తెలుగుదేశం పార్టీ నాయకులు పంపారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో వైకాపా ప్రభుత్వం ఎటువంటి సహాయక కార్యక్రమాలను చేయలేదన్నారు. వైకాపా పార్టీ తరపున బాధితులకు ఎటువంటి సహాయం అందలేదన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి బాధితుల పరిస్థితిని, ఇబ్బందులను నారా చంద్రబాబునాయుడు స్వయంగా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆయన స్పందించి కష్టకాలంలో ఉన్న వరద బాధితులకు అండగా నిలవాలని పార్టీ నాయకులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. చంద్రబాబు పిలుపు మేరకు నియోజకవర్గం నుండి బియ్యం, కూరగాయలు పంపుతున్నామన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు లారీ వెంట వెళ్ళి అక్కడ నియోజకవర్గ ఇన్‌ఛార్జిల సమక్షంలో బాధితులకు స్వయంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, కడియాల రమేష్, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు

# జర్మనీ సంస్థతో ఎన్ఈసి ఒప్పందం

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** జర్మనీ సంస్థ అయిన ఇండోయూరోఎస్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. రోబోటిక్స్ టెక్నాలజీలో 250 మంది విద్యార్థులు శిక్షణ పొందారని తెలియజేశారు. కొత్త ఒప్పందం ద్వారా ఇండస్ట్రియల్ ఆటోమిషన్ అండ్ రోబోటిక్స్, డేటా సైన్సెస్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అనే అంశాలలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒప్పంద పత్రాలను కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ అందుకున్నారు. వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుబూ రోబోటిక్స్, ఆటోమిషన్ మెకానికల్ విభాగాలలో తమ విద్యార్థులకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ శ్రీనివాసకుమార్, డాక్టర్ డి.సునీల్ పాల్గొన్నారు.



# ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సతీమణి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ సంస్థ సేవా భావంతో ముందుకు వెళ్తుందన్నారు. అనేక విపత్తుల సమయంలో, కోవిడ్ సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ సేవలు అభినందనీయమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తాను భాగస్వామి కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ సతీమణి లక్ష్మి తెలిపారు. ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వభూషణ్ హరిచందన్ 88వ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథి లక్ష్మి ఈ సందర్భంగా చిన్నారులకు పలకలు, పెన్సిళ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శోభారాణి, ఇందిరా మోహన్, శరత్‌బాబు, రామాంజనేయులు, వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# జగనన్న పాలవెల్లువ పాడి రైతులకు వరం..

**కారంపూడి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** జగనన్న పాలవెల్లువ పాడి రైతులకు వరంలాంటిదని తహశీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని మిరియాల లక్ష్మీపురం గ్రామాలలో రైతులకు అమూల్ జగనన్న పాలవెల్లువ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు అనేక రకాల పంటలు వేసి ఆర్థికంగా నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వం పాడి రైతులను ప్రోత్సహించేందుకు జగనన్న పాలవెల్లువను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఈఓపిఆర్‌డి సత్యప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# రైతు బాంధవుడు వెంకటరత్నం

**దుర్గి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు బాంధవుడు కాకాని వెంకటరత్నం అని ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, గ్రామ సర్పంచ్ చాట్ల శాంత రమేష్‌లు అన్నారు. బుధవారం ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు రైతు బాంధవుడు కాకాని వెంకటరత్నం 122వ జయంతి వేడుకలు దుర్గి సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటరత్నం చిత్రపటానికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, విఆర్వో కోటేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి సైదులు, కోటేశ్వరరావు, వైసిపి నాయకులు శెట్టిపల్లి కోటేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వర్లు, కపలవాయి శ్రీనివాసరావు, జంగా కొండలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలేపల్లిలో అమృత్ మహోత్సవ ర్యాలి :** ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా పోలేపల్లిలో గ్రామ సర్పంచ్ పాలువాయి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వం ఆజాదికా అమృత్ మహోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, విజయకుమార్, శాంసన్, నాగరాజు, విజయలక్ష్మీ, అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణపతాక రూపశిల్పి పింగళి చిరస్మరణీయులు

**భట్టిప్రోలు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** భారత జాతీయ జండాను రూపొందించిన స్వర్గీయ పింగళివెంకయ్య చిరస్మరణీయులని ఎంపీపీ దావూరి వెంకటలలితమల్లేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలుచల్లి నివాళులర్పించారు.



తెలుగుతేజం పింగళి జయంతి వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పిటిసిలు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని పెంచేవిధంగా జండాను రూపొందించిన పింగళికి యావత్భారత ప్రజలు ఆయన వేడుకలు జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ కె. పిచ్చయ్యశాస్త్రి, ఎంపిడిఓ గుమ్మ చంద్రశేఖర్, తహశీల్దారు జి. శ్రీధర్బాబు, జడ్పిటిసి టి. ఉదయభాస్కరి, సర్పంచ్ ధారా రవికిరణ్మయి, భట్టిప్రోలు, సూరేపల్లి పిఎసిఎస్ చైర్పర్సన్లు జి. సాంబశివరావు, జి. శేషాచలశ్రీనివాసరావు, ఇఓపిఆర్డి సిహెచ్ శేఖర్, ఎపిఎం కె. శోభన్, గాంధీ, పలువురు ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది, వైసిపి నాయకులు చన్నయ్య, బాలాజీ, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**మాచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండని ఉద్యోగులు కోరుతున్నారు. బుధవారం వారు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. 2లక్షల పై చిలుకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు.

## రూరల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్



**మాచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** రూరల్ ఎస్ఐగా కుర్రా రాజశేఖర్ బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ ఆదిలక్ష్మి విఆర్లోకి వెళ్ళినట్లు పేర్కొన్నారు. రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్నీ గ్రామాలలో చట్టవ్యతిరేకమైన పనులు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఫ్యాక్షన్కు తావు లేకుండా చూస్తామన్నారు. సారా తయారీ, అమ్మకాలు మానుకోవాలన్నారు. పలువురు సిబ్బంది రాజశేఖర్ను అభినందించారు.

## వరి విత్తనాలను నానబెట్టి మండికట్టి నాటితే మంచి ఫలితాలు

**కొల్లివర, ఆగస్టు 3 ప్రభాతవార్త:** వరి విత్తనం నాటేటప్పుడు 24 గంటల ముందు విత్తనాలను నానబెట్టి మండికట్టి నాటితే మంచి ఫలితాలు వస్తాయని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోటలో డబ్లింగ్ పద్దతిలో వరి విత్తనం నాటే విధానాన్ని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ రైతులు డబ్లింగ్ పద్దతిలో వరి విత్తనం నాటేటప్పుడు ఒక్కొక్క బెజ్జంలో 5 నుండి 8 విత్తనాలు మాత్రమే పడేలా చూడాలన్నారు. వరుస వరుసకు మద్య 20 సెంటీమీటర్ల దూరం ఉండాలన్నారు. కుదురు కుదురుకు మధ్య 8 నుండి 10 సెంటీ మీటర్లు దూరం ఉండే విధంగా చూచుకోవాలన్నారు. రైతులు వరిలో నూతన యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు పాల్గొన్నారు



అత్తోటలో డబ్లింగ్ పద్దతిలో వరి విత్తనం నాటే విధానాన్ని రైతులకు తెలుపుతున్న ఏఓ వెంకట్రావు

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఈపూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటియుసి ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన ఈపూరు కమ్యూనిటి హాలు నందు జరిగిన సమావేశంలో ఏఐటియుసి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ మేరకు 9వ తేది ఈపూరు మార్కెట్యార్డు నందు జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఊట్ల రామారావు, అప్పారావు, బ్రహ్మయ్య, సత్యానందం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**సత్తెనపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని క్రాంతిపథం ఏపిఎం బుధవారం తెలియజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్మేళాను ఈ నెల 5వతేదీ శుక్రవారం గుంటూరులోని చుట్టుగుంట సమీపంలో గల పోలేరమ్మతల్లి గుడి ప్రాంగణం నందు జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్మేళా జరుగుతుందన్నారు. హెట్రోఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎం, రిలయన్స్ మార్ట్, కియో మోటార్స్ నందు ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్, గుంటూరు, అనంతపూర్ జిల్లాల్లో కల్పించబడుతుందన్నారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్, ఐటిఐ, బిఎస్సీ, ఐటిఐ డిప్లమో చదివిన వారు అర్హులన్నారు. సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

## మండలంలో 389 మందికి వ్యక్తిగత ఖాతాలలో నగదు జమ

**రాజుపాలెం ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలో 389 మందికి రూ.10 వేల చొప్పున ప్రభుత్వం జమ చేసినట్లు ఏపిడిఎం బుధవారం తెలియజేశారు. లైవ్ టెలికాస్ట్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి మహిళా సభ్యులతో నేరుగా మాట్లాడటం జరిగిందన్నారు. రుణాన్ని సక్రమంగా చెల్లించిన వారికి వడ్డీ తిరిగి వారి ఖాతాలలో మూడు నెలలకు ఒకసారి జమ అవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాజుపాలెంలోని ఆర్బికే నందు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. లబ్దిదారులతో పాటు సర్పంచ్ పులిబండ్ల అశోక్, డైరెక్టర్ ఆదినారాయణ, మండల సమాఖ్య అధ్యక్షులు శిలార్బి, వైకాపా క్రాంతిపథం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నాయకునికి మాతృవియోగం...

### పరామర్శించిన యువనేత కోడెల శివరామ్

**రాజుపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నాయకులు, నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాజెక్ట్ కమిటీ మెంబర్ ప్రభుదాసు తల్లి కోటమ్మ మంగళవారం మృతిచెందారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువనేత, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ కోడెల శివరాం బుధవారం రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామ టిడిపి నాయకుని ఇంటికి వెళ్లి ఆయన తల్లి కోటమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోడెల శివరాం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. శివరామ్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 5న జాబ్ మేళా

**పెదకూరపాడు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని క్రాంతిపథం ఏపిఎం బుధవారం తెలియజేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్మేళాను ఈ నెల 5వతేదీ శుక్రవారం గుంటూరులోని చుట్టుగుంట సమీపంలో గల పోలేరమ్మతల్లి గుడి ప్రాంగణం నందు జరుగుతుందన్నారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జాబ్మేళా జరుగుతుందన్నారు. హెట్రోఫార్మసీ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎం, రిలయన్స్ మార్ట్, కియో మోటార్స్ నందు ఉద్యోగ అవకాశాలు హైదరాబాద్, గుంటూరు, అనంతపూర్ జిల్లాల్లో కల్పించబడుతుందన్నారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఇంటర్, ఐటిఐ, బిఎస్సీ, ఐటిఐ డిప్లమో చదివిన వారు అర్హులన్నారు. సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్, పాస్పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

# వినుకొండలో తాగునీటి సమస్య లేకుండా అభివృద్ధి చేస్తాం

## మంత్రి వెంకట నాగేశ్వరరావు

**వినుకొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గంలో ప్రజలకు తాగు, సాగు నీటి సమస్య లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పల్నాడు జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖామాత్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సమగ్ర మంచినీటి పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో రూ. 162 కోట్లు ఏఐఐబి నిధులతో నిర్మించనున్న మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన ప్లాన్ శిలాఫలకాన్ని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి మంత్రి వెంకట నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. అలాగే నవాజ్ కుంట సమీపంలో పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని జాషువా కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 11 లబ్ధిదారుల కుటుంబాలకు రూ. 16 లక్షల 36వేల రూపాయల చెక్కులను బాధిత లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి అందజేశారు. బొల్లాపల్లి మండలం పేరూరిపాడు గ్రామానికి చెందిన కడెం వెంకటేశ్వర్లు రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశానికి వెళ్లి వస్తున్న క్రమంలో బస్సులో హార్ట్ స్ట్రోక్ రావడంతో మృతి చెందారని ఈ విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డితో చర్చించి వారి కుటుంబానికి రూ. 10లక్షలు ఆర్థిక సాయం చెక్కు రూపేనా అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాలు సీఎం జగన్కు, మంత్రి నాగేశ్వరరావుకు, ఎమ్మెల్యే బొల్లాకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, కమీషనర్ శ్రీనివాసరావు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే బొల్లా ,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి నాగేశ్వరరావు, ఎమ్మెల్యే బొల్లా

## నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో

# ఏసిబి అధికారుల దాడులు

**నరసరావుపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :** నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో ఏసిబి అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళికా విభాగంలో ఏసిబి అధికారులతో పాటు విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం నుండి ప్రారంభమైన అధికారుల పరిశీలన సాయంత్రం వరకు కొనసాగింది. అదే విధంగా పట్టణంలో టౌన్ ప్లానింగ్ విభాగం నుండి అనుమతులు పొందిన భవన నిర్మాణాలను కొన్నింటిని వారు పరిశీలించారు. అనుమతులే లేకుండా నిర్మించిన భవనాలను వారు గుర్తించినట్లు మీడియాకు తెలియజేశారు. ఏసిబి అధికారులు ఏఎస్పి వెంకట్రావు, డిఎస్పీ ప్రతాప్కుమార్లు ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రణాళికా విభాగానికి సంబంధించి అనేక ఫిర్యాదులు తమకు అందినట్లు తెలిపారు. అందువలనే ఆకస్మిక తనిఖీలకు వచ్చినట్లు తెలిపారు. తమ తనిఖీలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను గుర్తించామన్నారు. అదే విధంగా కొన్ని అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి తనిఖీలలో వచ్చాయన్నారు. బిల్డింగ్ అనుమతి లేకుండానే కొన్ని నిర్మాణాలు అనధికారికంగా జరిగాయన్నారు. అదే విధంగా బిల్డింగ్లకు అనుమతి పొందినప్పటికీ అవి నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరగలేదని గుర్తించామన్నారు. రికార్డులను స్వాధీనం చేసుకొని క్షుణ్ణంగా పరిశీలన చేసిన అనంతరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏసిబి అధికారులు వెంకట్రావు, ప్రతాప్కుమార్లు తెలియజేశారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

## దళితుల అసైన్మెంట్ భూమిని వారికే అప్పగించాలి

**సత్తెనపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త :** దళితులు తరతరాలుగా అనుభవిస్తున్న అసైన్మెంట్ భూమిని వారికే అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక మాస్టియన్పేట సమీపంలోని టిడ్కో గృహ సముదాయం వద్ద దళితులకు చెందిన భూములను తిరిగి వారికి స్వాధీనపరిచారు. సత్తెనపల్లి పట్టణంలో సర్వే నెంబర్ 342/2 లో 25 ఎకరాల 68 సెంట్ల భూమి ప్రభుత్వం 1970 ప్రాంతంలో దళితులకు అసైన్మెంట్ పట్టాలు ఇచ్చిందని, అప్పటి నుంచి మూడు తరాలుగా సుమారు 28 కుటుంబాల వారు ఈ భూములను అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. కాగా గత తెలుగుదేశం ప్రభుత్వం దౌర్జన్యంగా పోలీసులను ఉపయోగించి అడ్డు వచ్చిన పేదలను నిర్బంధించి, ఈ భూములను కబ్జా చేసిందని, ఇక్కడ టిడ్కో ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ దౌర్జన్యాన్ని ఖండిస్తూ పేదలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైకోర్టుకు వెళ్ళగా, హైకోర్టు పేదల భూములు తీసుకోరాదని ఆదేశాలు ఇచ్చిందని, అయినప్పటికీ కోర్టు ధిక్కరణ చేసి ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టిందని, దాంతో పేదలు కంటెంట్ ఆఫ్ కోర్టు కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గత టిడిపి ప్రభుత్వం ఈ విధంగా పేదలకు అన్యాయం చేసిందని, కనీసం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అయినా దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, సిఐటియు నాయకులు రొంపిచర్ల పురుషోత్తం, జడ రాజకుమారి, కె.హనుమంతారెడ్డి, వంకాయలపాటి శివనాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య సేవలు అభినందనీయం

**పెదకూరపాడు, ఆగస్టు 3 ప్రభాతవార్త :** తెలుగుజాతి గౌరవాన్ని ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని జనచైతన్యసమితి కోఆర్డినేటర్ వెలితోటి అనీల్కుమార్ అన్నారు. జనచైతన్యసమితి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం జాతీయ రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అనీల్కుమార్ మాట్లాడుతూ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, మహాత్మాగాంధీ సమకాలికల్లో ఒకరని స్వాతంత్ర పోరాట సమయంలో ఎన్నో జాతీయ పతాకాలు వినియోగించారు కానీ పింగళి వెంకయ్య రూపొందించిన పథకాన్ని జాతీయ పతాకంగా గుర్తిస్తూ 1921 మార్చి 31 ఏప్రిల్ 1 న విజయవాడలో మహాత్మాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్వహించారన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వాడపల్లి రాయప్ప మాట్లాడుతూ నేటి తివర్ణ పథకాన్ని దేశానికి ప్రసాదించిన మహోన్నత వ్యక్తి పింగళి వెంకయ్య అని అన్నారు. త్రివర్ణ పథకం పుట్టింది బెజవాడలోనని, కాషాయం హిందువులకు చిహ్నమని, ఆకుపచ్చ ముస్లింలకు పేర్కొనడంతో ఇతర మతాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయం వెలువడటంతో గాంధీజీ సూచనపై ఆకుపచ్చ కాషాయంతోఓ పాటు తెలుప కూడా చేసి త్రివర్ణ పథకాన్ని వెంకయ్య రూపొందించారన్నారు. మధ్యనున్న రాట్నం గ్రామీణ జీవనాన్ని, రైతు కార్మికత్వాన్ని స్ఫూరింపజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య సమితి ప్రతినిధులు నాగమణి, గొట్టెం శ్రీనివాసరావు, వెంకటలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.




## కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి పెన్షన్ అందించిన వాలంటీర్

**పెదకూరపాడు, (బెల్లంకొండ) ఆగస్టు 3 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం సచివాలయం పరిధిలో మహిళా వాలంటీర్ అయిన చింతపల్లి ఇందిర క్లస్టర్-2 పరిధిలో ఉన్న కొడవటి డేవిడ్రాజు అనే వ్యక్తి కిడ్నీ సమస్యతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పింఛన్ తీసుకునేందుకు డేవిడ్రాజు రాలేకపోవడంతో వాలంటీర్ ఇందిర స్వయంగా గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి డేవిడ్రాజుకు పెన్షన్ అందించారు. గుంటూరుకు వెళ్ళి మరీ పెన్షన్ అందించిన వాలంటీర్ ఇందిరాను గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.



## ఘనంగా బొడ్రాయి, శ్రీ సీతాలమ్మతల్లి వార్షికోత్సవం

**రాజుపాలెం, ఆగస్టు 3 ప్రభాతవార్త :** మండలంలోని అంచులవారిపాలెం గ్రామంలో బొడ్రాయి, శ్రీ సీతాలమ్మతల్లి వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

## పిడుగుపడి వ్యక్తి మృతి

**క్రోసూరు ఆగష్టు 3 ప్రభాత వార్త :** క్రోసూరు మండలంలోని 88 తాళ్ళూరు గ్రామంలో పిడుగుపడి గొర్రెలకాపరి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక నివాసి అయిన క్షత్రి రామ్సింగ్ (30) మంగళవారం సాయంత్రం గొర్రెలు మేపుతుండగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడడంతో గొర్రెలను తోలుకొని చెట్టు కిందకు రావడం వల్ల ఆ సమయంలో పిడుగుపడి మరణించినట్లు తెలిపారు. రామ్సింగ్తో పాటు 20 గొర్రెలు కూడా పిడుగుపాటుకు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మరణించిన క్షత్రి రామ్సింగ్ కు భార్య, ఇద్దరు కుమారులు కలరు. రామ్సింగ్ మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోకసముద్రంలో మునిగిపోయారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మరణించడంతో ప్రభుత్వమే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# దంతలూరు సమీపంలో బోల్తా పడిన స్కూల్ బస్సు

## నలుగురు విద్యార్థులకు గాయాలు

**కొల్లిపర, ఆగస్టు 3 ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా కొల్లిపర మండల పరిధిలోని దంతలూరు సమీపంలో ఓ స్కూలు బస్సు బోల్తా పడిన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ప్రమాద వశాత్తూ జరిగిన ఈ సంఘటనలో నలుగురు విద్యార్థులకు స్వల్పగాయాలు కాగా మిగతా విద్యార్థులకు ఎవ్వరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారాయణ విద్యాసంస్థలకు చెందిన స్కూల్ బస్సు నిత్యం ఉదయం 8 గంటలకు మున్నంగిలో 10 మంది విద్యార్థులను ఎక్కించుకుని..ఆ తరువాత దంతలూరు గ్రామంలో మరో నలుగురు విద్యార్థులకు ఎక్కించుకుని అత్తోట మీదుగా తెనాలి స్కూల్కు వెళుతుంది. నిత్యంలాగానే బుధవారం కూడా మున్నంగిలో విద్యార్థులను ఎక్కించుకుని దంతలూరు వస్తుంది. ఆ సమయంలో ఎదురుగా ఉల్లిపాయ లోడుతో వాహనం రావటంతో బస్సు డ్రైవర్ బస్సును కాస్త పక్కకు దించటంతో ఒక్కసారిగా జారీ బస్సు బోలా పడింది. ప్రమాదాన్ని చూచిన గ్రామస్తులు పరుగు పరుగున సంఘటనా స్థలానికి చేరుకుని స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులను కిందకు దించారు. ఘటనలో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావటంతో విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయాలైన తమ పిల్లలను ప్రవేటు హాస్పిటల్కు తరలించారు. బోల్తా పడిన బస్సు ప్రక్కన పెద్ద కాల్వ ఉండటంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేటు హాస్పిటల్కు తరలించిన విషయాన్ని తెలుసుకున్న సబ్కలెక్టర్ నిధిమీనా వెంటనే హుటాహుటిన వైద్యశాలకు వెళ్ళి విద్యార్థుల పరిస్థితి గురించి డాక్టర్ను అడిగితెలుసుకున్నారు. సబ్కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి గురించి తెలుసుకున్నారు. నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయని మిగతావారికి ప్రమాదం తప్పిందని తెలుసుకున్న అధికారులు దంతలూరు, మున్నంగి గ్రామాలకు వెళ్ళి జరిగిన ప్రమాదం గురించి గ్రామస్తులను అడిగి విద్యార్థులను పరామర్శించారు. ప్రతిరోజూ వచ్చే డ్రైవర్ కాకు ఒడా కొత్త డ్రైవర్ రావటమే ఈ ప్రమాదానికి మూలకారణమని అధికారులు తెలుపుతున్నారు.







దంతలూరులో బోల్తా పడిన బస్సును పరిశీలిస్తున్న తహశీల్దార్ నాంచారయ్య,.క్రేన్తో బోల్తా పడిన బస్సును బయటకు లాగిస్తున్న దృశ్యం,విద్యార్థుల పరిస్థితి గురించి డాక్టర్ను అడిగి తెలుసుకుంటున్న సబ్కలెక్టర్ నిధిమీనా

# ఒక్కరోజులోనే 4.85 లక్షల మందికి వైరస్

**ప్రపంచంలో 58.44 కోట్లకు పెరిగిన వైరస్‌బాధితులు**

**64.24 లక్షలకు చేరుకున్న మృతులు**

**జెనీవా,ఆగస్టు 3:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజు రోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. గడచిన 24 గంటల్లో ప్రపంచ వ్యాప్తంగా 4.85 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 74,979 మందికి వైరస్ సోకితే వారిలో 824 మంది చని పోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి 58.44 కో ట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 64.24 లక్షలమంది చనిపోయారు. మరో 42,213 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 55.50 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.29కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 21.63 కోట్లమందికి కరోనా సోకి 18.79 లక్షలమంది చనిపోయారు. మరో 8009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 76.36 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రు ల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.08 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.05 లక్షలమంది చనిపోయారు. మరో 9932 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.36 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.93 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.09 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.49 లక్షలమంది చనిపోయారు. మరో 12, 538 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 16.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.21 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.23 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.16 లక్షలమంది చనిపోయారు. మరో 10, 558 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 5.96 కోట్లవరకూ ఉంటే మరో 14.52 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా కేసులు నమోదు కాగా 2,56,964 మంది చని పోయారు. రికవరీలు 1.17 కోట్లకు పైగా నమోదుకాగా మరో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు.



# నెహ్రూ - జెండా

# రాహుల్ ప్రొఫైల్ పిక్

## మోడీ పిలుపునకు కొత్త ట్విస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 15) సమీపిస్తోన్న తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ తన సామాజిక మాధ్యమ ఖాతాల ప్రొఫైల్ చిత్రంగా జాతీయ జెండాను ఉంచారు. హర్ ఘర్ తిరంగా ఉత్సవంలో భాగంగా తాను డిపిని మార్చానని మీరు కూడా మార్చాలంటూ దేశ ప్రజలను కోరారు. ఆ పిలుపుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వీకరించారు. తన సామాజిక మాధ్యమాల డిపిని మార్చి, తనదైన ట్విస్ట్ ఇచ్చారు. ఈ త్రివర్ణ పతాకం దేశానికి గర్వకారణం. ఇది ప్రతి భారతీయుడి గుండెల్లో ఉంది అంటూ దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ జెండాను చేతబట్టిన చిత్రాన్ని డిపిగా ఉంచారు. రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఇదే చిత్రాన్ని ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకున్నారు. ఒకవైపు తమ దేశభక్తి చాటుతూనే తమ రాజకీయ ప్రత్యర్థికి కౌంటర్ ఇచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 యేళ్ల గడుస్తున్న వేళ నిర్వహిస్తున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' వేడుకను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఇటీవల ప్రధాని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 2,15 తేదీల మధ్య ప్రతిఒక్కరు తమ సోషల్ మీడియా ఖాతాల ప్రొఫైల్ పిక్చర్‌గా త్రివర్ణ పతాకాన్ని ఉంచాలని కోరారు.

అలాగే ఆగస్టు 13 నుంచి 15 వరకు దేశ ప్రజలంతా తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరేయాలని వెల్లడించారు.

# వరదలతో కేరళలో 12 మంది మృతి

# 10 జిల్లాలకు రెడ్ అలెర్ట్

**తిరువనంతపురం, ఆగస్టు 3:** వరదలతో కేరళ అతలాకుతలం అవుతోంది. వరదల కారణంగా ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 12కు పెరిగింది. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. ముగ్గురు జాలర్లు గల్లంతయ్యారు. 11 జిల్లాలకు చెందిన 2 వేలమందికిపైగా సహాయక శిబిరాల్లో తలదాచు కున్నారు. పది జిల్లాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ విభాగం రెడ్ అలెర్ట్ జారీచేసింది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు భారీ ఆస్తినష్టం సంభవించింది. రాష్ట్రంలో 23 ఇళ్లు పూర్తిగా ధ్వంసం కాగా, 72 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరోవైపు భారీ వర్షాల కారణంగా ఇడుక్కి, ముల్లపెరియార్ డ్యామ్‌లలో నీట మట్టం ప్రమాదకరస్థాయికి చేరు కుంది. జలాశయాల్లో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని చీఫ్ సెక్రటరీని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆదేశించారు. రాష్ట్రంలోని 9 జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. అలాగే రెండు జిల్లాల్లో డిఫెన్స్ సెక్యూరిటీ కార్ప్స్‌ను మోహరించారు. భారీ వర్షాల నేపథ్యంలో శబరిమల యాత్రికుల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరించింది. పంపానదిలో స్నానాలకు భక్తులను అనుమతించబోమని కలెక్టర్ దివ్య ఎస్ అయ్యర్ తెలిపారు. నిరపుథారి పండుగ కోసం బుధవారం ఆలయం తెరిచి ఉంటుందని, గురువారం పూజలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల్లోనూ ఆ జిల్లాలో ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. వర్షాల కారణంగా నేడు జరగాల్సిన కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డ్స్ పంపిణీ కార్యక్రమాన్ని వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే తేదీలు ప్రకటిస్తారు.



# తైవాన్‌కు అమెరికా మద్దతు అత్యంత కీలకం

## అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** యావత్ ప్రపంచానికి ఉత్కంఠ రేపిన అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసి తైవాన్ పర్యటన ఎట్టకేలకు ముగిసింది. చైనా హెచ్చరికలు బేఖాతరు చేస్తూ నిన్న రాత్రి ఆ దేశ రాజధాని తైపేలో అడుగుపెట్టిన పెలోసి ఈ ఉదయం తైవాన్ అధ్యక్షురాలు త్సాయి యింగ్ వెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆమె సాయంత్రం తైపీ నుంచి దక్షిణకొరియా బయల్దేరారు. తైవాన్ అధ్యక్షురాలితో భేటీ అనంతరం పెలోసి విలేకరులతో మాట్లాడారు. తైవాన్‌ను తాము ఒంటరిగా వదిలేయబోమని, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశానికి అమెరికా మద్దతు అత్యంత కీలకమని అన్నారు. దాన్ని స్పష్టం చెప్పేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. తైవాన్‌లో స్వయం పరిపాలనకు తాము సంఘీభావంగా ఉంటామని స్పష్టం చేశారు. మరోవైపు పెలోసి తైవాన్ పర్యటనపై చైనా అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఆమె తైపేలో అడుగుపెట్టిన వెంటనే డ్రాగన్ లైవ్ ఫైర్ మిలిటరీ డ్రిల్స్‌ను ప్రారంభించింది. తైవాన్‌కు సమీపంలో భారీగా ఆయుధాలను మోహరించింది. పెలోసి పర్యటనపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యం ముసుగులో చైనా సార్వభౌమత్వాన్ని అమెరికా ఉల్లంఘిస్తోంది. రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. ఇదంతా కేవలం ఓ డ్రామా. నిప్పుతో చెలగాటమాడాలనుకునేవారు ఆ మంటల్లోనే కాలిపోతారు. చైనాను అవమానించాలని చూసేవారిని తప్పకుండా శిక్షిస్తాం అని వాంగ్ హెచ్చరించారు. పెలోసి పర్యటనకు ప్రతీకారంగా తైవాన్‌పై చైనా పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తైవాన్ నుంచి చేపలు, పండ్ల దిగుమతిని నిషేధించింది.

వాటిల్లో అధిక పురుగు మందులు ఉన్నాయని ఆరోపించింది. ఇక శీతలీకరించిన చేపల్లో కరోనా వైరస్ ఆనవాళ్లను గుర్తించినట్లు పేర్కొంది. దీంతోపాటు తైవాన్‌కు చైనా నుంచి ఎగుమతయ్యే ఇసుకపై కూడా నిషేధం విధించింది.

# వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** వ్యక్తిగత డేటా ప్రొటెక్షన్ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ బిల్లుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ 81 సవరణలు ప్రతిపాదించడంతో పాటు చట్టపరమైన సమగ్ర విధానం దిశగా 12 కొత్త సిఫారసులను చేసింది. దీంతో ప్రస్తుతానికి ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు వెల్లడించారు. త్వరలోనే కొత్త బిల్లు తీసుకొస్తామని తెలిపారు. దేశంలో వ్యక్తిగత వివరాలకు భద్రత కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019లో ఈ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీనిపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని విపక్షాలు ఆరోపించాయి. దీంతో ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపింది. ఈ కమిటీ దీనిపై అధ్యయనం చేసి, నివేదికను రూపొందించింది. గతేడాది డిసెంబరులో ఈ నివేదికను పార్లమెంట్ ఉభయసభలకు సమర్పించింది. వ్యక్తిగత డేటాతో పాటు వ్యక్తిగతేతర డేటాను ఈ ముసాయిదా చట్ట పరిధిలోకి తీసుకురావాలని, తదనుగుణంగా దీన్ని విస్తృత పరచాలని కమిటీ సూచించింది. సామాజిక మాధ్యమాలను ప్రచురణకర్తలుగా పరిగణించి, వాటిని స్థానిక, విదేశీ సంస్థలు నిబంధనలను సక్రమంగా పాటించేలా పర్యవేక్షించాలని సూచించింది. ఇలా ఈ బిల్లుకు కమిటీ 81 సవరణలు ప్రతిపాదించింది. దీంతో కేంద్రం ఈ బిల్లును వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 17,135, మృతులు 47

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,40,67,144

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ఆగస్టు3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 17,135 కేసులు నమోదయ్యాయి. 47 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,40,67,144కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,34,03,610మంది కోలుకోగా 1,37,057 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,477కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.49 శాతంగా ఉంది.

# హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజీనామా

## నేడు బిజెపిలో చేరిక

**చండీఘర్,ఆగస్టు 3:** హర్యానాలో సీనియర్ శాసనసభ్యుడు కుల్‌దీప్ బిష్ణోయ్ తన పదవికి రాజీనామాచేసారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ఆయన



శాసనసభ సభ్యత్వానికి గుడ్‌బై చెప్పారు. బుధవారం ఆయన స్పీకర్ జ్ఞాన్‌చంద్‌గుప్తాను కలిసి తన రాజీనామా పత్రం అందచేసారు. గురువారమే ఆయన బిజెపిలో చేరతారని ఆయన సన్నిహితులు చెపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇక ఎక్కువ కాలం మనుగడ సాగించబోదని కుల్‌దీప్ బిష్ణోయ్ వ్యాఖ్యానించారు. నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికైన బిష్ణోయ్ మరో రెండుసార్లు లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించారు. 2019నాటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన హిసార్‌జిల్లాలోని ఆదంపూర్ నియోజకవర్గంనుంచి 29వేలకుపైగ ఓట్ల ఆధిక్యతతో బిజెపికి చెందిన సొనాలి ఫొగట్‌ను ఓడించారు. ఆయన రాజీనామావల్ల ఆదంపూర్‌స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం అవుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారనే కారణంతో హర్యానా కాంగ్రెస్ ఆయనపై సస్పెన్షన్‌వేటు వేసింది.



# మొదటిసారి మమతా బెనర్జీ భారీగా కేబినెట్ విస్తరణ

- మంత్రవర్గంలో ఐదుగురు కొత్తముఖాలు
- బిజెపి నుంచి వచ్చిన బాబుల్‌సుప్రియోకు కేబినెట్ ర్యాంక్

**కోల్‌కత్తా,ఆగస్టు 3:** తృణమూల్‌కాంగ్రెస్ ఆవిర్భవించిన తర్వాత మొట్ట మొదటిసారిగా బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన కేబినెట్‌ను భారీగా విస్తరించారు. ఇపుడు కేబినెట్‌లో ఐదుగురు కొత్తముఖాలు కనిపిస్తున్నాయి. మంత్రివర్గశాఖలను కూడా పునర్‌వ్యవస్థీకరించారు. కేంద్ర మాజీ మంత్రి బిజెపికి రాజీనామాచేసి టిఎంసిలో చేరి ఉప ఎన్నికల్లో గెలుపొందిన బాబుల్ సుప్రియోకు కేబినెట్‌ర్యాంకు పదవి లభించింది. బాబుల్ సుప్రియోతోపాటు స్నేహాశిష్ చక్రవర్తి, పార్థా భౌమిక్, ఉదయన్‌గుహ్, ప్రనదీప్ మజుందార్‌లకు కేబినెట్‌లో స్థానం కల్పించారు. మరో నలుగురు జూనియర్ మంత్రులు బిర్బాహ్ హంస్‌దా,బిప్లబ్‌రాయ్ చౌదరి, తాజహుల్ హుస్సేన్, సత్యజిత్ బర్మన్‌లకు కూడా కేబినెట్‌లో చోటుదక్కింది. ఐదుగురు కొత్త మంత్రులు బుధవారం మధ్యాహ్నం పదవీప్రమాణంచేసారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడిగా కొనసాగిన పార్థా ఛటర్జీ మనీలాండరింగ్‌కేసులో అభియోగాలు ఎదుర్కొనడం, ఆయన అనుయాయి అర్పితా ముఖర్జీ ఇంటినుంచి భారీ ఎత్తున నోట్లకట్టలను స్వాధీనంచేసుకోవడం వంటివి సంభవించడంతో పార్థాను మంత్రిపదవినుంచి పార్టీనుంచి కూడా సస్పెండ్‌చేసారు. పార్థా ఐదు కీలక శాఖలకు ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. పరిశ్రమలు, వాణిజ్యం, పార్లమెంటరీ వ్యవహారాలశాఖల ఇన్‌ఛార్జిగా ఉండేవారు. అలాగే రాష్ట్రంలో ఏడు కొత్తజిల్లాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన మమతా రాష్ట్రంలో మొత్తం 30 జిల్లాలకు పెంచుతున్నట్లు తెలిపారు.

సుబ్రతా ముఖర్జీ, సాధన్ పాండేలకు మంత్రిపదవులు లభించలేదు. పార్థా ప్రస్తుతం జైలులో ఉన్నారు. వారి ముగ్గురి శాఖలను కూడా ఇతరులకు కేటా యించాలి. అన్ని శాఖలు నేన్కొరినే చూసుకోలేనని మమతా బెనర్జీ చెప్పారు. అలాగే పార్టీపరంగా కూడా భారీ ప్రక్షాళన చేసారు. మొత్తం 35 సంస్థాగత జిల్లాల్లో 16 జిల్లాల నాయకత్వాలను మార్చివేసారు. పార్టీపనితీరు సక్రమంగా లేనివారిపై వేటువేసారు. మరికొందరిని సంస్థాగత విధులనుంచి తప్పించారు.

# ఇష్టలింగదీక్ష

## చేపట్టిన రాహుల్‌గాంధీ

**చిత్రదుర్గ(కర్ణాటక), ఆగస్టు 3:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి దైవభక్తి ఎక్కువనే చెప్పుకోవాలి. క్రమం తప్పకుండా ఆయన దేవాలయాలు సందర్శిస్తారు. ముఖ్యంగా తాను శివభక్తుడిని అని ఆయన చెప్పుకుంటారు. తాజాగా బుధవారం ఆయన కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న శ్రీమురుగరాజేంద్ర మఠంలో 'ఇష్టలింగ దీక్ష'ను తీసుకున్నారు.దీక్ష సమాచారాన్ని రాహుల్ స్వయంగా తన ట్విట్టర్‌ద్వారా వెల్లడించారు. మఠాధిపతి శ్రీశివమూర్తి మురుగ శరణారుచేతులమీదుగా ఆయన దీక్షను స్వీకరించారు. దీక్షను తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా కార్ణటక పిసిసి అధ్యక్షుడు డికెశివకుమార్‌కూడా ఆయనతో ఉన్నారు. స్వామి గురుబసవన్న బోధనలు ఎప్పటికీ నిలిచి పోతాయని, వాటిగురించి తాను తెలుసుకోవడం సంతో షంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమం సంద ర్భంగా మఠంలోని స్వాముల్లో ఒకరైన హవేరీ హోసమఠ్ స్వామి మాట్లా డుతూ రాహుల్‌గాంధీ కచ్చితంగా ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా శివమూర్తి శరణారు కల్పించుకుంటూ తమ మఠానికి ఎవరు వచ్చినా వారికి మంచే జరుగు తుందని అన్నారు.

# లోన్ యాప్‌ల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

## భారీగా నగదు జప్తు చేసిన ఇడి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** అమాయకులను రుణాల ఊబిలో దించుతూ వారిని నిండా ముంచుతూ ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు కల్పిస్తున్న లోన్ యాప్‌లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) ఉచ్చు బిగించసాగింది. ఈ యాప్‌ల కారణంగా ఇప్పటికే పలువురు ఆత్మహత్యలకు పాల్పడగా యాప్ నిర్వాహకుల తిట్లను, మార్ఫింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వస్తుండడాన్ని భరించలేక అనేక మంది పోలీసులను ఆశ్రయించారు. ఈ దారుణాలపై నిత్యం మీడియాలో వార్తలు వస్తుండడం తో ఈడీ మరోసారి స్పందించి చర్యలు చేబట్టింది. ఇప్పటికే పోలీసులు స్పందించి పలు యాప్‌ల నిర్వాహకులపై కేసులు నమో దు చేసి అరెస్టు చేయడంతో పాటు యా ప్‌ల బ్యాంకు ఖాతాలలోని నగదును స్తంభింప చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో చైనా దేశీయులు కూడా వున్నారు. కాగా ఇప్పుడు ఈడీ కూడా దీనిపై వేగంగా స్పందించసాగింది. తాజాగా బుధవారం నాడు 12 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లు, ఫిన్ టెక్ సంస్థలకు చెందిన బ్యాంకుల ఖాతాలలోని 105 కోట్ల రూపాయల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. తాజాగా వెలుగు చూస్తున్న లోన్ యాప్‌ల మాయాజాలంలో చైనా సంస్థల ప్రమేయం వున్నట్లుగా ఈడీ గుర్తించింది. చైనా నుంచి వచ్చిన ఫిన్‌టెక్ సంస్థల ద్వారా చైనీయులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్లలో పెట్టుబడులు పెట్టారు. లోన్ యాప్స్ రూపొందించి వాటి ద్వారా స్వల్పకాలిక పద్ధతిన రుణాలు ఇవ్వసాగారు. ఏడు రోజుల నుంచి 30 రోజుల వ్యవధిలో చెల్లింపులు జరిపే విధంగా అధిక వడ్డీకి రుణాలు ఇవ్వసాగారు. లోన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని ఆధార్ కార్డ్, ఫోన్ నంబర్ నమోదు చేసుకుంటే చాలు రుణాలు మంజూరవుతున్నాయి. చైనీయుల సంస్థలైన 12 లోన్ యాప్‌లు ఇలా 4430 కోట్ల రూపాయల రు ణాలు ఇచ్చినట్లు ఈడీ గుర్తించింది. వీటితో 819 కోట్ల రూపాయల లాభాన్ని సంపాదించినట్లు ఈడీ గుర్తించింది.

లోన్ యాప్‌లపై గతంలో ఈడీ నాలుగు సంస్థలపై కొరడా ఝుళిపించి 158.9 కోట్ల రూపాయలను జప్తు చేసింది. తాజాగా మరో 105 కోట్ల రూపాయల నగదును జప్తు చేయడంతో మొత్తం జప్తు అయిన నగదు 264.3 కోట్లకు చేరింది.

# ప్రజలకిచ్చే ఉచితాలకంటే ముందు

## ఎంపిల పెన్షన్లపై చర్చ జరగాలి: ఎంపి వరుణ్‌గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు3:** దేశవ్యాప్తంగా ఉచితాలపై చర్చ నడుస్తోంది. ఉచిత పథకాలు ప్రమాదకరమంటూ ఇటీవల ప్రధాని మోడీ వీటి గురించి ప్రస్తావించారు. ఎన్నికల్లో లబ్ధికి ఉచితాలను ప్రకటించడంపై సుప్రీంకోర్టు సైతం ఈ మధ్య ఆవేదన వెలిబుచ్చింది. దీనిపై చర్చించాలంటూ తాజాగా రాజ్యసభలో బిజెపి ఎంపి సుశీల్‌మోదీ నోటీసులిచ్చారు.



ఈ నేపథ్యంలో అదే పార్టీకి చెందిన ఎంపి వరుణ్‌గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిల పెన్షన్లు, వారికిచ్చే సదుపాయాల గురించి చర్చించాలంటూ ఆయన ట్వీట్ చేశారు. ప్రజలకిచ్చే ఉచితాల గురించి చర్చించే ముందు ఎంపిలు పొందుతున్న సౌకర్యాలు, వారు పొందుతున్న పెన్షన్ల రద్దు చేయడం గురించి చర్చిస్తే బాగుంటుందని వరుణ్‌గాంధీ అభిప్రాయపడ్డారు. ఎల్‌పిజి సిలిండర్ల ధరలపైనా ఆయన మరో ట్వీట్ చేశారు. పెరిగిన సిలిండర్ ధర, అరకొర సబ్సిడీ కారణంగా ఉజ్వల స్కీమ్ అసలు లక్ష్యం నెరవేరడం లేదని పేర్కొన్నారు. గత అయిదేళ్లలో 4.13 కోట్ల మంది ప్రజలు ఒక్క గ్యాస్ సిలిండర్‌నూ రీఫిల్ చేసుకోలేదని, 7.67 కోట్ల మంది కేవలం ఒక్కసారి మాత్రమే గ్యాస్‌ను రీఫిల్ చేసుకున్నారని పేర్కొన్నారు.

కేంద్రమంత్రి రామేశ్వర్ తేలి పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు ఇచ్చిన సమాధానాన్ని ఉటంకిస్తూ ఇలాగైతే పథకం లక్ష్యం ఎలా నెరవేరుతుందంటూ ప్రశ్నించారు.



# బెయిల్‌పై వచ్చి మళ్లీ అదేయువతిపై లైంగిక దాడి

**జబల్‌పూర్,ఆగస్టు 3:** ఓమైనర్‌పై లైంగిక దాడికి పాల్పడి అరెస్టు అయిన వ్యక్తి బెయిల్‌పై విడు దలయి అదే బాధితురాలిపై అదే దుశ్చర్యకు మళ్లీ ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్‌జిల్లాలో చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన నెలరోజుల తర్వాత బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేసింది. వివరాల్లోకెళితే ప్రస్తుతం 19 ఏళ్ల వయుగల యువతిపై రెండేళ్లక్రితం అంటే 2020లో ఆమె మైనర్‌గా ఉన్న సమయంలో నిందితుడు వివేక్‌పటేల్ లైంగికదాడికి పాల్ప డ్డాడు. దాంతో ఆతడిని అరెస్టుచేయగా ఏడాది తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. అయితే నెలరోజులక్రితం నిందితుడు తన స్నేహితుడితో కలిసి మరోసారి ఆ యువతి ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించాడు. ఆమెను కత్తితో బెది రించి మరోసారి లైంగిక దాడికి పాల్ప డ్డాడు. ఈ ఘటనను విడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేస్తానని బెదిరించాడని బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదుచేసింది. గతంలో నమోద యిన కేసును కూడా ఉపసంహరించుకోవాలని కూడా నిందితుడు బెదిరించాడని పోలీసులకు వివరించింది. కేసు నమోదు చేసుకుని నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఇంట్లో ఆమె ఒంటరిగా ఉన్న టైమ్‌లో కత్తితో బెదిరించి తన స్నేహితుడితోకలిసి మరీ ఈ లైంగిక దాడికి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదుచేసింది. పరారీలో ఉన్న వివేక్‌నుంచి తనకు ప్రాణహాని ఉందని బాధితురాలు చెపుతోంది.

# ధరణితో మారిన భూ హక్కులు

**వ్యక్తిగత అవసరాల కోసం భూములు విక్రయిస్తున్న రైతులు**

**వెంచర్లుగా మారుస్తున్న రియల్టర్లు .. ఒకే భూమికి రెండు రకాల రిజిస్ట్రేషన్లు**

**హైదరాబాద్, ఆగస్టు 03, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్ని భూ సమస్యలకు పరిష్కారంగా రూపొందించిన ధరణి పోర్టల్‌తో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యక్తిగత అవసరాల కోసం రైతులు సాగుభూమిని విక్రయిస్తుండగా ఆ భూమిని కొన్న వ్యక్తులు వెంచర్లుగా మారుస్తున్నారు. అయితే, ధరణి పోర్టల్‌లో ఇంకా భూమిని విక్రయించిన వారినే యజమానులుగా చూపించడంతో పాటు రైతు బంధు డబ్బులు కూడా అందుతుండటంతో భూ విక్రేతలు, కొనుగోలుదారులకు మధ్య యాజమాన్య హక్కుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు జిల్లాలలో ఈ సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయి. వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రియల్టర్లు నాన్ అగ్రికల్చర్ ఫీజు చెల్లించి వెంచర్లుగా మారుస్తుండగా, ధరణి పోర్టల్‌లో వాటిని మళ్లీ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. దీంతో ఒకటే భూమిని సాగుభూమిగా, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు చూపిస్తున్నాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూములను పట్టా భూములుగా పరిగణించి పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ప్లాట్లుగా విక్రయించిన భూములను మళ్లీ సాగు భూములుగా మారుస్తున్నారు. ఆ తరువాత రైతు బంధు సొమ్ము ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో ఏనాడో భూములను అమ్మేసుకున్న వారికి కొత్త పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. దీని ప్రకారం...భూమిని విక్రయించిన వారికి యాజమాన్య హక్కులు రావడంతో అప్పటికే వారి వద్ద కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చిన రియల్టర్లు, ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులతో సంబంధిత భూమిపై తమకే హక్కులు ఉన్నాయంటూ గొడవలకు దిగుతున్నారు. దీంతో ధరణి పోర్టల్ తప్పిదాల కారణంగా రియల్టర్ల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితమే కొనుగోలు చేసినట్లుగా సేల్ డీడ్ చూపించి నప్పటికీ విని పించుకోవడం లేదనీ, తమ వద్ద పాసు పుస్తకాలు ఉన్నాయంటూ దాడులకు దిగుతున్నారని పేర్కొంటు న్నారు.

అయితే, సమస్యను గుర్తించినప్పటికీ ధరణి పోర్టల్‌లో ఎలాంటి ఆప్షన్లు లేని కారణంగా ప్లాట్లుగా మారిన భూముల క్లాసిఫికేషన్ మార్చలేక పోతున్నామని రెవెన్యూ అధికారులు పేర్కొంటుండటం విశేషం.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా టాటా-యశ్వంతపూర్-టాటా వీక్లీ ఎక్స్‌ప్రెస్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే టాటా-యశ్వంతపూర్-టాటావీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గురువారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో రద్దు చేసిన రైళ్లను రైల్వే శాఖ దశలవారీగా పునరుద్ధరిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో తాజాగా ఉభయ తెలుగు రాష్ట్రాలమీదుగా టాటా-యశ్వంతపూర్-టాటా వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు నెంబర్ 18111/12 వారాంతపు సర్వీసులను ఈ నెల 04 గురువారం నుంచి పునరుద్ధరిస్తున్నారు. టాటా-యశ్వంతపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ : టాటానగర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 18111 వీక్లీ ఎక్స్‌ప్రెస్ సర్వీసు ఈ నెల 04 నుండి ప్రతి గురువారం సాయంత్రం 6:35 గంటకు టాటానగర్ నుంచి బయలుదేరి, చక్రధర్‌పూర్ 07:20/30, రూర్కేల రాత్రి 9:00/05, జర్సుగుడ 10:35/40, సాంభల్పూర్ 11:26/35, బార్ఘర్ అర్ధరాత్రి 12:17/19, బాలన్గీర్ 01:15/20, తిత్లాఘర్ 02:20/30, కశింగా 02:43/45, మునిగుడ 3:53/55, రాయఘడ్ 05:20/25, పార్వతీపురం శుక్రవారం ఉదయం 6:05/07, బొబ్బిలి 6:30/32, విజయనగరం 07:15/20, విశాఖపట్నం 08:35/55, సామర్లకోట 11:04/05, రాజమండ్రి 11:48/50, ఏలూరు మధ్యాహ్నం 01:04/05, విజయవాడ 02:20/35, ఖమ్మం సాయంత్రం 5:01/02, వరంగల్ 06:29/31, మౌలాలి రాత్రి 09:02/03, సికింద్రాబాద్ 09:19/29, లింగంపల్లి 10:04/05, వికారాబాద్ 10:41/42, తాండూరు 11:29/30, చిత్తాపూర్ అర్ధరాత్రి 12:14/15, యాద్గీర్ 12:57/58, రాయచూర్ 02:08/10, మంత్రాలయం 02:34/35, ఆధోని 03/09/10, బళ్లారి తెల్లవారు జామున 04:50/55, మొలకల మూరు శనివారం ఉదయం 6:14/15, చెల్లికెర 6:54/55, చిత్రదుర్గ 07:23/25, బిరూర్ 08:53/55, కదూర్ 09:04/05, అరిసికెర 09:40/45, తుమకూరు 11:10/12, చిక్‌బన్వారా 12:01/02, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 1:40 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి టాటా నగర్ వెళ్లే నెంబర్ 18112 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12 : 30 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, తుమ్కూర్ 1 :19/20, అరిసికెర 2:35/40, కదూరు 03:11/12, బీరూర్ 03:21/22, చిత్రదుర్గ సాయంత్రం 04:43/45, చెల్లికెర 05:19/20, మొలకలమూరు 6:09/10, బళ్లారి రాత్రి 09:35/40, ఆధోని 11:39/40, మంత్రాలయం అర్ధరాత్రి 12:09/10, రాయచూరు 12:41/43, యాద్గీర్ 01:46/47, చిత్తాపూర్ 02:41/42, తాండూరు తెల్లవారుజామున 03:27/28, వికారాబాద్ 4:07/08, లింగంపల్లి 4:46/47, సికింద్రాబాద్ సోమవారం ఉదయం 05:58/6:05, మౌలాలి 6:19/20,
వరంగల్ 9:04/05, ఖమ్మం 10:17/18, విజయవాడ మధ్యాహ్నం 12:05/20, ఏలూరు 01:04/05, రాజమండ్రి 02:24/25, సామర్లకోట 03:14/15, విశాఖపట్నం రాత్రి 8:05/25, విజయనగరం 09:23/28, బొబ్బిలి 10:16/18, పార్వతీపురం 10:40/42, రాయఘడ్ 11:25/30, మునిగడ్
అర్ధరాత్రి 12:18/20, కశింగ 1:13/15, తిత్లాపూర్ 01:40/50, బలన్గీర్ 02,:41/46, బార్ఘర్ 03:48/50, సాంబల్పూర్ తెల్లవారుజామున 4:40/50, జర్సుగుడ మంగళవారం ఉదయం 6:20/25, రూర్కేలా 07:45/50, చక్రధర్‌పూర్ 9:18/20, టాటానగర్‌కు 10:50గంటలకు చేరుకుంటుంది.

# ఆర్టీసి చైర్మన్ మల్లికార్జున రెడ్డికి అనంతలో ఘనంగా సన్మానం



**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** ఆర్టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి బుధవారం అనంతపురం నగరానికి వచ్చిన సందర్భంగా వైఎస్ఆర్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్టిసి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్టిసి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి చేయాల్సిన పనులను వైఎస్ఆర్ ఎంప్లాయీస్ యూనియన్ జోనల్, రీజనల్, డిపో నాయకులు మల్లికార్జున దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారి సమస్లయను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టిసి సంస్థ చేస్తున్న కార్యక్రమాలను, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఆర్టిసి చైర్మన్ మల్లికార్జున రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ ఎంప్లాయిస్ అసోషియేషన్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ఎస్.నాయక్, జోనల్ విశ్వనాథ్‌రెడ్డి, జోనల్ యూనిట్ సెక్రెటరీ ఎంవిఆర్.రెడ్డి, డిపో సెక్రెటరీ డి.సోమశేఖర్, రీజనల్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, రీజనల్ సెక్రెటరీ సి.గోపాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**చిన్నగంజాం, ఆగష్టు 3, ప్రభాతవార్త:** మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలంలోని మున్నంవారిపాలెం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై పీతా నాగబాబు కథనం ప్రకారం.. మండలంలోని మున్నంవారిపాలెం గ్రామానికి చెందిన కోకి పుప్పలమ్మ(40) చిన్న చితక పనులు చేస్తూ జీవించేది. నాలుగు సంవత్సరాల క్రితం మృత్యురాలు భర్త చనిపోయాడు. అప్పటి నుండి పిల్లలతో ఉండేది. గత కొంత కాలం నుండి సోపిరాల నూనె నాగరాజుతో వివాహేతర సంబంధం పెట్టుకొని తనకు సంబంధించిన 3 లక్షల నగదును అతనికి ఇచ్చింది. ఈ డబ్బులు తిరిగి తీసుకునే విషయమై మంగళవారం ఉదయం ఘర్షణ జరగగా మనస్థాపంతో చిన్నగంజాం పెట్రోల్ బంకు సమీపంలో పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరింది. స్థానికులు గమనించి బంధువులకు సమాచారం ఇవ్వగా చిన్నగంజాం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లేలోగా పరిస్థితి విషమించడంతో చీరాల ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మంగళవారం రాత్రిమరణించారని ఎస్సై తెలిపారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఆసుపత్రికి పంపి మృతురాలు కుమారుడు కోకి శివనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉమామహేశ్వరి బలవన్మరణం వెనుక పాత్ర ఎవరిది?

### చంద్రబాబు పెట్టిన మానసిక క్షోభకు ఎందరో బలయ్యారు..

### సిబిఐ విచారణ కోరవచ్చు కదా!: విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** స్వర్గీయ ఎన్టీఆర్ కూతురు ఉమామహేశ్వరి బేలగా ఆత్మహత్య చేసుకుందంటే ఎవరూ నమ్మడం లేదని, సీబీఐ దర్యాప్తు కోరి నిజం నిజం నిగ్గు తేల్చాలి బాబన్నా? అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను ప్రస్తావించారు. స్వర్గీయ ఎన్టీఆర్ కూతురు ఉమామహేశ్వరి మరణంపై అనుమానాలున్నాయని, మా చంద్రన్న వేధించాడా? లేదా ఇంకెవరైనా చంపి ఉరివేశారా? అనేది నిగ్గుతేల్చాలన్నారు. ఉమామహేశ్వరి బలవన్మరణం వెనుక తమ పాత్ర లేకుంటే తండ్రీకొడుకులిద్దరూ సీబీఐ విచారణ కోరవచ్చు కదా? అని ప్రశ్నించారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ మరణానికి ఆయన అల్లుడు, పూర్వ సీఎం నారా చంద్రబాబునాయుడు పెట్టిన మానసిక క్షోభే కారణమనేది నిర్వివాదాంశం అని విజయసాయిరెడ్డి వివరించారు. 1994 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడింటే రెండు వంతుల మెజారిటీతో గెలిచి రామారావు మూడోసారి సీఎంగా ప్రమాణం చేశారన్నారు. కనీవినీ ఎరగని ఆధిక్యంతో సీఎం పదవి అధిష్టించిన మామ ఎన్టీఆర్‌ను ఏడాది కూడా తిరగకుండానే పదవీచ్యుతిడిని చేయాలని అప్పట్లో చంద్రబాబు ఆరంభం నుంచే కుట్రలు, కుతంత్రాలకు తెరతీశాడన్నారు. అప్పటికి ఏడాది ముందే ఎన్టీఆర్ రచయిత్రి లక్ష్మీపార్వతిని పెళ్లాడారన్నారు. 1985లో భార్య బసవరామ తారకం మరణానంతరం కుటుంబసభ్యులు తన ఆలనాపాలనా పట్టించుకోకుండా ముఖం చాటేయడంతో ఏకాకి అయిన ఎన్టీఆర్‌కు దగ్గరయ్యారు లక్ష్మీపార్వతి అని పేర్కొన్నారు.

అయితే, ఆమెతో తమ తండ్రి రెండో వివాహాన్ని ఆయన కుటుంబ సభ్యులు ఆమోదించకపోవడం చంద్రబాబుకు పదునైన ఆయుధంగా మారిందన్నారు. టీడీపీలో గ్రూపు రాజకీయాలు ఉధృతస్థాయిలో మొదలుబెట్టారు చంద్రబాబు అని విజయసాయిరెడ్డి వివరించారు. లక్ష్మీపార్వతి పేరు చెప్పి చంద్రబాబు టీడీపీ శాసనసభా పక్షంలో చెప్పుకోదగ్గ సంఖ్యలో పార్టీ ఎమ్మెల్యేలను తన వర్గంగా కూడగట్టడాన్ని ఎన్టీఆర్ స్వయంగా చూశారని, అయినా.. అల్లుడ్ని అదుపు చేయలేపోయారని వివరించారు. ఎప్పుడు లేని విధంగా రెండు శాఖలను అంటే ఆర్థిక, రెవెన్యూ శాఖలను చంద్రబాబుకు ఎన్టీఆర్ అప్పగించారని, స్పీకర్‌గా కూడా చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన యనమల రామకృష్ణుడ్ని నియామకం చేసేందుకు ఎన్టీఆర్ అంగీకరించారని పేర్కొన్నారు. ప్రజల కోర్కెల ఆధారంగా నా విధానాలు రూపొందించాను. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నేను కృషిచేస్తున్నాననే భావనతో వారు నాపై నమ్మకం ఉంచారు' అని 1995 ఆగస్టు 16న జరిగిన ఓ కార్యక్రమంలో రామారావు ఆవేశపూరితంగా మాట్లాడారన్నారు. బాబు వెన్నుపోటు పొడుస్తారని కానీ... రహస్య సమాలోచనలతో కుట్ర చేస్తారని అని కానీ రామారావు అంచనా వేయలేకపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఇంటెలిజెన్సీ విభాగాన్ని సైతం చంద్రబాబు గుప్పెట్లో పెట్టుకున్నారన్నారు.

వాస్తవాలు ఎన్టీఆర్‌కు తెలియకుండా అన్ని రకాల ప్రభుత్వ వ్యవస్థలను తన కనుసన్నల్లో చంద్రబాబు నడిపించారని విజయసాయిరెడ్డి ట్వీట్టర్ వేదికగా వివరించారు. చంద్రబాబు క్షోభ హరికృష్ణకూ తప్పు లేదన్నారు.

కోడెల శివప్రసాదరావును సైతం దారుణంగా వాడుకుని వదిలేశారన్నారు. ఎన్టీఆర్ నాలుగో, ఆఖరి కూతురు కంఠంనేని ఉమామహేశ్వరి ఆత్మహత్య చేసుకోవడానికి ఆమెపై ఉన్న మానసిక ఒత్తిడి కారణమని, ఆమె కుటుంబ సభ్యులే మీడియాకు వెల్లడించారని విజయసాయిరెడ్డి వివరించారు. ఉమామహేశ్వరి చివరి రోజుల్లో ఎదుర్కొన్న మానసిక ఒత్తిడి, భరించలేకపోయిన క్షోభకు చాలా వరకు కారణం ఆమె బావ నారా చంద్రబాబునాయుడు, ఆయన కొడుకు నారా లోకేష్ అనే అరోపణలు కూడా వచ్చాయన్నారు.

# రోడ్డుపైన ప్రసవ నొప్పులతో మహిళ సేవలందించిన 108 వాహన సిబ్బంది



**అద్దంకి , ఆగష్టు 03 ప్రభాతవార్త :** రోడ్డుపైనే ఒక గర్భిణీ స్త్రీ ప్రసవ వేదన పడుతుండగా 108సిబ్బందికి సమాచారం అందింది. వెంటనే 108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకొని గర్భిణీ స్త్రీని వాహనంలోకి ఎక్కించుకొని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు బయలుదేరారు. ప్రసవ నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బందిలోని ఇఎంటి రవికుమార్, ఆమెకు వాహనంలోనే కాన్పుచేశారు. ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఎక్కడో పక్క రాష్ట్రం నుండి బ్రతుకుదెరువు కోసం వచ్చిన వారు వసతులు లేక సరైయిన సమాచారం లేక, జె.పంగులూరు మండలంలోని జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్ ప్రక్కన ప్రసవ వేదన పడుతుండగా, పరిశరాల వారు 108కి సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన బుధవారం చోటు చేసుకుంది. 108 వాహనంలో సిబ్బంది తల్లి, బిడ్డను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో 108 సిబ్బందిలోని రవికుమార్, పైలట్ కరీంబాషాలు చూపిన చోరవకు పలువురు అభినందిస్తున్నారు. ఇది ఇలా వుండగా, ఈ సంఘటనపై సమాచారం అందుకున్న కొరిశపాడు ప్రాజెక్టు సిడిపిఒ కృష్ణకుమారి, అద్దంకిలోని ఏరియా సూపర్‌వైజర్ పద్మావతికి జరిగిన విషయంపై సమాచారం ఇచ్చి అంగన్‌వాడీ కార్యకర్తను వెంటనే వెంటబెట్టుకొని ఆసుపత్రికి వెళ్లి తల్లిబిడ్డకు అవసరమైన సేవలు అందించాలని అదేశించారు. వెంటనే స్పందించిన సూపర్‌వైజర్ అందుబాటులో వున్న అంగన్‌వాడీ టీచర్లు చంద్రమతి, ధనలక్ష్మి, పుష్పమ్మ, పార్వతి లక్ష్మీదుర్గ తదితరలను వెంటబెట్టుకొని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆ బాలింతకు అవసరమైన నూనె, పాలు, తదితర సామాగ్రిని కూడ అందజేశారు. అయితే బాలింత రాజస్థాన్ రాష్ట్ర వాసిగా భావిస్తున్నారు. భాషా పరమైన సమస్యతో అంగన్‌వాడీ సిబ్బందికి ఆమె ఏమి చెబుతుందో అర్థం కాకపోయినప్పటికీ గర్భవతి ప్రసవించినప్పుడు ఎటువంటి చర్యలు తీసుకోవాలో, ఎటువంటి సేవలను, వస్తు సామాగ్రిని, ఆహార పదార్థాలను అందించాలో అందించి సేవలందించారు.

# నాకేం జరిగినా.. పూర్తి బాధ్యత సిఎం జగన్‌దే!

- సిఐ సురేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 3 ప్రభాతవార్త:** రాయలసీమకు చెందిన గత ముఖ్యమంత్రుల పాలనలో రాష్ట్రానికి అంతా నష్టమే తప్ప లాభం జరగలేదని,ఆ విషయాలను ప్రజలకు వివరించాలని తాను రాయలసీమ పర్యటనకు వస్తే అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ నాపై దాడులు చేయిస్తున్నారని,తనకు జరగరానిది ఏమైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా॥కెఎ.పాల్ అన్నారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం 5 గంటలకు తాను ఎస్వీ యూనివర్సిటీ హాస్టల్‌కు వెళ్లి అక్కడున్న విద్యార్థులతో వారి సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు.వారు వివిధ కారణాలు చెప్పారని,తాను కూడా ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పానన్నారు.అలాగే పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్దకు వెళ్లడానికి అవకాశం ఉందా అని అడిగితే ఎస్వీయూకు చెందిన వైసిపి విద్యార్థి యూనియన్ నేత ప్రేమ్‌కుమార్ ఉందన్నాడు.అతని మాటలు నమ్మి తాను అనుచరులతో కలిసి వెళ్లేలోపే అతను ఎవరికి ఫోన్ చేశాడో కానీ 5-45 గంటలకు ఎంఆర్.పల్లి సిఐ సురేందర్‌రెడ్డి పోలీసు సిబ్బందితో అక్కడికొచ్చి అనుమతి లేకపోయినా అక్రమంగా వచ్చావని, తనపై కేసు నమోదు చేయడమే కాకుండా తన చేతులు మెలితిప్పారని వాపోయారు.200 కోట్ల మంది ప్రజలకు,9 మంది ప్రధానులకు, ఆరుగురు ముఖ్యమంత్రులకు నా చేతులతో ఆశీర్వాదం చేశాను.అలాంటిది నా చేతులనే ఆ సిఐ మెలితిప్పాడు.గంటన్నర సేపు తనను కదలనివ్వకుండా సిఐ కట్టుదిట్టం చేశాడు.డిఎస్పీ నరసప్ప సంఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు పరిశీలించి తనను వదిలిపెట్టడం జరిగిందన్నారు.తనను అవమానం చేసిన సిఐ సురేందర్‌రెడ్డిని తక్షణం సస్పెండ్ చేయాలని,లేని పక్షంలో తానే ఆ పని చేస్తానని సిఎం జగన్‌ను హెచ్చరించారు.జగన్ తండ్రి వైఎస్ఆర్ సిఎం కాక ముందు నుండి తన శిష్యుడేనని,జగన్ తాత,తల్లి,చెల్లెలు షర్మిల,బావ బ్రదర్ అనిల్,చిన్నాన్న వివేకానందరెడ్డి అందరూ తనవద్ద ఆశీర్వాదం తీసుకున్నవారేనన్నారు. తనకు సెక్యూరిటీ ఇప్పించాలని సెంట్రల్ యూనియన్ మినిస్టర్ సిఎం జగన్‌కు లేఖ రాస్తే ఇంతవరకు స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాను సిబిఐ డైరెక్టర్‌కు పలుమార్లు జగన్ బెయిల్ రద్దు చేయవద్దని లేఖలు రాయడం జరిగిందన్నారు. ఈ అహంకారం చూపించే చంద్రబాబు ఇంటికి పరిమితమయ్యాడు. 2019లో అతను గెలవకూడదని రాత్రి పగలు ప్రార్థనలు చేశాను. అందుకే ఘోరంగా ఓడిపోయాడు. ఇప్పుడు జగన్ కూడా అదే తరహాలో ప్రవర్తిస్తున్నాడు.తాను శపిస్తే 2024లో చంద్రబాబు లాగే జగన్ కూడా డిపాజిట్లు కోల్పోయి ప్రతిపక్షంలో ఉంటాడని ధ్వజమెత్తారు. ఆఖరుగా ఆయన మాట్లాడుతూ ఈరోజు కడపలో సాయంత్రం సమావేశం ఉందని,అలాగే గురువారం అనంతపురంలో,శుక్రవారం కర్నూలులో ఉంటుందని, సోమవారం సాయంత్రంలోపు సిఐ సురేందర్‌రెడ్డి తనకు క్షమాపణ చెప్పాలని,లేని పక్షంలో అతనిని సస్పెండయినా చేయించాలని సిఎం జగన్‌ను డిమాండ్ చేశారు.

# బాలిక స్కూటీని ఢీకొట్టిన కారు

### బాధితురాలిని పెళ్లి చేసుకోవాలని భయపెట్టిన నిందితులు



బాధితురాలి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న వడిత్యా శంకర్ నాయక్

**అనంతపురం, ఆగస్టు 03, ప్రభాతవార్త బ్యూరో:** బాధితురాలు మైథిలికి తాము అండగా నిలబడతామని, నిదింతులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని ఎస్‌టి కమీషన్ సభ్యులు వడిత్యాశంకర్ నాయక్ తెలియజేశారు. కళ్యాణదుర్గం పట్టణంలో నివశిస్తున్న మైథిలి అనే ఇంటర్ రెండవ సంవత్సరం బాలిక స్కూటీపై వెళుతుండగా కారుతో ఢీ కొట్టి, అడవిలోకి తీసుకెళ్ళి పెళ్ళి చేసుకోవాలని తమ్ముడు వరుసయ్య బాస్కర్, కుళ్ళాయప్పలు బలవంతం చేసిన సంఘటనపై స్పందించిన ఎస్‌టి కమీషనర్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ బాలికను బుధవారం విద్యుత్ నగర్ సమీపంలోని కుమార్ ఆసుపత్రికి చికిత్స పొందుతుండగా నేరుగా పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందులో మూడవ వ్యక్తి అయిన వివేక్ సహకారంతో వారి నుండి తప్పించుకొని బయటపడినట్లు బాధితురాలు తెలిపిందన్నారు. ఇలాంటి సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధితురాలికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం, ఎస్‌టి కమీషన్ అండగా ఉంటుందని, నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా కఠినంగా శిక్షించడమేకాకుండా కమీషన్ తరఫున బాధితురాలికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గిరిజన స్త్రీలేకాకుండా రాష్ట్రంలో ఏ ఇతర స్త్రీలపైనా ఎలాంటి అత్యాచారాలు జరిగకుండా ఉండేందుకు ప్రభుత్వం దిశ చట్టాన్ని, దిశాయాప్‌ను తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులునాయక్, జిల్లా అధ్యక్షులు సాక్షి ఆనంద్, రాయలసీమ యువజన అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాకే చిరంజీవి, జిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవనాయక్, వైఎస్ఆర్‌సిపి ఎస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ నాయక్, అనంతపురం మార్కెట్‌కమిటీ మెంబర్ రాజునాయక్, శ్రీశైలం రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

## నీట మునిగిన పంటలు - ఇళ్లలోకి చేరిన వర్షపునీరు

**ఆస్పరి,ఆగస్టు 3,ప్రభాతవార్త:** మండలంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షానికి వాగులు,వంకలు పొంగిపొర్లి పంటలు నీటిమయమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి నుండి ఓ మోస్తారు నుండి భారీ వర్షం కురవడంతో మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరి పంటలు జలమయమయ్యాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాగులు,వంకలు నిండి పొలాల్లోకి వర్షపునీరు చేరడంతో రైతులు పంట పొలాలు దెబ్బతిన్నాయి. మండలంలోని ఆస్పరి,





తంగరడోన,బిల్లేకల్లు,పుటకలమర్రి,వలగొండ, ముత్తుకూరు,అట్టేకల్లు,కారుమంచి,డి కోటకొండ,చిగలి తదితర గ్రామాల్లోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి వర్షపునీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పుప్పాలదొడ్డి వంక,హంద్రీనీవా నల్లవాగు వంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం కురవడంతో పత్తి,వేరుశనగ,ఉల్లి,మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు చెబుతున్నారు.బిల్లేకల్లు,అట్టేకల్లు గ్రామాల్లో వర్షపునీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు డీజిల్ మోటర్లు పెట్టి పైపుల ద్వారనీటిని బయటకు తీశారు. అలాగే పలుచోట్ల చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. పంటనష్టం అంచనా వేసి ప్రభుత్వానికి పంపుతాం. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పంటలు నీట మునిగి దెబ్బతిన్న పంటలను సర్వేచేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వ్యవసాయాధికారి మునెమ్మ తెలిపారు.

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 113.23 | 18,000 | 18,000 |
| నారాయణపూర్ | 37.64 | 36.35 | 20,000 | 23,310 |
| ఉజ్జయిని | 117.24 | 106.48 | 3,108 | 625 |
| జూరాల | 9.66 | 8.07 | 52,600 | 46,848 |
| తుంగభద్ర | 105.86 | 100.76 | 69,233 | 85,136 |
| శ్రీశైలం | 215.81 | 199.27 | 71,235 | 75,305 |
| నాగార్జునసాగర్ | 312.05 | 232.14 | 10,488 | 9,711 |
| మూసి | 4.46 | 2.80 | 4,876 | 4,876 |
| పులిచింతల | 45.77 | 38.41 | 3,780 | 10,400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 95.04 | 4,133 | 6,381 |
| సింగూరు | 29.91 | 28.51 | 3,125 | 3,125 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 12,600 | 12,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 76.42 | 17,210 | 13,150 |
| మధ్యమానేరు | 27.50 | 20.28 | 7,500 | 9,859 |
| దిగువ మానేరు | 24.07 | 21.14 | 15,637 | 14,361 |
| కడెం | 7.60 | 3.91 | 2,763 | 2,763 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.85 | 15,513 | 15,513 |



చికిత్సపొందుతున్న ఎస్ఐ వినయ్, దాడి చేసిన దుండగులు పవన్ సింగ్, సంజయ్ సింగ్

## ఎస్ఐపై మారణాయుధంతో దాడి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), ఆగస్టు 3, ప్రభాతవార్త:** అర్ధరాత్రి వేళలో రోడ్లపై తాగి సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ ప్రశ్నించినందుకు ఎస్ఐపై మారణాయుధంతో దాడి చేసిన సంఘటన మారేడ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఉత్తర మండలం అడిషనల్ డిసిపి వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మారేడ్‌పల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న వినేయ్‌కుమార్ మంగళవారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వెస్ట్ మారేడ్‌పల్లి ఓం శాంతి ఫుడ్ టిఫిన్ సెంటర్ సమీపంలో యాంకర్ వార్మింగ్ హిల్స్ అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న దినేశ్ ఇంట్లో మోండా మార్కెట్‌లో వాచమెన్‌గా పనిచేస్తున్న టుమాట పవన్ సింగ్ 24 వృత్తిరీత్యా వాచ్‌మెన్, యాపాల్ ప్రాంతానికి చెందిన టుమాట సంజయ్ సింగ్ 22 అనే ఇద్దరు వ్యక్తులు దినేశ్ ఇంట్లో మద్యం సేవించారు. అర్ధరాత్రి 3 గంటల సమయంలో పవన్ సింగ్, సంజయ్ సింగ్‌లు ద్విచక్రవాహనంపై బయటికి వెళ్తుండగా విధి నిర్వహణలో ఎస్ ఐ వినేయ్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వారిని ఎవరు మీరు, ఎక్కడికి వెళ్తున్నారని ప్రశ్నించగా పవన్ సింగ్ చేతిలో ఉన్న స్క్రూ డ్రైవర్‌తో పొత్తికడుపులో, వెనుక వీపుపై పొడిచి పారిపోయారు. ఎస్ఐ వినేయ్‌పై దాడి చేసిన పవన్ సింగ్, సంజయ్ సింగ్‌లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో పవన్‌పై పిడీచట్టం నమోదైనట్లు తెలిపారు. గాయపడ్డ ఎస్ఐ వినేయ్‌ని సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ దాడి చేసిన నిందితులను వీలైనంత త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో మహంకాళి ఏసిపి రమేష్, మారేడ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నేతాజీలు పాల్గొన్నారు.

# మన ఊరు- మన బడితో ప్రభుత్వ స్కూళ్లకి ఆధునిక వసతులు

- రూ. 7289 కోట్లతో 26,065 పాఠశాలల్లో మౌలిక వసతులు
- 20 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
- పైలట్ ప్రాజెక్టుగా 4 ప్రభుత్వపాఠశాలల్లో రూ. 3.57 కోట్లతో పనులు

**హైదరాబాద్, ఆగస్టు3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం కోసం రూ. 7289 కోట్ల 54 లక్షల రూపాయలు కేటాయించింది. ఈ పనులతో రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 19,84,167 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్స్, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి సరిపడా ఫర్నిచర్, పాఠశాల మొత్తం పెయింటింగ్ వేయడం, పెద్ద చిన్న మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డ్స్, ప్రహరి గోడలు, కిచెన్ షెడ్స్, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్‌రూమ్స్, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ విద్య ఏర్పాటు చేయడం జరుగుతుంది. మూడు సంవత్సరాలలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది. మార్చి 8, 2022న వనపర్తి జిల్లాకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మన ఊరు- మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్




ప్రోగ్రామ్‌గా చేపట్టి మూడు సంవత్సరాలలో పూర్తి చేయడం జరుగుతుంది. మొదటి దశలో 13 లక్షల మంది విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుతం విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 పాఠశాలలో పనులు ప్రారంభించడం జరిగింది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ. 3497.62 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ పనులన్నీ పాఠశాల నిర్వహణ కమిటీల ద్వారా అమలు చేయడం జరుగుతుంది. ఎంపిక చేసిన పాఠశాలలో పనుల మంజూరు బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించడం జరిగింది. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లోంచి 40 శాతం నిధులను పంచాయతీరాజ్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లలో కొంత శాతం నిధులను ఈ పథకం కోసం కేటాయించనున్నారు. అలాగే కార్పొరేట్ కంపెనీల నుంచి విరాళాలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రామ్‌ల ద్వారా నిధులను సమకూర్చడం జరుగుతుంది. మొదటి దశలో భాగంగా మండలాన్ని యూనిట్‌గా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా 9,123 పాఠశాలల రూపు రేఖలు మార్చే యజ్ఞానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కూడా పెరిగింది. ఈ పథకాన్ని ప్రారంభించేనాటికి నాలుగు పాఠశాలలను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చేసి సిద్ధంగా ఉంచారు.

రూ. 3.57 కోట్లతో రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జడ్‌పిహెచ్ఎస్ జిల్లెలగూడ, రాజేంద్రనగర్ మండలం జడ్‌పిహెచ్ఎస్ శివరాంపల్లి, హైదరాబాద్ జిల్లా గన్‌ఫౌండ్రీలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, మోడల్ బాలికల, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, మహబూబియా(బాలికల)లను మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించడం జరిగింది. ఈ పాఠశాలలను ఆధునిక వసతులు, ఆకర్షణీయమైన గోడ చిత్రాలతో విద్యార్థులలో సృజనాత్మకతగా తీర్చిదిద్దడం జరిగింది. తొలివిడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 9,123 పాఠశాలలు అనగా 5,399 ప్రాథమిక, 1,009 ప్రాథమికోన్నత, 2,715 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారికారు 12 అంశాలకు సంబంధించిన అంచనాలతో ప్రతిపాదనలు రూపొందించి కలెక్టర్ల నుంచి పరిపాలనాపరమైన ఆమోదంతో కొన్ని జిల్లాల్లో పనులు కూడా మొదలు పెట్టడం జరిగింది.

## 5 నుంచి 15 వరకు అన్ని మ్యూజియంలలో ప్రవేశం ఉచితం

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా ఆగస్టు 5 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్రంలో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్ని మ్యూజియంలు, ఇతర పర్యాటక కేంద్రాలలో ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. స్వదేశీయులతో పాటు విదేశీయుల నుంచి ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయబోమని స్పష్టం చేశారు. గోల్కొండ, చార్మినార్‌తో పాటు ఇతర సందర్శన ప్రదేశాలను పర్యాటకులు ఉచితంగా చూడొచ్చని అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ఆబ్కారీ, టూరిజం, క్రీడా, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇంగ్లండ్‌లోని బర్మింగ్‌హామ్ నగరంలో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల పరిశీలనకు వెళ్లిన మంత్రికి అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐలు, టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదనీ, వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అత్యుత్తమ క్రీడా పాలసీని రూపొందిస్తున్నామనీ, ఇందులో భాగంగానే బర్మింగ్‌హామ్‌లో జరుగుతున్న కామన్వెల్త్ క్రీడల పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. మంత్రి శ్రీనివాసగౌడ్ వెంట జాతీయ హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ చైర్మన్ జగన్మోహన్‌రావు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వరరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్ ముందు రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వార్థపరుడంటూ టిపిసిసి పిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ విమర్శించారు. బుధవారం గాంధీ భవన్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు తగుల వెట్టారు. ఈ సందర్భంగా రోడ్డుపై వెళుతున్న కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. బారీ కేడ్ల వద్దనే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మెట్టుసాయికుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టుల కోసం రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారుతున్నాడన్నారు. కాంగ్రెస్‌పార్టీ టికెట్‌పైన గెలిచిస్వార్థంతో తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు క్షమించరన్నారు.

## నమ్మక ద్రోహానికి వారసుడు రాజగోపాల్‌రెడ్డి

### టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షతో మునుగోడు ఎమ్మెల్యే అయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిసిగ్గుగా కుంటిసాకులు చెబుతూ కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నాననడం అవకాశవాదానికి నిదర్శనం అని టిపిసిసి కార్యదర్శి బండి సుధాకర్‌గౌడ్ విమర్శించారు. రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రెస్‌పార్టీ అనేక అవకాశాలు ఇచ్చిందన్నారు. నమ్మక ద్రోహానికి వారసుడిగా తయారై, స్వార్థ పూరిత, వ్యక్తిగత లాభాపేక్షతో పార్టీ ఫిరాయిస్తున్నాడన్నారు. 2018 ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి పిపిసిసి అధ్యక్షుడు కాకపోయినా దాదాపు 50మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం చేసి కాపాడుకున్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇదే బిజెపి నాయకులైతే రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసినా దాన్ని వదిలేసుకున్నారన్నారు. ప్రలోభాలకు లొంగకుండా తిరస్కరించి, కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ఎండగడుతూ, అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్న వ్యక్తి అన్నారు. మెజార్టీ నాయకులు అభిప్రాయం మేరకు కాంగ్రెస్ హైకమాండ్ పిసిసి అధ్యక్షుడిగా నియమించిందన్నారు. ఈ సమయంలో రేవంత్‌రెడ్డికి అందరం అండగా నిలిసి మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు.

## టిఆర్ఎస్‌కి, బిజెపికి రేవంత్‌రెడ్డినే టార్గెట్

### టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** టిఆర్ఎస్‌కి, బిజెపికి టిపిసిసి రేవంత్‌రెడ్డినే టార్గెట్ పెట్టుకున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజగోపాల్‌రెడ్డి వెళ్లిపోవడం కాంగ్రెస్‌పార్టీకి నష్టమే అన్నారు. రాజగోపాల్‌రెడ్డి సహజ గుణం కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీకి నాయకులు లేక కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను జెడ్‌పిటిసిలను తీసుకున్నారన్నారు. బిజెపికి మోడి ఫేసే ఒక నెగటీవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలలో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక బ్రాండ్ ఉందని, ఇప్పటి వరకు ఎవరు మాట్లాడలేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కి కాంగ్రెస్ పార్టీ ఒక లైఫ్ ఇచ్చిందన్నారు. ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డి వ్యవహారాలను కాపాడుకోవడానికి బిజెపిలోకి వెళ్లారన్నారు. మునుగోడులో మిమ్మల్ని పాతళానికి అనగదొక్కడానికి అక్కడా అంతా సిద్దంగా ఉన్నారన్నారు. వేల కోట్ల రూపాయలు ఈడి చేతిలో ఉన్నాయన్నారు. టిఆర్ఎస్ బిజెపి బ్లాక్ మెయిల్‌లో ఉందన్నారు.

## బిసిలకు మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి: కృష్ణయ్య

### బిసిల ప్రదర్శన, ధర్నాకు మద్దతు పలికిన 10 మంది ఎంపిలు



న్యూఢిల్లీలో పార్లమెంట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న ఎంపిలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 3 ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసిలు బుధవారం పార్లమెంట్ ఎదుట భారీగా ప్రదర్శన, ధర్నా చేపట్టారు. ఈ ప్రదర్శన, ధర్నాకు పది మంది పార్లమెంట్ సభ్యులు మద్దతు ప్రకటించి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బిసి సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది బిసి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి ప్రతి ఏడాది బిసిల సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని, కులగణన చేపట్టాలని పార్లమెంట్ ఎదుట పెద్ద ఎత్తున నినాదాలతో నినదించారు. ఈ ధర్నాలో పార్లమెంట్ సభ్యులు ఆర్.కృష్ణయ్య, భరత్ (రాజమండ్రి), సత్యవతి (అనకాపల్లి), టి.గురుమూర్తి (తిరుపతి), మాధవ్ (హిందూపూర్), గల్లా జయదేవ్ (గుంటూరు), రామ్‌మోహన్‌నాయుడు (శ్రీకాకుళం), రవీంద్రకుమార్, సంతోష్ ( కేరళ), బడుగు లింగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 75 కోట్ల మంది బిసిలు నివసిస్తుంటే కేంద్రం ఒక్క మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అన్ని సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నప్పుడు బిసిలకు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. ప్రతి బిసి కుటుంబానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసిలకు కులగణన చేపట్టి అన్ని శాఖలలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని, సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. గతంలో హోంశాఖ మంత్రిగా ఉన్న రాజ్‌నాథ్‌సింగ్‌తో తాము చర్చలు జరిపినప్పుడు బిసి కులాల వారిగా లెక్కలు తీయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారని, రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత మార్పు ఎందుకు వచ్చిందని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. ఈ ధర్నాలో ఎపి బిసి నాయకులు జబ్బల శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు యాదవ్, ఎనగాల నూకాలమ్మ, జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ సంయమనం కోల్పోయి మాట్లాడుతున్నారు: డికె అరుణ

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సంయమనం కోల్పోయి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ ధ్వజమెత్తారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పుట్టినవాడు కాదని, వివిధ పార్టీల్లో ఉండి కాంగ్రెస్‌లో చేరడన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరికను జీర్ణియించుకోలేక రేవంత్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రేవంత్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సోనియాగాంధీ బలి దేవత అన్న రేవంత్‌రెడ్డి, ఆమె భక్తుడన్నట్లు రెండునాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నాడన్నారు. బిజెపి దేశ వ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతూ ఒక్కో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెట్టిన ఈడి, సిడిబి కేసులు రుజువు చేయగలిగారా? అంటూ ప్రశ్నించారు. వేధింపులు యుపిఏ చేసిందా? ఎన్‌డిఏ ప్రభుత్వం చేసిందా? అన్న వివరాలు చెప్పాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల వేల కోట్లు దొరికింది రేవంత్‌కు కనిపించడం లేదా? రేవంత్‌ను తెలంగాణ చంద్రబాబు నాయుడు అంటున్నారని, రేవంత్‌రెడ్డిని టిపిసిసి చేసింది చంద్రబాబునాయుడు, కెసిఆర్‌అని కాంగ్రెస్‌నేతలే ఆరోపిస్తున్నారన్నారు.



బుధవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న డికె అరుణ

కాంగ్రెస్‌లోని కొంత మంది నేతలు టిఆర్ఎస్‌తో ములాఖత్ అయ్యారన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ ఒక్కటేనని అర్థమైందన్నారు. ఈ పార్టీలు ఒక్కటై గిరిజన మహిళ రాష్ట్రపతి కాకుండా కుటిల ప్రయత్నం చేశారన్నారు. రేవంత్‌రెడ్డి టిపిసిసి అయిన తరువాత కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు దిగజారిపోతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్రాన్ని విభజించిన తీరును మాత్రమే మోడి తప్పుపట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేకపోయారు. హుజురాబాద్‌లో డిపాజిట్ దక్కలేదని, మునుగోడులో డిపాజిట్ రాదన్నారు. టిఆర్ఎస్ ముందస్తుగానే మునుగోడు పని మొదలు పెట్టిందన్నారు. పికె సర్వేలో అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఓడిపోతారని వచ్చిందన్నారు. ప్రజల్లో సానుభూతి కోసం డ్రామాలు ఆడుతున్నారన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యవహారం అంతా బూటకమన్నారు.

జూబ్లీహిల్స్ గ్యాంగ్ రేప్ ఘటన

## మహిళా భద్రతా విభాగానికి బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు

### నిందితుల అసభ్య ప్రవర్తన దృశ్యాలు సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని వినతి

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన జూబ్లీహిల్స్ అమ్నీషియా పబ్ వద్ద జరిగిన మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ ఘటనలో బాధితురాలితో నిందితులు అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలు మరోసారి సామాజిక మాధ్యమాలలో వస్తున్నాయని, వీటిని వెంటనే తొలగించాలని బాలిక తల్లిదండ్రులు మహిళా భద్రతా విభాగానికి ఫిర్యాదు చేశారు. ఈ ఘటనలో బాధిత బాలికను నలుగురు మైనర్లతో పాటు మరో యువకుడు ట్రాప్ చేసి, కారులో ఎక్కించుకుని మొదట అసభ్యంగా ప్రవర్తించడం తెలిసిందే. ఈ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం విదితమే. అనంతరం ఆ బాలికను కారులోనే నిర్జన ప్రాంతానికి తీసుకువెళ్లి ఐదుగురు కలిసి సామూహికంగా అత్యాచారం చేశారు. గత మే నెల 28వ తేదీన జరిగిన ఈ దారుణంపై రెండు రోజుల తరువాత పోలీసులకు ఫిర్యాదు రాగా వారు కూడా కొంత ఆలస్యంగా స్పందించడం, ఈలోగా మీడియాలో వార్తలు రావడంతో ఈ అంశం సంచలనం రేపి రాజకీయ దుమారానికి తావిచ్చింది. దీంతో పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి, గ్యాంగ్ రేప్‌కు వాడిన కారును జప్తు చేశారు. నిందితుల్లో నలుగురు మైనర్లు ప్రజాప్రతినిధుల పిల్లలు వుండడం మరింత దుమారం రేపింది. అరెస్టయిన నలుగురు మైనర్లు ఇటీవలే బెయిలుపై విడుదల కాగా మేజర్‌గా వున్న 18 ఏళ్ల యువకుడు ఇంకా జైల్లోనే వున్నాడు. ఈ కేసుపై జూబ్లీహిల్స్ పోలీసులు ఇటీవలే కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసి, మైనర్లను మేజర్లుగా పరిగణించి కఠిన శిక్ష విధించాలని కోరారు. దీనిపై విచారణ సాగుతుండగానే బాధిత బాలిక తల్లిదండ్రులు రాష్ట్ర మహిళా భద్రతా విభాగాన్ని ఆశ్రయించారు. తమ కూతురుపై జరిగిన అఘాయిత్యం సందర్భంగా నిందితులు సెల్‌ఫోన్లలో చిత్రీకరించిన దృశ్యాలు ఇప్పటికీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయని, వీటిని వెంటనే వాటి నుంచి తొలగించాలని వారు కోరారు. దీంతో మహిళా భద్రతా విభాగం అధికారులు ఈ కేసును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులకు బదిలీ చేశారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద సైబర్ క్రైం పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. ఈ నేపథ్యంలో బాధిత బాలికకు సంబంధించిన దృశ్యాలను ఇన్‌స్టాగ్రాం నుంచి తొలగించాలని వాటి ఖాతాదారులకు నోటీసులు ఇచ్చారు. కాగా ఈ కేసులో ఇంతకు ముందు బాధిత బాలికపై నిందితులు అసభ్యంగా ప్రవర్తించిన దృశ్యాలను ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసినందుకు పాతబస్తీకి చెందిన ఓ వ్యక్తికి సైబర్ క్రైం పోలీసులు నోటీసులు ఇవ్వడం తెలిసిందే. ఇప్పుడు ఇన్‌స్టాగ్రాంలో నూ ఈ దృశ్యాలు రావడంతో పోలీసులు ఐపి వివరాలను సేకరించసాగారు.

## కాంగ్రెస్‌లో ఉంటూ బిజెపికి పనిచేసిన వ్యక్తి రాజగోపాల్‌రెడ్డి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిజెపి కోసం రాజగోపాల్‌రెడ్డి పనిచేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ధ్వజమెత్తారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం తిరుపతిలో బిజెపి బలమైన పార్టీ అని చెప్పాడన్నారు. ఎంపిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిందన్నారు. రేవంత్‌రెడ్డి టిడిపిలో వర్కింగ్ ప్రసిడెంట్‌గా పనిచేశారన్నారు. అధిష్టానం రేవంత్‌రెడ్డిని అధ్యక్షుడుగా అత్యంత ప్రజాస్వామ్యయుతంగా చేశారన్నారు. జిల్లా నియోజకవర్గ, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలు తీసుకుని అధ్యక్షుడిగా చేశారన్నారు. నీ మాటలకు కాంగ్రెస్ శ్రేణులు సమాధానం చేశారన్నారు. అన్ని పదువులు అనుభవించి ఇప్పుడు పార్టీ మారాడాన్నరు. కాంగ్రెస్ గాలికి అన్ని పార్టీలు కొట్టుకుపోయియయన్నారు. ఈటల మాట్లాడటంబాధకరమని, డికె అరుణ కూడా బాగా మాట్లాడుతుందన్నారు. పార్టీలో ఎవరూ సంతోషంగా లేరని చెప్పడం అబద్ధం అన్నారు.

## రేవంత్‌రెడ్డి! మమ్మల్ని తిట్టడం మానేసి కెసిఆర్‌తో కొట్లాడు: ఈటల

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరగానే రాష్ట్ర నాయకత్వం అంతా మునుగోడులో మోహరిస్తామని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజురాబాద్‌లో ఆడిన నాటకాలు ఇక్కడ సాగనివ్వమన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేస్తామంటూ మునుగోడు ప్రజలు సంబరపడిపోతున్నారన్నారు. ఉపఎన్నిక వస్తే సమస్యలు తీరుతాయని భావిస్తున్నారని పేర్కొన్నారు. మునుగోడు ఉపఎన్నికల వ్యక్తుల మధ్య ఉండదని, సిఎం కెసిఆర్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతుందన్నారు. రాజగోపాల్‌రెడ్డి నాకుచిరకాల మిత్రుడు అన్నారు. రేవంత్‌రెడ్డి తన బ్లాక్ మెయిల్ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి వాళ్లతో మాట్లాడే స్థాయి నాదికాదన్నారు. రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజల్లో చులకనఅవుతారన్నారు. మమ్మల్ని తిట్టడం మానేది కెసిఆర్‌తో కొట్లాడాలని, ప్రధాని మోడి పరిపాలన చూసి ఇతర పార్టీల నేతలు బిజెపికిలోకి వస్తున్నారన్నారు.

## వెహికల్ డిపోలో ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

### -మునిసిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 3,ప్రభాతవార్త:** వెహికల్ డిపోలో జరుగుతున్న ఆధునీకరణ పనులను సత్వరమే పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. హనుమాన్‌పేట నందలి వెహికల్ డిపో ఆధునీకరణ పనుల పురోగతిని



ఆయన గురువారం పరిశీలించారు. డిపో ఆరవణలో నూతనంగా నిర్మించిన మెకానికల్ షెడ్ నందలి ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని ఆదేశించారు. వాహనాలను సర్వీసింగ్ చేసే ప్రాంతంలో మట్టి,వ్యర్థాలతో అశుభ్రంగా ఉండటం గమనించి పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సర్వీస్ పాయింట్ వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకొని వాహనాలను సర్వీస్ చేసిన వెంటనే వచ్చే వ్యర్థాలన్నీ బిన్ నందు వేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంలో నూతనంగా కొనుగోలు చేసి డిపోలో ఉన్న స్వీపింగత్ మిషన్,డ్రెయిన్‌లను శుభ్రం చేసే నాళ మ్యాన్ వాహనలను క్షేత్రస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. వెహికల్ డిపో ప్రహరీగోడకు పెయింటింగ్ నిర్వహించాలని,డిపోకు వచ్చే ప్రధాన ద్వారా వద్ద ఏ విధమైన వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. అనంతరం ఏలూరు కాలువ వెండి ఉన్న గోరా పార్క్‌ను సందర్శించి పార్క్ స్థితిగతులు,నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పివికె భాస్కర్,స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి యోగేంద్ర,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 'విద్యారంగంలో సిఎం సాహసోపేత నిర్ణయాలు'

**ఎ కొండూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఎ కొండూరు మండలం కంభంపాడు సెక్టార్ పరిధిలో రేపూడి, పోలిశెట్టిపాడు, గోపాలపురం, కోడూరు గ్రామాల్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సర్పంచ్‌లు వజ్రాల సత్యవేణి, బ్రహ్మారెడ్డి, చిట్టిబాబు, కోలా శ్రీను టి.సురేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అంగన్‌వాడీ, ప్రీస్కూల్ స కేంద్రాలను బలోపేతం చేయడం అలాగే వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్రతిరోజు మధ్యాహ్నం ఒకపూట భోజనం తదితర పౌష్ఠికాహారం అందించడం ద్వారా గర్భవతులు, బాలింతలకు రక్తహీనత లేకుండా పుట్టేబిడ్డ ఆరోగ్యవంతంగా ఉండేటట్లు పోషక విలువలతో కూడిన పౌష్ఠికాహారం అందించడం అంగన్‌వాడీల బలోపేతానికి నిర్ణయాలు ఎంతో సాహసోపేతమని, ఆరోగ్యవంతమైన సమాజం ద్వారానే దేశం రాష్ట్రం అభివృద్ధికి సిఎం జగనన్న కృషి చేస్తున్నారని సర్పంచ్‌లు అన్నారు. సెక్టార్ సూపర్‌వైజర్ ఝాన్సీ మాట్లాడుతూ బిడ్డపుట్టిన 30 ని.లోపే ప్రతి తల్లిబిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారానే బిడ్డకు దివ్య ఔషధంలా పనిచేస్తుందని అన్నారు. 6 నెలల పాటు పోతపాలు లేకుండా తల్లిపాలు మాత్రమే అందించాలని 7వ నెల నుండి అనుబంధ ఆహారంతో పాటు 2 సంవత్సరాల వరకు పాలను కొనసాగించాలని గర్భవతులకు, పిల్లల తల్లులకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆది లక్ష్మి వెంకయ్య, వెంకటేష్, నరసయ్య, సచివాలయ సెక్రటరీ, అంబేద్కర్ ఇంజనీర్ అనిత, మహిళా కానిస్టేబుల్ సరస్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.సత్యవతి, సిహెచ్ దుర్గ, ఎం.దుర్గమ్మ, ఎల్.విజయలక్ష్మి పిల్లల తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## పడవల తయారీ కంపెనీ ప్రారంభం

**ఎ కొండూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం మత్రియా తండా గ్రామ పంచాయితీలో విజయవాడ-తిరువూరు జాతీయ రహదారి-30 క్రాస్‌రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన పాపయ్య ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోట్లు (పడవలు) తయారు చేసే కంపెనీని బుధవారం రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ ఎ.వరప్రసాద్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కలకొండ రవికుమార్ (రవిబాబు) రజనీకాంత్, కంపెనీ చైర్మన్ పాపారావు, సత్యంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రత్యర్థి ఎవరైనా గెలుపు మాదే?

### మాజీ మంత్రి గడ్డం వినోద్

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మునుగోడులో ప్రత్యర్థి ఎవరైనా గెలుపు మాదేనని మాజీ మంత్రి గడ్డం వినోద్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ వల్ల రాజగోపాల్‌రెడ్డి ఎంతో లబ్ది పొందారన్నారు. మరో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి ఈ విధంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు పేరు వచ్చిందంటే కాంగ్రెస్ పార్టీ వల్లే అన్నారు. గతంలో పార్టీవదిలి వెళ్లిన 12మంది ఎమ్మెల్యేలకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఏమీ తేడాలేదన్నారు. కాంగ్రెస్ నచ్చుకుంటే ఎప్పుడో పార్టీ నుంచి వెళ్లాల్సింది.రాజగోపాల్‌రెడ్డి తప్పుడుఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు.




# వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం

## 109 కిలోల విభాగంలో లవ్‌ప్రీత్‌సింగ్‌కు పతకం

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్ 2022 క్రీడల్లో భారత వెయిట్‌లిఫ్టింగ్‌క్రీడాకారులు తమ హవా కొనసాగిస్తున్నారు. మొత్తం భారత్ పతకాలు 14కు పెరిగాయి. ఇప్పటికే భారత్ ఖాతాలో ఐదు బంగారుపతకాలుండగా ఓవరాల్‌పతకాలపట్టికలో ఆరోస్థానంలో నిలిచింది. బుధవారం పురుషుల 109 కిలోల వెయిట్‌లిఫ్టింగ్‌ఫైనల్‌లో పోటీపడిన భారత వెయిట్ లిఫ్టర్ లవ్‌ప్రీత్‌సింగ్ స్నాచ్, క్లీన్ అండ్ జర్క్‌లో మొత్తం 355 కిలోలు ఎత్తి కాంస్యపతకం సాధించాడు. ఆతడితో కామన్వెల్త్‌గేమ్స్‌లో భారత్‌పతకాలు మొత్తం 14కి చేరాయి. ఐదు స్వర్ణాలు, ఐదు రజతపతకాలు, నాలుగు కాంస్యపతకాలున్నాయి. లవ్‌ప్రీత్ సింగ్ స్నాచ్‌లో మొదటి సారి 157 కిలోలు, రెండోసారి 161 మూడోసారి 163 కిలోలు ఎత్తాడు. అలాగే క్లీన్ అండ్ జర్క్‌లో మూడు ప్రయత్నాల్లో వరుసగా 185, 1890, 192 కిలోలు ఎత్తి సత్తాచూపించాడు.

దీనితో మొత్తం 163ప్లస్ 192 కిలోలు కలిపి మొత్తం 355 కిలోలు ఎత్తినట్లుగా అధికారులు ప్రకటించారు. మూడోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో 160ప్లస్ 201 మొత్తం 361 కిలోలు ఎత్తిన పెరిక్లెక్స్‌కి గోల్డ్ లభించింది. తర్వాత 164ప్లస్ 194 మొత్తం 358 కిలోలు ఎత్తిన జాక్ హిటిలా రజతం గెలిచాడు.

# చెస్ ఒలింపియాడ్‌లో ఐదోరోజూ భారత్ హవా

**చెన్నై:** ప్రపంచ చెస్ ఒలింపియాడ్‌లో భారత క్రీడాకారుల హవా కొనసాగుతోంది. ఐదోరోజు బుధవారం కూడా భారత్ క్రీడాకారులు విజయాలవైపు మళ్లారు. చెస్ ఒలింపియాడ్ మహిళల విభాగంలో టాప్‌సీడ్ ఇండియా వన్ టీమ్ 2.5:1.5తేడాతో ఫ్రాన్స్‌ను ఓడించింది. తానియా సచ్‌దేవ్ నాలుగో బోర్డులో ఆండ్రియా నవ్రోటెస్కుపై విజయం సాధించి స్టార్‌గా నిలిచింది. కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, ఆర్‌వైశాలిలు పాల్గొన్న ఇతరగేమ్‌లు డ్రా అయ్యాయి. మహిళల ఇండియా 2టీమ్ జార్జియా చేతిలో ఓటమి పాలయింది. 1:3తో జార్జియా గెలిచింది. మహిళల ఇండియా మూడో టీమ్‌బ్రెజిల్‌తో జరిగిన మ్యాచ్‌ను 2:2తో సమంచేసింది. ఇక పోతే ఓపెన్ విభాగంలో ప్లేయర్ అర్జున్ ఎరిగైసి మిర్సియా, ఎమిలియన్ పార్లగ్రాస్‌పై కీలక విజయంసాధించడంతో ఇండియా టీమ్‌వన్ రొమేనియాను 2.5:1.5తో ఓడించింది. మిగిలినమూడు గేమ్‌లు పెండ్యాల హరికృష్ణ, విదిత్ గుజరాతి, ఎస్‌ఎల్‌నారాయణన్‌డ్రాచేసారు. ఇండియా రెండో టీమ్‌లో నాలుగోసీడ్ స్పెయిన్‌పై 2.5:1.5తేడాతో విజయం సాధించింది. డి.గుకేష్ అలెక్సీ షిరోవ్‌పై బి.అధిబన్ ఎడ్వర్డ్ ఇటూరిజాగా బోనెల్లిపై విజయం సాధించారు. ఆర్.ప్రగ్నానంద జైమ్ శాంటోస్ లటాసా చేతిలో ఓడిపోగా నిహాల్‌సరిన్, డేవిడ్ ఆంటోన్ గయిజార్‌మధ్య మ్యాచ్‌డ్రా అయింది. ఇండియా 3వ టీమ్ 2.5:1.5తేడాతో చిలీని ఓడించింది. ఫెర్నమోరోవిచ్, హ్యూగోలోపెజ్ సిల్వాపై ఎస్‌పి సేతురామన్, అభిమన్యుపురానిక్‌లు గెలుపొందారు.




# ఆసియాకప్‌కు పాక్ పటిష్టమైన జట్టు

**కరాచి:** నెదర్లాండ్స్‌తో జరిగే వన్డే సిరీస్‌తోపాటు ఆసియా కప్‌టోర్నీ కోసం పాకిస్తాన్‌క్రికెట్‌బోర్డు జట్లనుప్రకటించింది. ఫాస్ట్ బౌలర్ హసన్ ఆలీని జట్టులోంచి తొలగించింది. ఆతడికి కొన్ని రోజులు విశ్రాంతి ఇస్తున్నట్లు పాక్ బోర్డు వెల్లడించింది. ఆతని స్థానంలో నసీమ్‌షా వచ్చాడు. శ్రీలంకతో జరిగిన రెండోటెస్టుకు గాయం కారణంగా దూరం అయిన షాహీన్‌షా ఆఫ్రిది తుదిజట్టులోకి వచ్చాడు. బాబర్ అజామ్ నెదర్లాండ్, ఆసియా కంప్‌కు ఎంపికచేసిన రెండు జట్లకు నాయకత్వం వహిస్తున్నాడు. దేశవాళీ టోర్నీల్లో అంచనాలకు తగ్గట్టుగా రాణించడంతో సల్మాన్ ఆలీ ఆఘా కూడా వన్డేజట్టులోకి రీకాల్ అయ్యాడు. దుబాయ్ ఇంటర్నేషనల్‌క్రికెట్‌స్టేడియంలో భారత్‌తో పాక్ ఈనెల 28న తలపడుతుంది. అంతకుముందు ఆగస్టు 16నుంచి 21వరకూ నెదార్లండ్స్‌తో మూడు వన్డేల జట్టును ఆడుతుంది. ఆసియా కప్‌టోర్నీకి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ సాదాబ్‌కాన్, ఆసిఫ్ ఆలీ, ఫకర్ జమాన్, హైదర్ ఆలీ, హారీస్ రవూఫ్, ఇఫ్తికర్ అహ్మద్, ఖుష్దిల్‌షా, మహ్మద్ నవాజ్, మహ్మద్ రిజ్వాన్, మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, షాహీన్‌షా ఆఫ్రిది, షానవాజ్ ఖానీ, ఉస్మాన్ దహానిలున్నారు.

# బిగ్‌బాష్‌లీగ్‌కోసం వార్నర్‌తో భారీ డీల్!

## క్రికెట్ ఆస్ట్రేలియా సంప్రదింపులు



**సిడ్నీ:** క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించే దేశీయ టి20 టోర్నమెంట్ బిగ్‌బాష్ లీగ్‌లో డేవిడ్ వార్నర్‌ను ఆడించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌తో రాజీబేరాలకు వచ్చింది. ఆతడికి భారీ మొత్తం అందించేందుకు సిద్ధం అయింది. బిబిఎల్‌బ్రాడ్‌కాస్టర్ అయిన ఛానెల్7తో క్రికెట్ ఆస్ట్రేలియాకు న్యాయపరమైన చిక్కులువచ్చాయి. బిగ్‌బాష్ లీగ్‌లో క్వాలిటీలేదని, తాము నష్ట పోతున్నామని, ఛానెల్7 క్రికెట్ ఆస్ట్రేలియాపై దావావేసింది. మంచి ఫ్యాయర్‌షిప్ టోర్నీగా నిలిపేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఆసీస్ స్టార్‌ప్లేయర్లకు భారీ సొమ్ములు ముట్టచెప్పేందుకు సిద్ధం అయింది. క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌పై విధించిన కెప్టెన్సీ బ్యాన్ ఇంకా తొలగించకుండానే ఆతనితో బేరసారాలకు దిగివచ్చింది. ప్రపంచంలోనే అత్యుత్తమ వైట్‌బాల్‌క్రికెటర్లలో ఒకడు వార్నర్. వచ్చే ఏడాదియుఎఇలో జరిగే టి20లీగ్‌లో ఆడాలని అడుగులువేస్తున్నాడు. ఐపిఎల్‌ఫ్రాంచైజీలు యుఎఇలో టీమ్‌లు కొన్నసంగతి తెలిసిందే. వార్నర్‌ను యుఎఇలో ఆడిచేందుకు భారీ మొత్తం ఆఫర్‌చేస్తున్నాయి. యుఎఇ లీగ్‌లో ఆడితే బిగ్‌బాష్ లీగ్‌కు షాక్ అనే చెప్పాలి. వార్నర్‌ను బిబిఎల్‌లో ఆడించేందుకు ఏకంగా ఐదు లక్షల డాలర్లకంటే ఎక్కువ మొత్తాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌కోసం సిద్ధం చేస్తోంది. బిబిఎల్ స్థాయిని మెరుగుపరిచి మరింతమందిప్రేక్షకులు ఆకర్షించేందుకువీలుగా సిఎ ఈనిర్ణయానికివచ్చింది. వార్నర్‌తోపాటు స్టార్ ఆల్‌రౌండర్లు, బిబిఎల్ రికార్డ్ హోల్డర్లు అయిన మార్కస్ స్టొయినిస్, గ్లెన్ మాక్స్‌వెల్‌లకు కూడా మెగాడీల్‌లు ఆఫర్‌చేస్తోంది. అయితే వార్నర్ యుఎఇ లీగ్‌లో పాల్గొనడానికి క్రికెట్ ఆస్ట్రేలియాకు చేసిన దరఖాస్తు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇపుడు వార్నర్ ఎటువెళతాడన్నదే ఉత్కంఠగా మారింది.

# పసిడి చేజారడంతో కంటతడిపెట్టిన శ్రీకాంత్

**బర్మింగ్‌హామ్:** కామన్వెల్త్‌క్రీడల్లో భారత అథ్లెట్లు అంచనాలకు మించి సత్తా చాటుతున్నారు. ఆరోరోజు లవ్‌ప్రీత్‌సింగ్ వెయిట్‌లిఫ్టింగ్‌లో కాంస్యం గెలిచి భారత పతకాల సంఖ్యను 14కు పెంచాడు. భారత్ సాధించిన ఈపతకాల్లో 9వెయిట్‌లిఫ్టింగ్‌లోనే సాధించనవి మిగిలిన ఐదు మెడల్స్ జుడోలో రెండు, లాన్స్‌బౌల్స్ ఒకటి, టేబుల్‌టెన్నిస్ ఒకటి, బ్యాడ్మింటన్ ఒకటి చొప్పున గెలిచాయి. క్రీడల్లో ఐదోరోజు బాడ్మింటన్ మిక్సెడ్‌టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌పై నెట్టింట జోరుగా చర్చ సాగుతోంది. ఈ ఈవెంట్ ఫైనల్‌లో భారత జట్టు 1:3తేడాతో మలేసియా చేతిలో దారుణంగా ఓడి రజతంతో సరిపెట్టుకుంది. భారత్ ఆడిన నాలుగు గేమ్‌ల్లో ఒక్క పివిసింధుమాత్రమే విజయం సాధించింది. స్టార్ షట్లర్ కిడాంబిశ్రీకాంత్‌సహా సాత్విక్ చిరాగ్‌శెట్టి జోడీకూడా ఫైనల్‌లో ఓటమి పాలై భారత్ స్వర్ణం ఆశలపై నీళ్లుచల్లారు. ఓటమి తర్వాత కిడాంబి శ్రీకాంత్ కంటతడిపెట్టినవైనంభారత్‌ఫాన్స్‌ను బాధించింది. తనవల్లేభారత్‌కు గోల్డ్‌రాలేదని తీవ్రభావోద్వేగానికి లోనయ్యాడు. సహచరుడు సాత్విక్‌సాయిరాజ్‌రాంకిరెడ్డి మీడియాకుతెలిపాడు. శ్రీకాంత్ అలా ఏడవడంచూస్తే చాలా బాధఅనిపించిందని, ఆతడిని ఆపరిస్థితిలో చూడటం ఇదే మొదటిసారి అని సాత్విక్ వెల్లడించాడు.



# ఐసిసిటి20 ర్యాంకుల్లో నంబర్‌టూ సూర్యకుమార్

**న్యూఢిల్లీ:** పొట్టిఫార్మాట్‌లో దుమ్మురేపుతున్న టీమిండియా ఆటగాడు సూర్యకుమార్‌యాదవ్ తాజాగా ఐసిసి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో టాప్2లోకి వచ్చాడు. విండీస్‌తో జరిగినమూడో టి20లో 44 బంతుల్లో 76 పరుగులుచేయడంతో ఐదోర్యాంక్‌లో ఉన్న సూర్య మూడుస్థానాలు ఎగబాకి నెంబర్ టూలోకి వచ్చాడు. సూర్యకిదే కెరీర్‌బెస్ట్ రాంక్ కావడం విశేషం. ప్రస్తుతం 818 రేటింగ్ పాయింట్లతో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ టాప్‌ప్లేస్‌లో ఉన్నాడు. సూర్య 816కి చేరి ఆతడికి రెండుపాయింట్ల తేడాతోమాత్రమే ఉన్నాడు. విండీస్‌తో భారత్ మరో రెండు టి20లు ఆడాల్సి ఉంది. ఓపెనర్‌గా వస్తున్న సూర్య మరో భారీ ఇన్నింగ్స్ ఆడితే నెంబర్‌వన్ ర్యాంకింగ్ దక్కించుకోవడం ఖాయం, మరోవైపు భారత్ తరపున టాప్‌పదిలో మరే ఇతర ఆటగాడు లేకపోవడం గమనార్హం. ఇషాన్‌కిషన్ 14, రోహిత్ శర్మ 16, కెఎల్‌రాహుల్ 20 మొదటి 20స్థానాల్లో ర్యాంకులు సాధించారు. టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మాత్రం28స్థానానికి పడిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగినమూడో టి20ల్లో సూర్య అద్భుత షాట్లతో అభిమానులను అలరించాడు. భారత్ ఇన్నింగ్స్ పదో ఓవర్‌లో అల్‌జారీ జోసెఫ్ బౌలింగ్‌లో ఆడిన షాట్‌మాత్రం మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. జోసెఫ్‌నుంచి పేస్‌తోముఖాన్ని తాకేవిధంగా తన ఓవర్‌లో చివరిబంతిని సంధించాడు. సూర్యబంతిని సరిగాఅంచనావేసి అప్పర్‌క ట్‌మాదిరిలో వికెట్‌కీపర్‌పైనుంచి బౌండరీకి తరలించాడు. నెట్‌లో ఈషాట్‌నుషేర్‌చేస్తూ అభిమానులు ఇండియన్ 360అంటూ ఎస్‌కెవైని అభినందిస్తున్నారు.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

## ఎల్లో, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసిన వాతావరణ శాఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు3:** రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిర్మల్, నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. గురు, శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. 5వ తేదీన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. 6వ తేదీన రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# వాణిజ్యం

# దిగివస్తున్న క్రూడాయిల్ ధరలు

**ముంబై, ఆగస్టు 2:** క్రూడాయిల్ ధరలు దిగొచ్చాయి. మొన్నటి వరకు 105 నుంచి 110 డాలర్ల వరకు వెళ్లిన బ్యారెల్ ధర, ఇప్పుడు పడిపోయింది. 100 డాలర్లకు అటు ఇటుగా ట్రేడయింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కింటికి 100.14 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర మరింత తక్కువగా కనిపించింది. 94.08 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. చమురు కంపెనీలు బుధవారం జారీ చేసిన కొత్త ధరల ప్రకారం, దేశ రాజధానిలో పెట్రోల్ ధర లీటరుకు రూ.96.72 పైసలు, డీజిల్ ధర రూ.89.62 పైసలుగా నమోదైంది. మహారాష్ట్ర ప్రభుత్వం రెండోసారి వ్యాట్‌ను తగ్గించిన తర్వాత ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35 పైసలకు తగ్గింది. డీజిల్ ధర రూ.97.28 పైసల నుంచి 94.28 పైసలకు దిగివచ్చింది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03 పైసలు, డీజిల్ ధర రూ.92.76పైసలుగా ఉంటోంది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర




రూ.94.24 పైసలుగా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94, డీజిల్ ధర రూ.87.89గా నమోదైంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ రూ.98.38గా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ రూ.92.38 పైసలుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04 పైసలుగా నమోదైంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన తర్వాతమూడురాష్ట్రాలు మాత్రమే తాము వసూలు చేస్తోన్న విలువ ఆధారిత పన్నును తగ్గించాయి. రాజస్థాన్, కేరళ, మహారాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను కుదించాయి. మహారాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు వ్యాట్ తగ్గించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో వరుసగా ఆరో రోజూ సూచీలు లాభాలను నమోదు చేశాయి. ఉదయం తైవాన్-చైనా ఉద్రిక్తతల నేపథ్యంలో ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి దాదాపు చివరి గంటన్నర వరకు నష్టాల్లో కొనసాగాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో కోలుకుని లాభాల్లోకి జారుకున్నాయి. జిఎస్‌టి వసూళ్లు, తయారీ పుంజుకోవడం, రూపాయి బలపడడం, బలమైన కార్పొరేట్ ఫలితాలు, చమురు ధరలు దిగిరావడం వంటి సానుకూల అంశాలు ఇన్వెస్టర్ల కొనుగోళ్లకు ఊత



మిచ్చాయి. సెన్సెక్స్ చివరికి 214.17 పాయింట్లు పెరిగి 58,359.53పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.70పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్లు పెరిగి 17,388.15 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకి, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జొమాటోలోని తమ వాటాలను ఉబర్ బ్లాక్ డీల్ ద్వారా విక్రయించనుందన్న వార్తల నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 10శాతానికిపైగా నష్టపోయింది. స్పైస్‌జెట్ షేర్లు బుధవారం ఇంట్రాడేలో 18శాతానికిపైగా ర్యాలీ తీశాయి. ప్రమోటర్ అజయ్ సింగ్ కంపెనీలోని తన వాటాల్లో కొంత భాగాన్ని విక్రయించే యోచనలో ఉన్నట్లు వార్తలు రావడమే ఇందుకు కారణం.

# పసిడికి పెరుగుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 3:** బంగారం ధరలో అప్ అండ్ డౌన్స్ కంటిన్యూ అవుతోన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపాయి. స్వల్పంగా పసిడి ధరలు నామమాత్రంగా అంటే 16 రూపాయల మేర తగ్గాయి. ఒక రకంగా వాటి మార్కెట్ ఫ్లాట్‌గా ఉన్నట్లే. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో స్వల్పంగా డౌనయ్యాయి. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 48,020 రూపాయలకు తగ్గింది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 52,390 రూపాయలకు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములు రూ.47,150, పసిడి ధర రూ.51,440గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,200, 24 క్యారట్లు

24 క్యారెట్లు రూ.51,440, ఢిల్లీలో 22 క్యారెట్లు రూ.47,300, 24 క్యారెట్లు రూ.51,600గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు



రూ.51,490గా నమోదైంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440గా ఉంది. తిరువనంతపురం 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470ల మేర పలుకుతోంది. విజయవాడలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. నాగ్‌పూర్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470గా ఉంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, మంగళూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు రూ.51,490, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.47,150, 24 క్యారెట్లు రూ.51,440, నాసిక్‌లో 22 క్యారెట్లు రూ.47,180, 24 క్యారెట్లు రూ.51,470, మైసూరులో 22 క్యారెట్లు రూ.47,200, 24 క్యారెట్లు 51,490 రూపాయలుగా నమోదయ్యాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
| --- | --- | --- |
| ఫామ్‌గేట్ | (Farmgate) | 105 |
| డ్రెస్సుడ్ | (Dressed) | 127 |
| విత్ స్కిన్ | (with skin) | 184 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 210 |

# మందగించిన సేవలరంగం వృద్ధి



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** జులైలో సేవల రంగం కార్యకలాపాల జోరు తగ్గింది. ఈ రంగ వృద్ధి 4 నెలల కనిష్టానికి తగ్గింది. సంస్థల మధ్య తీవ్రమైన పోటీ, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణం సేవలపై ప్రభావం చూపింది. ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ బిజినెస్ యాక్టివిటీ సూచి సూన్‌లో నమోదైన 59.2 నుంచి జులై 55.5 పాయింట్లకు తగ్గింది. పిఎంఐ సూచి 50కి కిందవ క్షీణతగా, 50కిపైన వృద్ధిగా పరిగణిస్తారన్న విషయం విదితమే. వరుసగా 12వ నెలా సేవల రంగం వృద్ధని సాధించడం విశేషం. ఉద్యోగాల విషయానికి వస్తే ఈ రంగంలోని నియామకాల్లో స్వల్ప వృద్ధి నమోదైంది. కొత్త ఉద్యోగాల సృష్టి దాదాపు జూన్ స్థాయిలోనే ఉంది.

# ఆ మూడు కంపెనీలపై వేటు తప్పదు


**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** గత రెండు సంవత్సరాలకు చైనాకు కవ్వింపు చర్యలను తిప్పి కొట్టడంతో పాటు చైనా దేశానికి సంబంధించిన ప్రతీ విషయంలో భారత్ దూకుడుగా వ్యవహరిస్తుంది. అటు సరిహద్దుల్లో మాత్రమే కాదు వ్యాపారం పరంగా కూడా ఆచితూచి వ్యవహరిస్తూ అదును చూసి చెక్ పెడుతోంది. ఈ క్రమంలోనే చైనాకు సంబంధించిన పలు యాప్‌లను నిషేధిస్తూ గతంలో కేంద్రం నిర్ణయం తీసుకుంది. తాజాగా చైనాకు చెందిన మూడు మొబైల్ కంపెనీలు పన్ను ఎగవేతకు పాల్పడిన కేసులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ విషయాన్ని ప్రస్తుతం పరిశీలిస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఆ కంపెనీలకు నోటీసులు ఇచ్చా




మని కూడా ఆర్థిక మంత్రి రాజ్యసభకు తెలిపారు. ఒప్పో, షావోమి, వివో ఇండియాలు ఇందులో ఉన్నట్లు ఆమె వెల్లడించారు. ఒప్పో విషయంలో రూ.2,981 కోట్ల పన్ను ఎగవేతలు జరిగినట్లు భావిస్తున్నామన్నారు. షావోమి విషయంలో చెల్లించాల్సిన మొత్తం రూ.653 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఇక వివో ఇండియాకు రూ.2,271 కోట్ల డిమాండ్ నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ వివాదాలకు సంబంధించి షావోమి రూ.46 లక్షలు డిపాజిట్ చేస్తే, వివో ఇండియా 60 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు.

# జొమాటోకు ఉబెర్ షాక్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రముఖ రైడ్ షేరింగ్ సంస్థ ఉబెర్ దేశీయ ఫుడ్ అగ్రిగేటర్ జొమాటోకు భారీ షాకిచ్చింది. ఆ సంస్థలో ఉన్న 7.8శాతం స్టేక్‌ను అమ్మేందుకు ఉబెర్ సిద్ధమైంది. 7.8శాతం వాటాల అమ్మకంతో ఉబర్‌కు రూ.3,305 కోట్లు వస్తాయని అంచనా వేస్తుంది. తక్కువలో తక్కువ డీల్ పరిమాణం రూ.2,938.6 కోట్లు ఉండనుంది. భారత్‌లో ఉబెర్ తన ఫుడ్ డెలివరీ విభాగమైన ఉబెర్ ఈట్స్‌ను జొమాటోకు అమ్మేసింది. ఆ సమయంలో ఉబర్ జొమాటోలో వాటాను కొనుగోలు చేసింది. ఆ సమయంలో స్టాక్ లావాదేవీ డీల్ విలువ రూ.1,376 కోట్లుగా ఉంది. ఇప్పుడు ఆ




స్టేక్‌ను ఉబెర్ అమ్మేయడంలో ఉబెర్‌కు కనీసం 2.5శాతం లాభం పొందవచ్చని భావిస్తోంది. జొమాటోలో ఉన్న తన వాటాను ఆగస్టు 5కి క్లోజ్ చేయాలని ఉబెర్ భావిస్తుంది. ఈ తరుణంలో జొమాటోలోని తన షేర్లను ఉబర్ ఎవరికి అమ్మేస్తుందని అంశంపై టర్మ్ షీట్లో వెల్లడించలేదు. అయినప్పటికీ ఉబర్ అమ్మే 7.8శాతం వాటాను కొనుగోలు చేసేందుకు అమెరికాకు చెందిన అనేక మంది సంస్థాగత పెట్టుబడిదారులు పోటీ పడుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. జొమాటో ప్రి ఐపిఒ వాటాదారులకు ఒక సంవత్సరం లాక్ ఇన్ పీరియడ్ జులై 23న ముగిసింది. లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన వారం తర్వాత ఉబెర్ తన జొమాటోలోని తన వాటాల్ని అమ్మేందుకు సిద్ధమైనట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మరోవైపు లాక్ ఇన్ పీరియడ్ ముగిసిన తర్వాత మార్కెట్ ప్రారంభమైన జులై 25 ఒక్కరోజే జొమాటో సుమారు వెయ్యి కోట్లు నష్టపోయిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14